తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-1-2019 గురువారం సంపుటి : 24 సంచిక : 335 పేజీలు :16 వెల : 6.50

నమ్మించి మోసగించారు

కేంద్రంతో పోరాడి పోలవరం పూర్తిచేస్తా



మూడు బ్యాంకుల విలీనానికి
కేంద్రం ఆమోదం
బరోడా బ్యాంకులో కలవనున్న దేనా, విజయా బ్యాంకులు
ఖాతాదారులకు లాభమే..
2లో

- మోడీ.. కెసిఆర్.. జగన్‌లు నాపై కుట్ర చేస్తున్నారు
- బిజెపిని ఇంటికి పంపి దేశాన్ని రక్షించుకోవాలి
- రాఫెల్ యుద్ధవిమానాల్లోనూ అవినీతా..?
- రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పవన్ కూడా ప్రశ్నించాలి
- కుప్పం జన్మభూమి సభలో సిఎం చంద్రబాబు


బుధవారం కుప్పంలో జన్మభూమి బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

కుప్పం, జనవరి 2 ప్రభాతవార్త : ప్రధాని మోడి, తెలంగాణా సిఎం కెసిఆర్, ప్రతిపక్ష నేత జగన్‌లు కలసి తనపై కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలు సాగవని, తనకు ప్రజల మద్దతు ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా కుప్పం ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జన్మభూమి మా ఊరు బహిరంగ సభలో సిఎం అటు మోడి, ఇటు కెసిఆర్, జగన్‌లపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దేశ ప్రయోజనాల కోసం 2019 ఎన్నికల్లో బిజెపిని ఇంటికి పంపి దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం తాను ఇతర పార్టీల సహకారం కోరుతున్నానని ప్రజాస్వామ్య పరిరక్షణకే తాను పని చేస్తున్నానని తెలిపారు. తెలంగాణా సిఎం కెసిఆర్ ఇష్టం వచ్చినట్లు ≫2

ఎపికి ఇచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్లింది?



20వేల కోట్ల లోటు నిధులు విడుదల చేశాం

ఎపి ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఎందుకివ్వలేదు?

వీడియో కాన్ఫరెన్స్‌లో బాబుకు మోడీ సూటి ప్రశ్నలు

రాష్ట్రంలో ప్రస్తుత నాయకత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్న మోడీ

అమరావతి,జనవరి2,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఎపిఅభివృద్ధికి ఇచ్చిన నిధులు ఎవరి జేబులోనికి వెళ్లాయని బాబు కేంద్రం అసత్యపోరాటం చేస్తున్నారని రూ.20వేల కోట్లవరకు రిసోర్స్ గ్యాప్ రెవెన్యూ డెఫిసియెంట్ ఫండు విడుదల చేశామని ఏపి ప్రభుత్వం ఆనిధులు తమకురాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంచలన ప్రకటన చేశారు.సీఎం బాబు తరహాలో ప్రధాని నరేంద్రమోదీ బుధవారం రాష్ట్రంలోని పలు పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఏపిలో వెనుకబడిన ఏడు జిల్లాలకు రూ.1000కోట్లు నిధులు ఇచ్చామని వాటి వినియోగానికి సంబంధించిన సర్టిఫికేట్‌ను కేంద్రానికి అందజేయలేదని ఆ నిధులు ఎవ్వరి జేబులోనికి వెళ్ళిందని మోదీ బాబును ప్రశ్నించారు.పోలవరం ప్రాజెక్టు జాతీయప్రాజెక్టుగా కొనసాగిస్తున్నామని పోలవరానికి నూరుశాతం నిధులు అందిస్తున్నామని పోలవరానికి ఇప్పటివరకు రూ.7వేల కోట్లు ఇచ్చామని ఆప్రాజెక్టును నిర్మిస్తామని ఏపి ప్రభుత్వమే అడిగి తీసుకుందని ఆ ప్రాజెక్టును ఏపి ప్రభుత్వం నిర్వహించలేకపోతుందని ≫2

రాఫెల్‌పై జవాబిచ్చే ధైర్యం
మోడీకి లేదా?
లోక్‌సభలో ప్రశ్నించిన రాహుల్



రాష్ట్రంలో నిలిచిపోయిన
ఆరోగ్యశ్రీ సేవలు
2లో

యుపిలో గోసంరక్షణకు కొత్త సెస్ వేసిన యోగి సర్కార్
10లో



బుధవారం న్యూఢిల్లీలో ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. కేంద్ర పెట్రోలియం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చిత్రంలో ఉన్నారు.

రాష్ట్రంలో నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో మంగళవారం నుండి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలను నిలిపేశాయి. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం రు.550 కోట్ల బిల్లులను చెల్లించకపోవడంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో 3 నెలలుగా ఆశా ప్రతినిధులు హెచ్చరించినపప్పటికి ప్రభుత్వ వర్గాలు పట్టించుకోలేదు. ఆరోగ్య శ్రీ ట్రస్ట్ దాదాపు 80వేల రోగుల క్లైమ్‌లను పెండింగ్‌లో పెట్టిందని సమాచారం...? ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ వైద్య సేవ సిఇఒ సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్య సేవ సర్వీసులకు కొంతమే ఆటంకం కలిగిన మాట వాస్తవేమన్నారు. మొత్తం 438 నెట్వర్క్ ఆసుపత్రులకు గాను 48 హాస్పటల్స్‌లో సేవలకు అంతరాయం కలిగిందన్నారు. ఆసుపత్రులు ఇచ్చిన బిల్లుల పరిశీలనకు గాను తమకు సిబ్బందికొరత వుందన్నారు. సుమారు రు.250 కోట్ల బిల్లులను రెండునెలల్లో చెల్లించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రు.90కోట్ల నిధులు ఈరోజే విడుదల చేశామన్నారు.

మూడు బ్యాంకుల విలీనానికి కేంద్రం ఆమోదం

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : ప్రభుత్వ రంగ సంస్థలైన దేనా బ్యాంక్, విజయా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాలో విలీనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఐదు అనుబంధ బ్యాంకులు విలీనం తర్వాత మరో విలీనానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపినట్లయ్యింది. ఈ ఆమోదం విషయాన్ని బుధవారం కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. ఈ మూడు బ్యాంకుల విలీనం వల్ల ఏర్పడే కొత్త బ్యాంకు ఎస్‌బిఐ, ఐసీఐసీఐ తర్వాత దేశంలోనే మూడో అతి పెద్ద బ్యాంకుగా అవతరించనుంది. విలీనం వల్ల సదరు బ్యాంకు ఉద్యోగుల సర్వీసుపై ఎటువంటి ప్రభావం చూపబోదని ఆయన పేర్కొన్నారు. ఈ విలీనం వల్ల బ్యాంకు సిబ్బందితోపాటు, ఖాతాదారులకు లాభాలు చేకూరతాయని చెప్పారు. విలీన ప్రక్రియ ముగిశాక ఏర్పడే కొత్త బ్యాంకులో సుమారు 85 వేల మందికిపైగా ఉద్యోగులు ఉంటారు. దేశ, విదేశాల్లో కలిపి దానికి 9,485 శాఖలు ఏర్పడతాయి. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ విలీనం అమల్లోకి వస్తుంది. కాగా ఈ మూడు బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ గత నెల బ్యాంకు యూనియన్లు దేశ వ్యాప్తంగా సమ్మె చేశారు. బ్యాంకుల విలీనం కారణంగా సిబ్బంది తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని బ్యాంకు అధికార్లు, ఉద్యోగుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

హైకోర్టు విభజనపై పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: ఉమ్మడి హైకోర్టు విభజనను తాత్కాలికంగా వాయిదా వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రింకోర్టు కొట్టివేసింది. ఈ వవిషయంలో జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఇప్పటికే రెండు హైకోర్టులకు సంబంధించి వేర్వేరుగా ప్రమాణా స్వీకారాలు పూర్తయిన నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని పిటిసన్ల వాదనను తోసిపుచ్చింది. ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని జస్టిస్ ఏకె సిక్రి, జస్టిస్ అబ్దుల్ నజీదర్‌లతో కూడిన బెంచ్ స్పష్టం చేసింది. ఆరంభంలో చిన్నచిన్న సమస్యలు మామూలేనని వ్యాఖ్యానించింది. పిటిషన్ ఉపసంహారించుకునేందుకు ఏపి న్యాయవాదుల సంఘానికి సుప్రింకోర్టు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భవన నిర్మాణం కూడా పూర్తికానందున రాష్ట్రపతి జారీచేసిన హైకోర్టు విభజన నోటిఫికేషన్ అమలును వాయిదా వేయాలని ఏపి న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు కె.సీతారం, సభ్యుడు కాసాని జగన్ మోహన్‌రెడ్డి పిటిషన్‌లు దాఖలుచేశారు. తొలుత అత్యవసర విచారణ చేపట్టాలన్న అభ్యర్థనను తిరస్కరించిన సుప్రింకోర్టు...బుధవారం పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషన్‌ల వాదనను జస్టిస్ ఏకె సిక్రి, జస్టిస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. ఇప్పటికే రెండు హైకోర్టులు ఏర్పాటు కావడంతో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

ఎపిని అవినీతి రహితం చేస్తాం: ఎసిబి డిజి ఆర్‌పి ఠాకూర్

విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిని అవినీతి రహితం చేయడమే లక్ష్యంగా ఏసిబి శాఖ పనిచేస్తుందని శాఖ డిజి ఆర్‌పి ఠాకూర్ తెలిపారు. బుధవారం విజయవాడ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మొత్తం 108 ట్రాప్ కేసులు నమోదు చేశామన్నారు. ఏసిబికి ప్రభుత్వం అన్ని రకాలసహాయ సహకారాలందిస్తుందన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది రు.16 కోట్లు ఏసిబికోసం కేటాయించిందన్నారు. గతంతో పోలిస్తే కేసులు నమోదు అయిన వాళ్లకి ఎక్కువగా శిక్షలు పడ్డాయి. 2018 సంవత్సరంలో ఏసిబి 19వ స్థానం నుండి 3వ స్థానానికి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో 1వ స్థానానికి వెళ్ళేలా కృషి చేస్తామన్నారు.

వారం - వర్జ్యం

3-1-2019 గురువారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
మార్గశిరమాసం, మూల కార్తి, కృష్ణపక్షం
త్రయోదశి తె 03-21
అనూరాధ ఉ. 11.04
వ. సా. 5.06-6.49వ
రా. మ. 1.30-3.00
యమ ఉ. 6.00-7.30

వార్తాఫలం

మేషం: ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తి నీయజావు. సౌఖ్యం అనుభవిస్తారు.

వృషభం: ఆరోగ్యం అంతంత మాత్రం. ఏ పని కూడ చేయబుద్ధి పుట్టదు. సామాన్య ధనం.

మిథునం: ఈ రోజు చేయు పనులు ఫలిస్తాయి. దూర సంచారాలు చేస్తారు. ప్రభుత్వ అధికారుల కలయిక.

కర్కాటకం: ఊహించని ఖర్చులు చేస్తారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

సింహం: సంతాన మూలకంగా వ్యయం, అవమాన సంఘటనలు జరుగుతాయి. సామాన్య లాభం.

కన్య: ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

తుల: అభిలాష పెరుగుతుంది. స్థల మార్పుల ఆలోచనలు. శాశ్వత పరిష్కారం ఉంది.

వృశ్చిక: ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం.

ధనస్సు: అభిలాష పెరుగుతుంది. స్థల మార్పు ఆలోచనలు పెరుగుతాయి. శాశ్వత పరిష్కారం ఉంది.

మకరం: ఊహించని ఖర్చులు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

కుంభం: అభిలాష పెరుగుతుంది. స్థలమార్పుల ఆలోచనలు. శాశ్వత పరిష్కారం ఉంది.

మీనం: మీ అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలం, సాహసోపేత కార్యాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

నమ్మించి మోసగించారు

≫ మాట్లాడుతున్నారని, తాను ప్రజల కోసం మిన్నకున్నానని, తనకు సభ్యత, సంస్కారం, రాజకీయ విలువలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత జగన్‌కు తప్పుడు లెక్కలు రాయడం తప్ప ఏమీ తెలియదని, ఆయన మెడపై సిబిఐ కత్తి ఉందని, కేసుల మాఫీకే జగన్ రాష్ట్ర ప్రయోజనాలు విడిచి కేంద్రానికి సరెండర్ అయి మోడి ఏం చెబితే అది చేస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి కాకూడదనే ఈ ముగ్గురు కలిశారని తెలిపారు. తాను ప్రజలకు చేస్తున్న మేలు వారికి రుచించడం లేదన్నారు. రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయంపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సైతం ప్రశ్నించాలన్నారు. ఈ గడ్డపై పుట్టి ఇక్కడి నీరు తాగినవారు రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని, కులాలు, మతాలు, ప్రాంతాలు తిండి పెట్టవని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అమలు జరిగి నాలుగున్నర ఏళ్లు అయినా ఇంతవరకు పూర్తిగా ఆస్తుల పంపకం జరగలేదని ఎపికి కేంద్రం ఇవ్వాల్సిన న్యాయ సమ్మతమైన వాటా ఇవ్వాలన్నారు. ఏటా ఎపి నుంచి కేంద్రానికి రూ 6వేల కోట్ల దాకా పన్నులు చెల్లించడం జరుగుతోందని అయితే రాష్ట్రానికి మాత్రం కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టు జీవనాడి అని ఈ ప్రాజెక్టును పూర్తి చేయుటకు కేంద్రంతో పోరాటం సాగిస్తామన్నారు. 63శాతం మేర పనులు పూర్తయ్యాయన్నారు. చేసిన పనులకు సంబంధించి కేంద్రం ఇంకా 3600కోట్లు నిధులు ఇవ్వాల్సి ఉందన్నారు. బిజెపితో దేశ ప్రజలకు ఒక్కపైసా కూడా లాభం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీయేలో చేరితే నమ్మించి మోసం చేశారని ఆగ్రహించారు. తనకు కూడా కోపం..ఆవేశం ఉందని, తాను ఇకపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వెనక్కు తిరిగేది లేదని స్పష్టం చేశారు. నోట్ల రద్దు చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. జిఎస్‌టి పెట్టి చిన్నరైతులకు, సామాన్యులకు ఇబ్బందులు కలిగించారని విమర్శించారు. బ్యాంకులు దివాళా తీశాయని, దేశంలో లూటీ చేసిన వారు విదేశాలకు చెక్కేసినా పట్టించుకోరని ఆగ్రహించారు. తాజాగా రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోళ్లలో సైతం అవినీతికి పాల్పడ్డారన్నారు. ఎన్నికల్లో డబ్బులతో గెలవాలని టన్నుల కొద్దీ పెట్టారన్నారు. ఎదురు తిరిగిన వారిపై ఐటి దాడులు, ఎంపిలపై ఇడి విచారణలు చేయించడంతో పాటు సిబిఐను భ్రష్టు పట్టించి, ఆర్‌బిఐను దెబ్బతీశారన్నారు. త్రిపుల్ తలాక్ బిల్లు వద్దన్నా వినలేదని పేర్కొన్నారు. చివరకు సుప్రీంకోర్టును కూడా తప్పు దారి పట్టించేలా చూస్తున్నారన్నారు. ముమ్మందు ఫోన్ల ట్యాపింగ్ సైతం చేస్తారట అని పేర్కొన్నారు. తాను దేశంలో అందరికంటే సీనియర్ నేత అని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న లోటు బడ్జెట్, కేంద్ర సంస్థలు, వైజాగ్‌కు రైల్వేజోన్ ఇవ్వక మోసం చేశారన్నారు. అలాగే కడపలో స్టీల్ ఫ్యాక్టరీ అంటే అనుమతులు ఇవ్వకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకుందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణంకు రూ 1500 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 29సార్లు ఢిల్లీ వెళ్లి కోరినా ప్రయోజనం లేకపోవడంతో తాము ఎన్డీయే నుంచి బయటకు వచ్చామన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు.దేశంలో వ్యవసాయ వృద్ధి 2.4శాతం ఉంటే రాష్ట్రంలో 11.4శాతానికి పెంచామన్నారు. నాలుగు ఏళ్లలో రైతుల ఆదాయం పెట్టింపు చేశామన్నారు. రైతులకు 24వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రజలకు తిండి పెట్టే రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం సిగ్గుచేటని, రైతులకు ఖర్చులు తగ్గించడంతో పాటు రైతుల ఆనందం కోసం అన్నీ చేస్తానని ప్రకటించారు. ముమ్మందు రైతులకు సోలార్ పంపుసెట్లను ప్రభుత్వం తరపున అందిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా విద్యుత్ చార్జీలు పెంచమని పేర్కొన్నారు. డ్వాక్రా సంఘాలను తాను ఏర్పాటుచేస్తే కాంగ్రెస్ హయాంలో నిర్వీర్యం చేశారని మరలా డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పథకం కింద రూ 10వేల వంతున అందించినట్లు చెప్పారు. రాష్ట్రాన్ని 2029 కంటే ముందుగా దేశంలో అగ్రస్థానంలో నిలుపుతామని ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు.

రాష్ట్రంలో 50.50లక్షల మందికి పింఛన్లు, 27లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. రానున్న ఏప్రిల్ నుంచి పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం రూ 5లక్షలు చెల్లించేలా చర్యలు చేపడ్తామన్నారు. సుపరిపాలన అందించుటకు 1100, రియల్‌టైం గవర్నెన్స్ తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 33లక్షల ఎల్ఇడి లైట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తన చివరి రక్తపు బొట్టు దాకా తాను పేదల సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తానని, తన కుటుంబానికి ఎలాంటి అవసరాలు లేవని, అందరూ వారి కాళ్లపై వారు నిలబడ్డారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మంత్రి అమరనాథరెడ్డి, ఎంపి శివప్రసాద్, కలెక్టర్ ప్రద్యుమ్న, జెసి గిరీషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, సబ్ కలెక్టర్ కీర్తి, రెస్కో ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర టిడిపి నేత బిసి నాగరాజ్, ఎఎంసి ఛైర్మన్ చంద్రశేఖర్, డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామరాజు, ఎంపిపి సాంబశివం, జడ్పీటిసి రాజ్‌కుమార్, నేతలు గోపీనాథ్, కెవి శ్రీనివాసులు, డా॥ వెంకటేష్, కృష్ణమూర్తి, సర్దార్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.



కుప్పం బహిరంగసభకు హాజరైన జనసందోహం

ఎక్కడికి వెళ్లింది?

≫ కాగ్ రిపోర్టులో పేర్కొన్నట్లు మోదీ గుర్తుచేశారు.ఏపికి ఇచ్చిన హామీలను అమలుచేయడానికి తాము సిద్దంగా ఉన్నామని ఇప్పటివరకు ఏపికి ఇచ్చిన నిధులన్నీ దేని దేనికి ఖర్చుచేశారో లెక్కలు చెప్పాలని మోదీ డిమాండ్ చేశారు.భారతదేశ చరిత్రలో ఇప్పటివరకు ఏపికి కేంద్రం చేసిన సహాయం ఏరాష్ట్రానికి చేయలేదని విభజనచట్టంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఏపికి పది జాతీయస్థాయి విద్యా సంస్థలను ప్రారంభించామని మోదీ స్పష్టంచేశారు.ఏపిని దశాద్దాలకాలంగా కాంగ్రెస్ టిడిపిలు పరిపాలించారని జాతీయస్థాయి సంస్థలు ఒక్కటన్నా ఏర్పాటుచేశారా అని ప్రశ్నించారు. గతంలో ఏప్రభుత్వం ఏపికి అందించనంత సహాయం అందించామని బిజేపి ప్రభుత్వం ఎంతో అభివృద్ధిచేసిందని బాబు చేస్తున్న విమర్శలన్నీ ఆయన కొట్టిపారేశారు.తాము ప్రవేశపెట్టిన సంక్షేమాలన్నీ పేద ప్రజానీకానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రధాని జీవనజ్యోతి యోజనక్రింద నెలకు రూ.1000ఇస్తున్నామని ప్రధాని సురక్షాయోజన క్రింద యాక్సిడెంట్ పాలసీ తెచ్చామని గుర్తుచేశారు.దేశభద్రత కోసం కట్టుదిట్టమైన ఏర్పాటుచేసి దేశాన్ని కాపాడుతున్నామని ఆయన పేర్కొన్నారు.బాబు బిజేపి పాలనపై చేస్తున్న గ్లోబుల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని బిజేపి శ్రేణులకు ఆయనపిలుపునిచ్చారు.నరేంద్ర మోదీ మచిలీపట్నం, విశాఖపట్నం బిజేపి కార్యకర్తలతో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

కొత్త హైకోర్టు కార్యకలాపాలు ప్రారంభం

అమరావతి,జనవరి2,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త చరిత్రకు శ్రీకారం చుడుతూ కొలువుదీరిన కొత్తహైకోర్టులో అధికారిక కార్యకలాపాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి.ఈ సందర్బంగా న్యాయవాది ప్రకాష్ తెలుగులో పిటిషన్ వేశారు.ఇతను జిల్లాలో 2012లో పుంగనూరు న్యాయస్థానంలో తెలుగులో పిటీషన్ దాఖలు చేశారు.ప్రస్తుత సుప్రీంకోర్టున్యాయమూర్తి జస్టిస్ ఎస్వీ రమణ 2012,2013ల్లో తిరుపతిలో జరిగిన ప్రపంచ తెలుగుమహాసభల్లో న్యాయవాదులు తెలుగులో పిటీషన్ దాఖలుచేయాలని తెలిపిన నేపథ్యంలో ఈ పిటీషన్ దాఖలు చేయడం విశేషం,బుధవారం ఉదయం 10గంటలకే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్ సహా న్యాయమూర్తులు విధులకు హాజరయ్యారు.తొలిరోజు నుంచే కీలక కేసుల విచారణ చేపట్టారు.చీఫ్ జస్టిస్ బెంచ్ మీదకు 42కేసులు విచారణకు వచ్చాయి.గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ వేసిన రిట్ అప్పీల్‌ను తొలికేసుగా సీజే జస్టిస్ ప్రవీణ్‌కుమార్ విచారించినట్లు తెలుస్తోంది.కోర్టు కలాపాలు ప్రారంభంతో న్యాయమూర్తులు,న్యాయవాదులు కక్షిదారులతో హైకోర్టు కిటకిటలాడిపోయింది.

డ్రైవింగ్ లైసెన్సుల జారీలో రవాణా శాఖ సమూల మార్పులు

ఇకపై నాలుగు రకాలే!

విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: టూవీలర్ విత్, వితౌట్ గేర్ విభాగాలు లైట్‌మోటార్ వెహికల్స్ రవాణా వాహనాలు మిగిలిన రెండు ఆధార చూపిస్తే సరిపోతుంది. లైసెన్స్ జారీ విషయంలో సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటివరకు వున్న రకరకాల విభాగాలు, ప్రత్యేక విభాగాలు అంటూ లేకుండా ఇకపై మొత్తం వాహనాలను నాలుగు రకాలుగా విభజించి నాలుగు రకాల లైసెన్సులను జారీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారి చేశాయి. ఇకపై టూవీలర్ విత్‌గేర్, వితౌట్‌గేర్, లైట్‌మోటార్ వెహికల్, రవాణా వాహనాలుగా విభజించి లైసెన్సులు జారీ చేస్తారు. విత్‌గేర్, వితౌట్‌గేర్ విభాగంలోకి అన్ని రకాల ద్విచక్ర వాహనాలు వస్తాయి. వాహనం గరిష్ట బరువు 7500 కిలోలు దాటని వాహనాలను లైట్ వెహికల్స్ కింద చేర్చారు. ఇందులో అన్ని ఆటోలు (త్రిచక్ర, గూడ్స్), నాలుగు చక్రాల (కార్లు తదితరాలు సొంతం, అద్దెవి, రవాణావి, పాసింజర్, కమర్షియల్) వాహనాలు వుంటాయి. ఈ వాహనాలకు లైసెన్సు పొందేందుకు ఎటువంటి ధృవపత్రాలు ఇవ్వక ర్లేదు. లైసెన్స్ పొందగోరే వ్యక్తికి ఆధార్ వుంటే సరిపోతుంది. ఇప్పటివరకు పుట్టిన తేదీ ధృవపత్రం, ఎల్ఐసి బాండ్ పేపర్, కనీస విద్యార్హత వంటి నిబంధనలుండేవి. దీంతో వాటిని సంపాదించడం కోసం నానాపాట్లు పడాల్సి వచ్చేంది. ఇకపై పద్దెనిమిదేళ్ళు నిండినవారు ఆధార్ చూపించి డ్రైవింగ్ నైపుణ్యం ప్రదర్శిస్తే లైసెన్సులు మంజూరు చేస్తారు. మూడేళ్ళ అనుభవం వుంటే బ్యాడ్జ్ కేటాయింపు వంటి జంజాటం లేనట్లే. నాలుగో విభాగమైన రవాణా వాహనాలకు మాత్రం ఎనిమిదో తరగతి విద్యార్హత తప్పనిసరి చేశారు. 7500 కిలోల కంటే ఎక్కువ గరిష్ట బరువున్న వాహన చోదకులు ఎనిమిదో తరగతి ధృవపత్రం, ఆధార్ చూపి లైసెన్సులు పొందవచ్చు. తాజా మార్పులతో లైసెన్సు మంజూరు సులభతరమవుతుందని దీనివల్ల అర్హులందరు లైసెన్సు పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. దీంతో పోలీసుల తనిఖీల్లో పలు నిబంధనల సాకుతో వసూలు చేస్తున్న జరిమానా భారం కూడా తప్పినట్లే.

పట్టణప్రాంత గృహనిర్మాణ ప్రాజెక్టులను నిర్దేశిత గడువులో పూర్తిచేయాలి : - సిఎస్ అనిల్ చంద్ర

వెలగపూడి సచివాలయం,జనవరి2,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఏపి టిడ్కో(ఏపి టౌన్‌షిప్ అండ ఇన్‌ఫ్రాస్ట్రర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా చేపట్టిన వివిధ పట్టణ గృహనిర్మాణ ప్రాజెక్టులను నిర్ధేశిత గడువు ప్రకారం సకాలంలో పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ అధికారులను ఆదేశించారు.

ఈమేరకు అమరావతి సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ఏపిటిడ్కోకు సంబంధించిన రాష్ట్రస్థాయి సాంక్షనింగ్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులు అన్నింటిని నిర్ధేశిత గడువుప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.మొదటి దశ ప్రాజెక్టు పనులను రానున్న నాలుగైదు నెలల్లో పూర్తిచేయాలని సీఎస్ ఆదేశించారు.ఏపిటిడ్కో ఎండి బియం దివాన్ మైదీన్ పట్టణ గృహనిర్మాణ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ ఎన్టీఆర్ నగర్స్ క్రింద ఆయా పట్టణాల్లో ఇళ్ళ మంజూరు,ఇండ్ల స్లాబు స్థాయికి చేరిన వివరాలు వివరించారు.సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాములు, మున్సిపల్,పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కరికల వలవన్,మున్సిపల్ శాఖ కమీషనర్ కె.కన్నబాబు,రాష్ట్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే,ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ కె.వి.సత్యనారాయణ,ఏపిటిడ్కో ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి గాలిమరల కేంద్రాల్లో ఏం జరుగుతోంది?

కూపీ లాగుతున్న ఆర్టిసి ఎండీ సురేంద్రబాబు

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి: రాప్తాడు నియోజకవర్గం రామగిరి ప్రాంతంలోని కొండలు గాలిమరలకు ప్రసిద్ధి. ఇప్పుడేమో ఉరవ కొండ ప్రాంతంలోని ఎక్కడ భూముల్లో చూసినా గాలిమరలు విస్తరిస్తున్నాయి. అయితే దశాబ్దకాలం కిందటే రామగిరి ప్రాంతంలోని కొండల్లో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు గాలిమరల కేంద్రాలను ఏర్పాటు చేశాయి. అందులో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టిసి) కూడా 24గాలిమరల కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యుత్‌ఉత్పత్తి చేస్తోంది. ఆర్టిసి గాలిమరల కేంద్రాల ద్వారా వచ్చే విద్యుత్‌ను సంస్థ కార్యకలాపాల కోసం పరోక్షంగా వాడుకుంటోంది. అయితే ఆర్టిసి గాలిమరలకేంద్రాలు నిర్వహణలో అనేక లోపాలు వున్నాయని పెద్దఎత్తున అవినీతి జరిగిందని సామాగ్రి కూడా అమ్ముకుంటున్నారని ఆర్టిసి విజిలెన్స్ అధికారుల దర్యాప్తులో వెల్లడైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆర్టిసి గాలిమరల కేంద్రాల నిర్వణపైన సమీక్ష చేసినపుడు అసలు గుట్టంతా బయటపడినట్లు తెలిసింది. దీంతో ఆర్టిసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గాలిమరల కేంద్రాల వద్ద వున్న తాత్కాలిక సిబ్బందిని తొలగించి రెగ్యులర్‌గా పనిచేసే ఆర్టిసి ఉద్యోగులను డిప్యూటేషన్‌పై ఆగమేగాలమీద ఆర్టిసి ఉన్నతాధికారులు నియమించినట్లు సమాచారం. దాదాపు 12 మంది ఆర్టిసి ఉద్యోగులను డిప్యూటేషన్‌పై రామగిరి కొండల్లోని గాలిమరల కేంద్రాల వద్దకెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

SINGAM KUIL RED WEDNESDAY : Draw No:186 DrawDate on:02/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 194096
2nd Prize Rs.7,000/- 10441
3rd Prize Rs.3,500/-
00127 31114 39327 40164 50618
60692 80610 81025 87011 91167
4th Prize Rs.200/-
1166 2525 4109 4512 5004 5568 6163
7103 9367 9701
5th Prize Rs.100/-
0563 1890 3785 4151 4323 5490 5871
6224 6500 8552
6th Prize Rs.50/-
0001 1792 3118 4780 6691 8049 9188
0199 1884 3226 4825 6821 8061 9342
0362 2026 3529 4935 6934 8101 9414
0542 2060 3544 5307 6992 8118 9516
0567 2102 3553 5326 7038 8278 9573
0606 2117 3626 5333 7226 8294 9620
1013 2215 3678 5450 7271 8423 9674
1031 2466 3769 5727 7534 8680 9734
1033 2543 3878 5757 7647 8741 9912
1049 2584 3931 6202 7656 8761 9961
1212 2652 3998 6349 7848 8805
1276 2654 4146 6384 7896 8976
1427 2699 4316 6581 7979 8985
1732 2824 4425 6657 8012 8988
1766 3042 4550 6659 8020 8998

KUIL SERIES
1st Prize Rs.50,000/- 237037
2nd Prize Rs.7,000/- 46301
3rd Prize Rs.3,500/-
11003 41360 45048 50712 62199
64142 66246 73872 80305 84243
4th Prize Rs.200/-
0466 0519 2017 2319 3198 3516 4032
8096 8178 9230
5th Prize Rs.100/-
1252 2051 3816 3920 7351 7390 7393
8693 9115 9561
6th Prize Rs.50/-
0032 1460 2493 4082 6288 7576 9084
0054 1487 2570 4314 6354 7728 9132
0068 1544 2674 4438 6462 7937 9377
0098 1582 2697 4670 6596 8011 9486
0274 1642 3031 4757 6739 8169 9543
0424 1773 3093 4884 6745 8239 9583
0468 1958 3100 4966 6826 8339 9595
0472 1965 3360 5135 6842 8351 9610
0571 2079 3436 5194 6922 8366 9669
0601 2138 3561 5285 6975 8505 9832
0603 2141 3576 5300 7046 8609
0653 2163 3593 5697 7061 8773
0768 2172 3749 5722 7215 8882
0884 2207 3953 5747 7224 8967
1177 2464 4073 6193 7498 9049

ROSA DEER PEARL WEDNESDAY : Draw No:186 DrawDate on:02/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 947126
2nd Prize Rs.7,000/- 73745
3rd Prize Rs.3,500/-
04479 05564 20798 22075 28834
39664 50418 74364 81378 93083
4th Prize Rs.200/-
0026 0039 0575 1823 3353 3587 5336
5444 7254 8579
5th Prize Rs.100/-
0183 0253 0278 1298 1606 2039 2145
2574 4272 7278
6th Prize Rs.50/-
0057 1658 3540 5618 6843 7764 8897
0136 1745 3703 5825 6859 7813 8970
0182 1940 3722 5935 6895 7926 9041
0303 2055 3868 5954 7055 7932 9067
0312 2092 4050 6004 7071 7999 9107
0324 2130 4124 6087 7076 8041 9152
0341 2313 4366 6326 7092 8109 9260
0639 2377 4400 6505 7146 8165 9355
0715 2461 4413 6568 7150 8233 9659
0765 2545 4439 6668 7434 8275 9749
1084 2582 4708 6693 7447 8544
1311 2870 4818 6695 7457 8584
1317 2907 5273 6746 7567 8665
1332 3219 5277 6766 7683 8682
1515 3267 5478 6799 7701 8728

DEER SERIES
1st Prize Rs.50,000/- 652287
2nd Prize Rs.7,000/- 24315
3rd Prize Rs.3,500/-
02094 09355 10469 15810 35131
35900 44025 51768 58634 67167
4th Prize Rs.200/-
1950 2383 5319 6036 7001 7257 7757
8306 9597 9613
5th Prize Rs.100/-
1605 3518 4446 4909 6670 7269 7632
9004 9550 9791
6th Prize Rs.50/-
0024 1264 3208 4460 6409 7481 9051
0089 1327 3281 4561 6430 7497 9065
0110 1834 3300 4590 6498 7604 9194
0280 2056 3354 4665 6507 7612 9202
0290 2084 3395 4687 6589 7970 9265
0304 2109 3427 4829 6626 7988 9279
0397 2293 3493 5294 6658 8370 9330
0570 2381 3643 5462 6686 8405 9356
0572 2402 3772 5524 6785 8513 9553
0676 2456 3829 5554 6829 8596 9558
0749 2802 4027 5734 6905 8615
0989 2886 4148 5854 6947 8630
1126 2889 4267 5878 7005 8742
1218 2896 4309 6290 7129 8845
1263 3108 4330 6404 7450 8859

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:186 DrawDate on:02/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 144220
2nd Prize Rs.7,000/- 88236
3rd Prize Rs.3,500/-
02806 16159 40276 47182 59749
70659 83444 86874 92608 93672
4th Prize Rs.200/-
0803 1419 2300 2304 2673 4062 7228
8864 9193 9391
5th Prize Rs.100/-
3463 4478 5012 5272 5780 8359 8394
9116 9176 9409
6th Prize Rs.50/-
0015 1280 2555 4725 6130 7108 8657
0046 1462 2578 4883 6213 7285 8721
0048 1476 2778 4951 6226 7327 8791
0053 1533 2928 4956 6271 7401 8803
0151 1561 2985 5061 6400 7469 8837
0196 1589 3186 5072 6467 7472 8928
0256 1695 3336 5095 6590 7554 9252
0293 2022 3580 5341 6646 7805 9354
0325 2072 3726 5553 6677 7816 9444
0460 2081 4112 5604 6690 8110 9937
0482 2107 4218 5784 6866 8115
0631 2120 4240 5853 6918 8173
0809 2433 4257 5893 6925 8368
0962 2452 4572 5993 6939 8555
1106 2478 4711 6027 7003 8601

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 895204
2nd Prize Rs.7,000/- 23751
3rd Prize Rs.3,500/-
02830 21603 29567 38132 40133
76197 77826 80287 86477 91327
4th Prize Rs.200/-
2113 2483 3145 3974 6282 6309 6357
6587 7034 7591
5th Prize Rs.100/-
0508 1425 3302 3728 4447 4498 7161
8190 8194 9471
6th Prize Rs.50/-
0063 1452 2637 3520 4959 6669 9055
0149 1482 2640 3543 4982 7004 9294
0212 1489 2667 3762 5107 7006 9388
0300 1538 2767 3845 5110 7155 9413
0513 1754 2784 4008 5288 7217 9500
0713 1778 2814 4088 5398 7377 9681
0902 1851 2996 4156 5804 7392 9886
0969 1904 3120 4380 6001 7407 9920
1160 1907 3123 4491 6039 8084 9969
1225 1930 3147 4605 6070 8124 9979
1245 2142 3166 4636 6157 8292
1290 2254 3276 4661 6348 8464
1292 2285 3313 4804 6546 8625
1382 2308 3385 4854 6586 8729
1428 2631 3466 4887 6633 8839

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:186 DrawDate on:02/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 972177
2nd Prize Rs.7,000/- 76182
3rd Prize Rs.3,500/-
07676 10530 20453 25572 42290
43162 47572 62154 67214 99568
4th Prize Rs.200/-
0366 2274 3052 3401 3680 5901 7428
7869 8265 9390
5th Prize Rs.100/-
0202 0747 2390 2615 4384 5320 5337
5457 5687 9470
6th Prize Rs.50/-
0108 1648 3566 4840 6616 7823 9074
0118 1836 3730 4881 6702 7863 9198
0153 1842 3780 4882 6723 7893 9221
0241 1860 3880 5099 6873 7953 9316
0552 1976 3921 5143 6979 7971 9399
0703 2231 3928 5174 7009 8145 9454
0725 2257 4059 5628 7045 8217 9539
0796 2296 4123 5769 7048 8286 9650
0846 2333 4137 5789 7172 8541 9776
0858 2505 4222 5841 7196 8614 9970
0880 2596 4435 5930 7201 8623
1108 2817 4481 5941 7344 8771
1110 3021 4497 6131 7473 8825
1227 3161 4654 6312 7601 8829
1484 3290 4814 6327 7716 8982

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 219684
2nd Prize Rs.7,000/- 30802
3rd Prize Rs.3,500/-
45835 46199 49041 54251 55735
68768 77895 87189 91333 96062
4th Prize Rs.200/-
1068 1367 2002 2119 2609 2795 3390
3407 5289 6129
5th Prize Rs.100/-
0776 3774 3783 3932 5006 6251 7052
7803 9677 9846
6th Prize Rs.50/-
0158 1455 2922 3744 5042 6550 8063
0217 1501 2973 3758 5078 6558 8240
0334 1744 2974 3765 5296 7060 8269
0385 1874 3009 3779 5566 7088 8654
0557 1911 3113 3853 5609 7262 8780
0589 2059 3115 3979 5638 7337 8954
0613 2162 3138 4065 5770 7375 9008
0677 2226 3185 4068 5794 7429 9460
0731 2327 3247 4116 5807 7494 9753
0848 2354 3391 4265 5914 7524 9814
1051 2524 3423 4516 5975 7627
1060 2595 3426 4611 6014 7635
1209 2648 3537 4906 6313 7785
1316 2703 3662 4941 6393 7793
1432 2749 3743 4969 6538 7922

SWARNALAXMI EMERALD WEDNESDAY
Draw No:186 DrawDate on:02/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 893598
2nd Prize Rs.7,000/- 41603
3rd Prize Rs.3,500/-
01007 05582 08183 31573 35810
39921 41843 49468 57909 87865
4th Prize Rs.200/-
0580 1677 2220 2497 2847
3306 3940 4668 5250 7714
5th Prize Rs.100/-
0663 0906 1196 1805 2404
3622 5779 7223 7628 9514
6th Prize Rs.50/-
0120 1434 2336 2981 3497 4081 4555 5716 6311 6944 7325 8075 8896 9469 9751
0178 1690 2372 3039 3685 4129 4568 5767 6422 6948 7385 8200 8965 9472 9761
0190 1692 2491 3044 3771 4145 4863 5852 6442 6998 7419 8212 8992 9510
0405 1755 2540 3061 3821 4200 4886 5923 6484 7014 7711 8329 9268 9643
0462 1932 2610 3317 3858 4357 4931 5974 6683 7028 7752 8414 9306 9688
1270 2063 2848 3339 3964 4431 5651 5980 6833 7075 7788 8641 9439 9705
1409 2089 2908 3474 4076 4505 5705 6186 6908 7083 8007 8838 9465 9741

రాఫెల్‌పై జవాబుచ్చే ధైర్యం మోడీకి లేదా?

- రాహుల్ ఆరోపణలతో పార్లమెంట్‌లో రగడ రగడ
- రాహుల్, అరుణ్ జైట్లీ మధ్య తీవ్ర వాగ్వాదం
- రక్షణమంత్రి కూడా ముందుకు రావడం లేదని కాంగ్రెస్ ధ్వజం
- కుంభకోణాలన్నీ కాంగ్రెస్ హాయంలోనివే: జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి 2: రాఫెల్‌పై గత ఆరునెలలుగా మీడియాలో రగడ జరుగుతూనే ఉంది. ఇది నేడు లోక్‌సభను కూడా కుదిపేసి ంది. తాజాగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ రాఫెల్ వ్యవహారంపై పార్లమెంటులో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాఫేల్‌పై సమాధా నం ఇచ్చేందుకు ప్రధాని మోడికి ధైర్యం లేదని, అందుకే ఆయన తన గదిలో ఉండిపోయారని రాహుల్ ఎద్దేవా చేశారు. పార్లమె ంటుకు వచ్చి రాఫెల్‌పై సమాధా నం చెప్పేందుకు ప్రధానిమంత్రికి ధైర్యం చాలడం లేదు. రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా సభలో అన్నాడిఎంకె ఎంపిల వెనుక దాక్కున్నారు. రాఫేల్ ఒప్ప ందంలో చాలా లొసుగులు ఉన్నా యి. గతసారి నేను ఈ అంశం లేవనెత్తినప్పుడు కూడా ప్రధాని ఐదు నిమిషాలే స్పందించారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాఫేల్ జెడ్ ఒప్పందానికి సంబంధించిన పత్రాలు అప్పటి రక్షణమంత్రి ప్రస్తుత గోవా సిఎం మనోహర్ పారికర్ బెడ్‌రూంలో ఉన్నాయన్న గోవా మంత్రి వ్యాఖ్యలకు సంబం ధించిన ఆడియో టేపులను సభలో వినిపించాలని రాహుల్ పట్టుబ డ్డారు. ఆడియో టేపులు ఉన్నట్లు మీరు నమ్ముతున్నారా? అని స్పీకర్ సుమిత్రా మహాజన్ రాహుల్‌ను ప్రశ్నించారు. మరోవైపు అరుణ్‌జైట్లీ సైతం ఆడియో టేపులు నిజమని నిరూపించగలరా? అని సవాలు విసిరారు. ఈ క్రమంలోనే కొంతసే పు సభలో వాడివేడిగా చర్చ జరిగింది. సభ తొలు 2.30గం టలకు వాయిదా పడింది. అనంత రం సభ పునఃప్రారంభ మయ్యాక రాఫేల్ అంశంపై రాహుల్ సంయుక్త పార్లమెంటరీ కమిటి (జెపిసి) వేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు కూడా రాఫేల్ విచారణ వ్యవహారం తమ పరిధిలోకి రాదనిచెప్పింది కానీ, జెపిసి ఏర్పాటు చేయకూడదని ఎక్కడా అనలేదని రాహుల్ గుర్తు చేశారు. తనపై వ్యక్తిగతంగా చిన్న ఆరోపణ కూడా లేదన్న మోడి వ్యాఖ్యను రాహుల్ తప్పుబట్టారు. మంగళవారం ఓ వార్తా సంస్థకు మోడి ఇచ్చిన ముఖాముఃలో కూడా రాఫేల్ ఒప్పందం గురించి అడిగిన ప్రశ్నలకు మోడీ ఎక్కడా సమా ధానం చెప్పలేదని రాహుల్ ఆక్షేపించారు.



రాఫెల్‌పై పారికర్ ఖండన

ఇవాళ లోక్‌సభను కుదిపేసిన రాఫెల్ ఆడియో టేపులపై గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ స్పందించారు. రాఫెల్ ఒప్పందం లో కీలక ఆధారాలన్నీ తనవద్దే ఉన్నాయంటూ కాంగ్రెస్ పార్టీ బయటపెట్టిన ఆడియో టేపులు నిజమైనవి కావంటూ ఆయనకొట్టిపారేశారు. ప్రతిపక్షాలు చెబుతున్న 'అబద్ధాలను' సుప్రీంకోర్టు తేటతెల్లం చేయడంతో మరో దారిలేక కాంగ్రెస్ పార్టీ ఆడియో టేపుల పేరుతో దుస్సాహసానికి ఒడిగట్టిందన్నారు. ఇలాంటి చర్చ కేబినెట్ సమావేశం లోగానీ, మరే సమావేశంలోగానీ రగలేదు అని సిఎం స్పష్టం చేశా రు. ఫ్రాన్స్ యుద్ధవిమానాల తయారీ సంస్థ దసో ఏవియేషన్‌తో రాఫెల్ ఒప్పందం జరిగినప్పుడు పారికర్ కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్న సంగతి తెలిసిందే. రాఫెల్ ఒప్పందానికి సంబంధించిన ఫైళ్లు మొత్తం తన బెడ్‌రూమ్‌లోనే ఉన్నాయని మనోహర్ పారికర్ చెప్పారంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

రాహుల్ ఆరోపణలపై జైట్లీ మండిపాటు

న్యూఢిల్లీ, జనవరి 2: రాఫెల్ ఒప్పందంపై లోక్‌సబలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రధాని మోడి ప్రభుత్వంపై తీవ్రవిమర్శలు చేసిన రాహుల్‌పై జైట్లీ ధ్వజమెత్తారు. కొందరు సహజంగా నిజాల ను ఇష్టపడరని జైట్లీ రాహుల్‌ని ఉద్దేశించి అన్నారు. ఆయన రాఫేల్ ఒప్పందంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలో జరిగిన రక్షణ కుంభకోణాల్లోని కుట్రదారులు ఇప్పుడు మోడి ప్రభుత్వంపై వేలెత్తి చూపిస్తు న్నారని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా రాహుల్ ఎలా సవాలు చేస్తారని ప్రశ్నించారు. కనీసం యుద్ధ విమానం అంటే ఏంటో తెలియని వ్యక్తి ఇప్పుడు కాంగ్రెస్‌కు అధ్యక్షత వహిస్తున్నా రంటూ విమర్శలు చేశారు. కొందరు డబ్బుకు సంబంధించిన విషయాలను బాగా అర్థం చేసుకుంటారు. కానీ జాతీయ భద్రతకు



సంబంధించిన విషయా లు అర్థం చేసుకోలేరు అని జైట్లీ దుయ్యబట్టారు. నేషనల్ హెరాల్డ్ కేసు, అగస్టా వెస్ట్‌ల్యాండ్ కుంభకో ణాలను లేవనెత్తడంతో పాటు బోఫోర్స్ కుంభకోణంలో దళారిగా వ్యవహరించిన ఖత్రోకీ పేరును ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. రాఫెల్ డీల్‌కు సంబంధి ంచిన పత్రాలు గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ పడకగదిలో ఉన్నాయని గోవా మంత్రి ఫోన్‌లో మాట్లాడిన టేప్ ఉందని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై జైట్లీ మండిపడ్డారు. అందులో ఏమాత్రం నిజం లేదని, అది కల్పిత టేప అని పారికర్ ఇప్ప టికే ఖండించారు. అయినా రాహు ల్ అసత్య ఆరోపణ లు చేస్తూనే ఉన్నారని జైట్లీ పేర్కొ న్నారు.

2019 సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: 2019లో పండుగలు, శెలవులను తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించించాయి. జనవరి 1 మంగళవారం నూతన సంవత్సరం, జనవరి 14 సోమవారం భోగి, 15న మంగళవారం సంక్రాంతి, జనవరి 26 శనివారం గణతంత్ర దినోత్సవం, మార్చి 4 సోమవారం మహాశివరాత్రి, మార్చి 21 గురువారం హోలీ, ఏప్రిల్ 5 సోమవారం బాబూజగజ్జీవన్‌రాం జయంతి (తెలంగాణకుమాత్రమే), ఏప్రిల్ 6 శనివారం ఉగాది, ఏప్రిల్ 14 ఆదివారం శ్రీరామనవమి, డాక్టర్ అంబేద్కర్ జయంతి, ఏప్రిల్ 19 శుక్రవారం గుడ్‌ఫ్రైడే, జూన్ 5 బుధవారం రంజాన్, జూన్ 6 గురువారం రంజాన్ మరుసటిరోజు (తెలంగాణలో మాత్రమే), జూలై 29 సోమవారం బోనాలు (తెలంగాణలో మాత్రమే), ఆగస్టు 12 సోమవారం బక్రీద్, ఆగస్టు 15 గురువారం స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 24 శనివారం కృష్ణాష్టమి, సెప్టెంబరు 2 సోమవారం వినాయకచవితి, సెప్టెంబరు 10 మంగళవారం మొహర్రం, సెప్టెంబరు 28 శనివారం బతుకమ్మ సంబురాలు మొదలు (తెలంగాణలో మాత్రమే), అక్టోబర్ 2 బుధవారం మహాత్మా గాంధీ జయంతి, అక్టోబరు 6 ఆదివారం దుర్గాష్టమి, అక్టోబరు 8 మంగళవారం దసరా, అక్టోబరు 27 ఆదివారం దీపావళి, నవంబరు 10 ఆదివారం మిలాద్, నవంబరు 11 సోమవారం గురునానక్ జయంతి, డిసెంబరు 25 బుధవారం క్రిస్మస్ ఈ సంవత్సరంలో సెలవు దినాలుగా ప్రకటించారు.

యాచారంలో చిరుత కలకలం

- కొత్తపల్లి అటవీప్రాంతంలో సంచారం
- మూడు మేకలను చంపితిన్న వైనం



ఇబ్రహీంపట్నం, జనవరి 2, ప్రభాతవార్త: మరో మారు చిరుతపులి తన పంజా విసిరింది. అర్ధ రాత్రి ఓమేకల మందపై దాడికి దిగింది. మంద లోని 3 మేకలను పొట్టనపెట్టుకుంది. స్థానికు లను తీవ్రభయాందోళనకు గురిచేసిన ఈ సంఘ టన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్త పల్లి సమీపంలో చోటుచేసుకుంది.

గతంలోనూ విసిరిన పంజా

గతంలోనూ ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని రాందాస్‌పల్లి, దండుమైలారం, ఆరుట్ల, తాడి పర్తి, నానక్‌నగర్, కొత్తపల్లి, మేడిపల్లి గ్రామా ల్లోనూ ఈతరహా సంఘటనలు వెలుగు చూసా యి. అప్పట్లో మేకలు, గొర్రెలు, పశువులు చిరు త దాడిలో మృత్యువాత పడ్డాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు కొంతకాలంపాటు కంటిమీద కునుకులేకుండా పోయింది.

చిరుత జాడకోసం అధికారుల గాలింపు

చిరుతపులి జాడను కనిపెట్టేందుకు అప్పట్లో అట వీశాఖ అధికారులు విఫలయత్నం చేసారు. మం చాల మండలం ఆరుట్ల సమీపంలోని కడీల బాయి తండా, పిసితండా ప్రాంతాల్లో చిరుతలు సంచారంపై స్థానికులు ఆందోళన వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఆయా ప్రాంతాల్లో పట్ట పగలే మందలో ఉన్న గొర్రెపిల్లలు, పాకల్లో ఉన్న పశువులపైనా దాడి జరుగగా అవికూడా మృత్యు వాతపడ్డాయి. అయితే అటవీఅధికారులు వాటి ఆనవాళ్లను గుర్తించేక్రమంలో వాటిని హైనాలని కొందరు, చిరుతలేనని మరికొందరు విభిన్న వాద నలు వినిపించడం గమనార్హం. ఇక మేడిపల్లి, నానక్‌నగర్ సమీపంలోనూ ఇదే తంతు. తాడిపర్తి అటవీప్రాంతంలో గల మైసమ్మ ఆలయ ప్రాంతంలో చిరుతరేపినకలకలంతో భక్తులు అక్క డికి రావడానికి భయపడే పరిస్థితి తలెత్తింది.

భయం గుప్పిట్లో జనం

మొత్తంగా చిరుతపులి సృష్టించిన అలజడితో పరి సరప్రాంత రైతులు, గొర్రెలకాపరులు, సామాన్య ప్రజలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ గడిపారు. అయితే అప్పట్లో అటవీశాఖ అధికారు లు రోజుల తరబడి చిరుతల జాడ కనిపెట్టి వాటిని బందించేందుకు విశ్వయత్నం చేసి చివ రకు చేతులెత్తేసారు. చిరుతలు సంచరిస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాల్లో బోనులను ఏర్పా టుచేసినా ఫలితం దక్కలేదు.

మరోమారు పునరావృతం

ఈ క్రమంలో అదేతరహా ఘటనల్ని పునరావృ తం చేస్తూ మంగళవారం రాత్రి యాచారం మం డలం కొత్తపల్లికి చెందిన కాస జంగయ్య అనే రైతుకు చెందిన మేకలమందపై చిరుత దాడిచేసిం ది. ఈదాడిలో 2మేకలను అక్కడికక్కడే చంపగా మరో మేకను ఎత్తుకెళ్లింది. వేకువఝామున మందవద్దకు చేరుకున్న జంగయ్య మందలో మేక లు మృత్యువాత పడిఉండటం చూసి నిర్ఘాంత పోయాడు.

ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని అది చిరుతపులి పనేనంటూ అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. చిరుతపులి ఏక్షణం ఎటు వైపు నుంచి విరుచుకుపడుతుందోనన్న భయం స్థానికులను వెంటాడుతోంది.

రాజమహేంద్రవరంలో కంచి కామాక్షి వస్త్రాలయం ప్రారంభం



బుధవారం రాజమహేంద్రవరంలో కంచికామాక్షి వస్త్రాలయాన్ని ప్రారంభిస్తున్న స్వామి స్వరూపానంద

రాజమహేంద్రవరం, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం కందకం రోడ్డులో కంచికామాక్షి వస్త్రాలయాన్ని విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపా నరేంద్ర సరస్వతి మహాస్వామి బుధ వారం ఉదయం ప్రారంభించారు. సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ సారథ్యంలో మహిళలకోసం ప్రత్యేకంగా కంచికామాక్షి వస్త్రాలయం నెలకొల్పారు. ఈ సందర్భంగా శ్రీ స్వరూపా నరేంద్రసరస్వతి స్వామి మట్లాడుతూ మావూరి వెంకటరమణ నిజాయితీతో, నిబద్ధతతో వ్యాపారం చేస్తూ మంచితనంతో ఉంటున్నారని ఇక ముందు కూడా ఇలాగే ఉండాలని, రాజశ్యామల అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, మేయర్ పంతం రజనీశేషసాయి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు ,చందన రమేష్, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, వైఎస్సార్‌సిపి ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, జాంపేట బ్యాంకు చైర్మన్ బొమ్మన రాజకుమార్ పుర ప్రముఖుల పాల్గొన్నారు. అనంతరం సిఎంఆర అధినేత మావూరి వెంకటరమణ మాట్లాడుతూ రాజమహేంద్రవరం లో కంచి కమాక్షి షోరూమ్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ మహిళల కోసం అన్ని రకాల వెరైటీల చీరలు అందుబాటు ధరలకే లభిస్తాయని అన్నారు. కంచి నుండి నేరుగా షోరూమ్‌కు చీరలు వస్తాయని తెలిపారు. అనంతరం షోరూమ్‌కు అధిక సంఖ్యలో మహిళలు విచ్చేశారు.

సాగునీరు విడుదలకోసం రైతుల ఆందోళన

- వైఎస్సార్సీ వినుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బ్రహ్మనాయుడు అరెస్టు
- పోలీసులు, రైతుల మధ్య తోపులాట - సొమ్మసిల్లిన బొల్లాను ఆసుపత్రికి తరలింపు

కురిచేడు, జనవరి 2, ప్రభాతవార్త: ఎండిపోతున్న పంటలను కాపాడుకునే క్రమంలో గుంటూరు జిల్లా నూజెండ్ల మండలానికి చెందిన సుమారు 100 రైతులు వైఎస్సార్సీ వినుకొండ ఇన్‌చార్జి బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పమిడిపాడు బ్రాంచ్ కెనాల్ వద్ద బైటాయించారు. తమ పంటలు ఎండిపోకుండా బ్రాంచ్ కెనాల్ సెట్టర్‌లు ఎత్తి వెంటనే నీటిని విడుదలచేసి తమ ప్రాణాలను కాపాడాలంటూ ఆందోళనకు దిగారు. దీంతో సమాచారం అందుకున్న తహాశీల్దార్ అద్దంకి శ్రీనివాసరావు, ఎన్ఎస్‌పి అధికారులు అక్కడికి చేరుకొని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినా కాకపోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రైతులచే ఆందోళన విరమింపచేసే క్రమంలో పోలీసులు బొల్లా బ్రహ్మనాయుడును అరెస్టుచేసి అక్కడినుండి తరలించేక్రమంలో పోలీసులు, రైతులకు మధ్య జరిగిన తోపులాటలో బొల్లా సొమ్మసిల్లి పడిపోయారు. పోలీసులు వెంటనే ఆయనను దర్శిలోని జాన్సీ నర్సింగ్‌హోంకు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య నిలకడగానే ఉన్నట్లు సమాచారం.



పోలీసులతో మాట్లాడుతున్న బ్రమ్మానాయుడు

రూ.100కోట్లతో ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్

తిరుమల, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: తెలంగాణలోని భద్రాచలం శ్రీ సీతారామస్వామి ఆలయం తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కడపజిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండరామఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు 100కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ రూపొందించామని టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్ తెలిపారు. ఇప్పటికే 17.60 కోట్ల రూపాయలతో పలు పనులు పూర్తిచేశా మన్నారు. మరో 9కోట్లరూపాయలతో చేపట్టిన పనులు వివిధ దశల్లో వున్నాయని వివరిం చారు. కడపజిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయాన్ని టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ సందర్శించారు. ఆలయ పరిసరాలు, ఉద్యానవన పనులు,పుష్కరిణి,కల్యాణవేదిక ప్రాంతాలను తిరుపతి జెఇవో పోలాభాస్కర్‌తో కలిసి పరిశీలించి పలు సూచనలుచేశారు. ప్రతి ఏడాదీ 3కోట్ల రూపాయలు శ్రీరాముల వారికల్యాణానికి ఖర్చవుతోందన్నారు. ఆలయ నిర్మాణం దెబ్బతినకుండా పోటుమరమ్మతులు, ఫ్లోరింగ్ పనులను భారత పురావస్తుశాఖ చేప ట్టేలా ఒప్పందం కుదుర్చుకున్నామని ఇవో సిం ఘాల్ తెలిపారు.

ఎపిని అవినీతి రహితం చేస్తాం: ఠాకూర్



విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: ఎపిని అవినీతి రహితం చేయడమే లక్ష్యంగా ఎసిబి శాఖ పనిచేస్తుందని శాఖ డిజి ఆర్‌పి ఠాకూర్ తెలిపారు. బుధవారం విజయవాడ ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మొత్తం 108 ట్రాప్ కేసులు నమోదు చేశామన్నారు. ఏసిబికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలందిస్తుందన్నారు. ప్రభుత్వం ఈ ఏడాది రు.16 కోట్లు ఏసిబికోసం కేటాయించిందన్నారు. గతంతో పోలిస్తే కేసులు నమోదు అయిన వాళ్లకి ఎక్కువగా శిక్షలు పడ్డాయి. 2018 సంవత్సరంలో ఏసిబి 19వ స్థానం నుండి 3వ స్థానానికి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో 1వ స్థానానికి వెళ్ళేలా కృషి చేస్తామన్నారు.

ప్రధాని మోడీకి రైతుల గురించి అవగాహన లేదు: రఘువీరారెడ్డి



కళ్యాణదుర్గం, జనవరి 2, ప్రభాతవార్త: రైతులకు రుణమాఫీ చేయడం దండగన్న ప్రధాని నరేంద్ర మోడీకి రైతుల గురించి అవగాహన లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గంలో కార్యకర్తల సమావేశానికి వచ్చిన సందర్భంగా అయన విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ ఒక టివి ఇంటర్వ్యూలో రైతులకు రుణమాఫీ చేయడం దండగని చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు తీవ్రంగా స్పందిస్తూ మోడీకి రైతుల గురించే ఏమి తెలుసని అలా మాట్లాడారని, మోడీ లాంటినేత ఈ దేశ ప్రధానిగా ఉండటం రైతులు చేసుకున్న దురదృష్టమని, అయన ఈ దేశ ప్రధానిగా ఉండటమే దండగంటూ అయన తీవ్రంగా మండిపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లో బిజెపి గెలవాలని అ రాష్ట్రంలో రుణమాఫీ ప్రకటన ఎలా చేసారన్నారు. డబుల్ స్టేట్‌మెంట్లు ఇవ్వడం ప్రదానిస్థాయికి తగదన్నారు. రాహుల్‌గాంధీ దేశంలోని రైతులకు రుణమాఫీ ఇచ్చేందుకు ప్రకటిస్తుంటే దాన్ని వివాదం చేయాలని మోడీ ప్రయత్నించడం తగదని, రైతులకు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాల్సిందేనని అయన ఖరాఖండిగా తేల్చి చెప్పారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేన్న మోడీ వ్యాఖ్యలకు అయన స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు కమిటీ సిఫారసులను అనేక అంశాలను అవకాశం ఉన్నంతవరకూ అమలు చేసామని, మిగిలినవి అధికారంలోకి వచ్చిన బిజెపి నెరవేర్చాల్సి ఉండగా వారే ఎలా విమర్శిస్తారన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభిప్రాయల సేకరణలో పొత్తులపై ఎలాంటి అభిప్రాయాలు వ్యక్తమైయ్యాయని విలేఖరులు ప్రశ్నించగా ఈనెల 3వ తేదిన తనతో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి ఉమేష్ చాంఢ్‌లను డిల్లీ రావాలని రాహుల్‌గాంధీ నుండి అహ్వానం అందిందని, ఈ సందర్భంగా అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా చర్చలు సాగవచ్చని భావిస్తున్నామన్నారు. పొత్తులపై చర్చలు ఉంటాయా లేదా అన్నది తెలియాల్సి ఉంటుందన్నారు. అయితే ఇప్పటికే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో సీనియర్లతో పాటు అభిప్రాయాలు సేకరించామని, అ వివరాలన్నీ రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళతామని, అయన తీసుకునే నిర్ణయం ఏదైనా శిరోధార్యంగా భావిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే రాష్ట్రంలో వంద అసెంబ్లీస్థానాలకు, 15 ఎంపి స్థానాలకు పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నామని, నోటిఫికేషన్ విడుదల అయ్యేలోపు మిగిలిన నియోకవర్గాల్లో తగిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోటా సత్యం, అనంతపురం పార్లమెంటు ఇన్‌ఛార్జి రాజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

వార్త, విజయవాడ, గురువారం 3 జనవరి 2019

వార్త

డబ్బుతో ఏమైనా చేయగలం అనుకునేవాళ్లు డబ్బుకోసం ఏమైనా చేస్తారు.

- టిమిలే

అదుపు తప్పుతున్న అవినీతి


అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లుపడక తప్పదు. అంతేకాదు అభివృద్ధి ముందుకు నడిచేకొద్దీ అవినీతి వెనక్కు గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. అలాని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టకుండా ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. ప్రజాస్వామ్యంలో సంక్షేమానికి పెద్దపీట వేయాల్సిందే. బడుగు, బలహీనవర్గాల ముఖ్యంగా దారిద్య్ర రేఖకు దిగువనున్న కోట్లాది మంది నిర్భాగ్యులకు చేయూతనిచ్చి వారిని ఆ పేదరికం నుంచి ఆకలి చావుల నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కుంభకోణాలు బయటపడుతున్నాయి. కోట్లాది రూపాయలు కొల్లగొట్టినవారు దేశసరిహద్దులు దాటి వెళ్లిపోతున్నారు. అంతా అయిపోయిన తర్వాత వారిని తిరిగి రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జాతీయస్థాయిలో ఎన్నో కుంభకోణాలు జరిగాయి. అత్యంత ఉన్నత పదవుల్లో ఉన్నవారికి కూడా ఈ జిడ్డు అంటింది. అయినా చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని చెప్పొచ్చు. ఆ తర్వాత ప్రస్తుతం మోడీనాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కూడా అవినీతి ఆరోపణలు పెద్దఎత్తునే చోటుచేసుకుంటున్నాయి. రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు విషయంలో పెద్ద దుమారమే చెలరేగింది. అయితే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో కొంత సద్దుమణిగినా ప్రజల్లో ఏర్పడిన అనుమానాలు మాత్రం తీరలేదు. న్యాయస్థానాలు కేవలం తమ ముందుకు వచ్చిన రికార్డులు, సాక్ష్యాలను ఆధారంగా తీర్పులిస్తాయి. దర్యాప్తు అధికారులు, పాలకపెద్దలు న్యాయస్థానాలకు అందించే సమాచారాన్ని బట్టే ఆ తీర్పులు వస్తాయి. రాఫెల్ విషయంలో వాస్తవాలను న్యాయస్థానానికి అందివ్వలేదనే కొత్త ఆరోపణలు రావడంతో ఈ కేసులో కొత్త వివాదాలు మొదలయ్యాయి. అలాగే బ్యాంకుల కుంభకోణాల్లో కానీ, ఇతర అవకతవకల్లో కూడా నిష్పాక్షికత దర్యాప్తు సంస్థల్లో కన్పించడం లేదనే ఆరోపణలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. ఏకంగా దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ సిబిఐ వివాదాల్లో చిక్కుకుంది. డైరెక్టర్, అదనపు డైరెక్టర్ల మధ్య ఏర్పడిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారి సిబిఐ ప్రతిష్టనే దిగజార్చింది. ఒకనాడు ఎంతో ఉన్నతగౌరవ ప్రతిష్టలున్న సిబిఐపై నేడు సామాన్య ప్రజల్లో సైతం విశ్వాసం సన్నగిల్లుతున్నది. పాలకులకు పనిముట్లుగా సిబిఐ పనిచేస్తున్నదనే ఆరోపణలు ఏనాటి నుంచో ఉన్నా ప్రస్తుతం చోటు చేసుకుంటున్న సంఘటనలు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఇక రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అవినీతి పరిస్థితి తారాస్థాయిలో ఉందనే ఆరోపణలను కొట్టిపారేయలేం. చిరు ఉద్యోగులను పట్టుకున్నా కోట్లాది రూపాయలు ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడుతున్నాయి. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఎల్‌డిసి ఇంటిపై ఆ రాష్ట్ర ఎసిబి అధికారులు దాడి చేస్తే ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం నూటఇరవై కోట్ల రూపాయల ఆస్తులు వెలుగుచూశాయి. దర్యాప్తు పూర్తి అయితే ఇవి ఎంతవరకు పెరుగుతాయో చెప్పలేం. ఆ చిరుద్యోగి కేవలం పదేళ్ల క్రితమే గ్రామీణ మంచినీటి విభాగంలో ఎల్‌డిసిగా చేరారు. ఈ పదేళ్లలో ఆయన నూట ఇరవై కోట్ల రూపాయల విలువైన ఆస్తులు సంపాదించడం దాడులు నిర్వహించిన ఎసిబి అధికారులే విస్తుపోతున్నారు. ఒక ఎల్‌డిసి అన్ని కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించగలిగితే ఆ విభాగంలో ఉన్న సీనియర్ అధికారుల పాత్ర ఏమిటి? వారు ఎంత సంపాదించారు? వారికి తెలియకుండా వారిలో కొందరి పాత్ర అయినా లేకుండా ఒక్క ఈ చిరుద్యోగే అంత సంపాదించగలుగుతారంటే నమ్మకశక్యంగా లేదు. దీనిని బట్టి అవినీతి ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అదే కాదు అంతకుముందు విశాఖపట్నంలో, ఎక్కడ ఎసిబి దాడులు చేసినా కోట్లాది రూపాయల ఆదాయానికి మించి ఆస్తులు బయటపడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. అవినీతిని అడ్డుకునేందుకు ప్రజాధనాన్ని కాపాడేందుకు ఎప్పటికప్పుడు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. గత ఆరు దశాబ్దాలుగా నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అవినీతిని సహించేది లేదని, ఉక్కుపాదంతో అణచివేస్తామని, అధికారంలో ఉన్నవారు ప్రకటనల మీద ప్రకటనలు చేస్తున్నారు. ఎంత మంది అధికారులను నియమించినా ఎన్ని చట్టాలు చేసినా అవినీతి మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకూ మరింత విజృంభిస్తున్నది. ఇందుగలడు అందులేడన్న సందేహం వలదన్నట్లు అంతటా వ్యాపించిపోయింది. అవినీతి అధికారులకు భయం,భక్తి లేకుండాపోతున్నది. ఇటీవల కాలంలో ఇది మరీ శృతిమించిపోతున్నది. పరాకాష్ఠకు చేరిందన్నా తప్పులేదు. అందుకు కారణం కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశ సమాజంలో పెరగడమే కావచ్చు. కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు ప్రజాసేవ ముసుగులో చెలామణి అవుతున్న కొందరు రాజకీయనాయకులు, దళారులు ఈ దురాశకు అతీతులు కాకపోవడం వల్ల దాని దుష్ప్రభావాలు సమాజంపై పడుతున్నాయి. వారి రాజకీయ అధికార ధాటికి సమర్థులైన అధికారులు నిస్సహాయులుగా ఉండిపోతున్నారు. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా అవినీతిని అదుపు చేయలేకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది.

పాకిస్థాన్ అంత తొందరగా మారదు. ఒక్క యుద్ధం వల్ల పాక్ వైఖరిలో మార్పువస్తుందని నేను భావించడం లేదు. అలా ఎవరు అనుకున్నా పొరపాటే.



నరేంద్రమోడీ
ప్రధానమంత్రి

రాష్ట్ర ప్రాథమిక, ఉన్నత విద్య డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం ఉపాధ్యాయులు హాజరు తీసుకునే సమయంలో విద్యార్థులు 'ఎస్ సర్' అనికాకుండా 'జైహింద్' లేదా 'జై భారత్' అని హాజరు పలకాలి. దీని వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తి భావనలు పెరుగుతాయి.



భూపేంద్రసింగ్
గుజరాత్ విద్యాశాఖ మంత్రి

ప్రజావాక్కు



విమాన ఛార్జీలపై గరిష్ట పరిమితి

విమానయాన కంపెనీలు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయిస్తున్న నేపథ్యంలో విమాన ఛార్జీలపై గరిష్ట పరిమితిని విధించాల్సిన అవసరం ఉందన్న పార్లమెంటరీ స్థాయి సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా అమలు చేయాలి. కొన్ని సీట్లను చౌకధరలకు విక్రయిస్తూ బోలెడు పాపులారిటీ సంపాదించుకుంటున్న ఈ కంపెనీలు మిగతా సీట్లకు సామాన్య ధరలకంటే 70-90 శాతం ఎక్కువ ధరలు నిర్ణయిస్తూ ప్రజలపై పెనుభారం వేస్తున్నాయి.చౌకధరల సీట్లను మరింత పెంచడంతో పాటు సామాన్యులకు ప్రయోజనం కలిగేలా అందుబాటు స్థాయిలోధరలను ఉంచాలి.విమానాలలో ప్రయాణీకులు తెచ్చుకునేభోజనాన్ని భద్రతా తనిఖీల తర్వాత అనుమతించాలి.

- సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

చరిత్రలో నిలవనున్న కెసిఆర్

కెసిఆర్ అన్న మూడు అక్షరాలు ఎన్నో రాజకీయ సంచలనాలకు మూలమయ్యాయి. శాసనసభను ముందస్తుగా రద్దు చేసి తిరిగి అదే జట్టును గెలిపించుకుని రెండోసారి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సవాళ్లు విసిరి విజయవంతం అయిన నేత కెసిఆర్ మాత్రమే. అదో చరిత్ర. నాలుగున్నరేళ్ల ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజానీకంచే శభాష్ అనిపించుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినా, మిషన్ కాకతీయ ప్రకటించినా, మిషన్ భగీరథతో మంచినీళ్లు ఇస్తానని చెప్పినా అన్నీ సంచలన నిర్ణయాలే అయ్యాయి. నిర్ణయాలు ప్రకటించడం గాక వాటిని అమలు చేసిన ఘనత కూడా ఆయనకే సొంతం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కలను సాకారం చేసిన వ్యక్తిగా, తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా సంచలన నేతగా కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారు.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

ఫ్లాట్‌ఫారం దోపిడీని ఆపివేయాలి

మహిళలను, వృద్ధులను, కుటుంబాలకు స్వాగతం, వీడ్కోలు చెప్పడానికి వచ్చే వారికి భారమయ్యే రీతిలో ఫ్లాట్‌ఫారం టికెట్ ధరఉంది. ఫ్లాట్‌ఫారం ఇప్పుడు 10 రూపాయలు కాగా పండుగ దినాల్లో 20 రూపాయలు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.సామాన్యుడిని దోచుకునే ఈ పద్ధతిని జనవరి 9నుండి17వరకు అమలు చేస్తున్నారు. ఎంఎంటిఎస్‌కనీస టికెట్ ఐదు రూపాయలు కాగా రూ.20 ఉంది. ప్రభుత్వం ప్రజల సమస్యను పట్టించుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి.

-శివశంకర్, దిల్‌షుఖ్‌నగర్

అసోచామ్ నివేదిక కనువిప్పు కావాలి

ప్రపంచంలోని అన్నిరంగాలను ఆటోమేషన్ చుట్టేస్తోంది. అధిక వేతనాలు పొందేవారికి అనుకూలంగా, తక్కువ వేతనదారులకు కష్టాలను తెచ్చిపెడుతుందన్న అసోచామ్ నివేదిక ప్రభుత్వాలకు కనువిప్పుకావాలి. 2022 నాటికి 25-30 శాతం ఉద్యోగాలు కనుమరుగు అవుతాయి. ఫలితంగా దేశంలో నిరుద్యోగం మరింతగాపెరిగే అవకాశంఉంది.ఆటోమేషన్ వలన రాబోయే 10-15 సంవత్సరాలలో అనూహ్యమైన వృద్ధినమోదు అయినా ఈ స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరగకపోవడమే ఇందుకు కారణం. నిరుద్యోగం వలన ధనిక, పేద వర్గాల మధ్య అంతరం అధికమవుతుంది. మధ్యతరగతి వర్గం క్షీణించడం వలన ఆటోమేషన్ వస్తువులు, సేవలకు తగిన గిరాకీ ఉండదు. కాబట్టి ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

రుణమాఫీ పరిష్కారం కాదు

ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీలు రైతులకు రుణమాఫీ వాగ్దానాలు చేస్తున్నాయి. కొన్ని ప్రభుత్వాలు వేలకోట్ల విలువైన ప్రజాధనాన్ని వ్యయపరుస్తూ రుణమాఫీని అమలు చేస్తున్నాయి. అయితే తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న వ్యవసాయ రంగంలో సంక్షోభం నివారించేందుకు రుణమాఫీ కొంత ఉపశమనం తప్ప పూర్తి పరిష్కారం కానేకాదు. కేవలం కొద్ది మంది రైతులకుమాత్రమే ప్రయోజనం చేకూరడం రుణమాఫీతో ఉన్న పెద్ద సమస్య.ఆర్థికంగావెనుకబడినరాష్ట్రాలలో వ్యవస్థాగతంగా రుణాలు తీసుకునేవారు కొద్ది మంది మాత్రమే ఉండడంతో 10-15 శాతం రైతులు మాత్రమే వ్యవస్థాగత రుణాలు పొందడం లేనందున రుణమాఫీ కోసం వేల కోట్లు ఖర్చు చేయడం మంచిదికాదని ఇటీవల నీతి అయోగ్ కూడా అభిప్రాయపడింది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

మాతృభాషను మరవద్దు


ఉద్యోగం సాధించడానికి పదోన్నతులు పొందడానికి ఆంగ్లభాష దాదాపుగా అనివార్యం అయిపోయింది. అదేవిధంగా జీవనంలో కూడా మాతృభాష అనివార్యం కావాలి. ఇందుకోసం ర్యాంకులు, మార్కుల సాధనంలో బిజీగా ఉన్న యువత తమ ఆసక్తిని సినిమాలు, షికార్ల నుండి ఇతర లలితకళలపై తెలుగు భాష, తెలుగువారి జీవన విధానం,సంస్కృతి,సత్సంప్రదాయాల పట్ల విస్తరింపచేసే కృషి ప్రణాళికబద్ధంగా సాగాలి. దేశంలో ఇతర రాష్ట్రాలలోలేదా విదేశాలలో ఉన్నవారువారి పిల్లలు మాతృభాషకు దూరం కాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు.

-ఎన్.రాజేష్‌కుమార్, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ప్రపంచమే ఒక గురువు

జీవితం శాశ్వతం కాదని తెలుసుకోండి. కోట్ల సంవత్సరాలు గడిచిపోయాయి. మరిన్ని కోట్ల సంవత్సరాలు రానున్నాయి. అవి కూడా వెళ్లిపోతాయి. ఏది శాశ్వతంకాదు. ఇందులో మీ జీవితం ఏపాటిది? సముద్రంలో నీటిబొట్టు కన్నా చిన్నది. ఒకసారి మెలకువ తెచ్చుకుని ఆలోచించండి. నే నెవరిని? ఈ భూమిపై ఎందుకు ఉన్నాను? నా జీవితకాలం ఎన్నాళ్లు? వీటి వలన వాస్తవ పరిస్థితుల ఎరుక కలిగి, చిన్నచిన్న విషయాలకు ఆందోళన చెందటం మానేస్తారు. జీవితంలో ప్రతీ క్షణాన్నీ ఆనందించగలగు తారు. మీరు ఎందుకు జీవిస్తున్నారనే విషయం ఒకసారి తెరచి చూసుకున్నప్పుడు మీరు మరింత బాగా జీవించగలుగుతారు.



శ్రీశ్రీ రవిశంకర్

నూతన సంవత్సరంలో అందరూ కోరుకునేవి సుఖసంతోషాలు, ప్రశాంతత, సంపదలే. అయితే వాటిని ఎలా పొందాలో నిజంగా మనకు తెలుసా? నిజానికి ఇవన్నీ మనలోనే ఉన్నాయి. అవి మనలోనే ఉన్నాయని తెలుసుకోవటంతోనే వాటిని పొందటం ఆరంభమవుతుంది.

దైవానికి ఒక అవకాశం ఇవ్వండి: మీలోని భక్తి అనే పుష్పాన్ని పూర్తిగా వికసించనివ్వండి. దైవశక్తి పనిచేయడానికి ఒక అవకాశం ఇవ్వండి. భగవంతునిపై మీ ప్రేమ, విశ్వాసం, నమ్మకం పరిపూర్ణంగా ఉండేలా చూసుకోండి. అప్పుడు అన్నీ వాటంతట అవే జరిగిపోతాయి. 'నాకు భగవంతుని సహకారం, ఆశీర్వాదం ఉంది' అనే భావం మిమ్మల్ని ఎటువంటి ఓటమినుండైనా తప్పించగలదు. మీకు భగవంతుని ఆశీర్వాదం ఉన్నదని తెలుసుకున్నవాడు ఇక పరస్పర నిందలు, అసహనం అన్నీ మాయమైపోతాయి. అభద్రత అనేది తొలగిపోతుంది, మీరు కృతజ్ఞతగా, సంతృప్తిగా, ప్రశాంతంగా ఉండగలుగుతారు.

మీకోసం కొంత సమయం కేటాయించుకోండి: సమాచారాన్ని సేకరించుకోవటంలోనే మీరు కాలమంతా గడిపేస్తున్నారు. దానివల్ల అలసట, నిస్సత్తువ కలుగుతోంది. సృజనాత్మకత వికసించాలంటే కొద్ది క్షణాల మౌనం అవసరం. మౌనం గాయాల్ని మాన్పుతుంది. పునరుత్తేజాన్ని ఇస్తుంది. మానసిక దృఢత్వాన్ని, స్థిరత్వాన్ని ఇస్తుంది. రోజూ ఏదో ఒక సమయంలో, కొద్దినిముషాలపాటు కళ్లు మూసుకుని మీ మనసులో దూరిపోండి. ఈ ప్రపంచాన్ని ఫుట్‌బాల్ లాగా తన్నేసి ప్రశాంతంగా కూర్చోండి. మీకోసం కేటాయించుకున్న ఈ కొద్ది నిమిషాలు మీ జీవితానికి వన్నె తెస్తాయి.

జీవితం శాశ్వతం కాదని తెలుసుకోండి: కోట్ల సంవత్సరాలు గడిచిపోయాయి. మరిన్ని కోట్ల సంవత్సరాలు రానున్నాయి. అవి కూడా వెళ్లిపోతాయి. ఏది శాశ్వతంకాదు. ఇందులో మీ జీవితం ఏపాటిది? సముద్రంలో నీటిబొట్టు కన్నా చిన్నది. ఒకసారి మెలకువ తెచ్చుకుని ఆలోచించండి. నే నెవరిని? ఈ భూమిపై ఎందుకు ఉన్నాను? నా జీవితకాలం ఎన్నాళ్లు? వీటి వలన వాస్తవ పరిస్థితుల ఎరుక కలిగి, చిన్నచిన్న విషయాలకు ఆందోళన చెందటం మానేస్తారు. జీవితంలో ప్రతీ క్షణాన్నీ ఆనందించగలుగు తారు. మీరు ఎందుకు జీవిస్తున్నారనే విషయం ఒకసారి తెరచి చూసుకున్నప్పుడు మీరు మరింత బాగా జీవించగలుగుతారు.

దయతో కూడిన పనులు చేయండి: ప్రపంచాన్ని మరింత బాగా తీర్చిదిద్దాలనే సంకల్పం పెట్టుకోండి. ప్రత్యుపకారం ఆశించకుండా సహాయాలు చేయండి. ఇతరులకు చేసే సహాయం ఒక్కటే మీజీవితానికి సంతృప్తిని చేకూర్చగలదు. అందరూ నావారే అనే భావాన్ని అది కలిగిస్తుంది. మీ సహాయం ద్వారా ఇతరులకు కొంచెం ఉపశమనం కలిగినప్పుడు కృతజ్ఞతతో కూడిన వారి స్పందనలు మిమ్మల్ని తాకుతాయి. మీరు దయాగుణాన్ని చూపినప్పుడు మీలోని సహజమైన ప్రేమ, శాంతి బయటకు వ్యక్తమవుతాయి.

చిరునవ్వును పంచండి: ప్రతీరోజూ ఉదయాన్నే అద్దంలో ముఖం చూసుకుని, మీకు మీరే పెద్ద చిరునవ్వును కానుకగా ఇచ్చుకోండి. మీ చిరునవ్వును ఇతరులు లాక్కోకుండా జాగ్రత్తపడండి! సాధారణంగా మన కోపాన్ని అందరికీ ఉదారంగా ఇచ్చేస్తూ ఉంటాం. చిరునవ్వును మాత్రం అదేదో ఖరీదైన వస్తువు అన్నట్లుగా దాచుకుంటూ ఉంటాం. మీ చిరునవ్వును ఉదారంగా పంచండి. కోపాన్ని ఖరీదైన వస్తువులాగా చూడండి. నవ్వినప్పుడు ముఖంలోని కండరాలన్నీ విశ్రాంతిని పొందుతాయి. మెదడులోని నరాలు విశ్రాంతిని పొంది, మీరు ప్రశాంతంగా అవుతారు. మీ ఆత్మవిశ్వాసం, ధైర్యం, శక్తి అన్నీ పుంజుకుని, జీవితంలో ముందుకువెళ్లగలరు.

ధ్యానాన్ని మీ జీవితంలో భాగంగా చేసుకోండి: జీవితంలో పెట్టుకునే పెద్ద పెద్ద ఆశయాలు ఒత్తిడిని, అసహనాన్ని పెంచటం సహజం. దానిని పోగొట్టడానికి కొద్దినిముషాల పాటు ధ్యానం, సింహావలోకనం మంచి మార్గాలు. ధ్యానం మీకు లోతైన విశ్రాంతిని ఇస్తుంది. ఎంత గాఢంగా విశ్రాంతిని పొందితే, అంత చురుకుగా మీ పనులు చేయగలుగుతారు. ధ్యానమంటే ఏమిటి? ధ్యానంలో ఏం జరుగుతుంది? మనసులో అలజడలు సద్దుమణుగుతాయి. ఊగిసలాటలు లేకుండా ఈ క్షణంలోఉండగలుగుతుంది. పని చేసేముందు కలిగే జంకు ఉండదు. అదే సమయంలో ఆ పనిటప్ల అపేక్ష కూడా ఉండదు. మనసు తన స్వస్థానానికి చేరుకుంటుంది. అక్కడ శాంతి, ఆనందం మాత్రమే ఉంటాయి.

నిరంతర విద్యార్థిగా ఉండండి: మీరు ఎల్లప్పుడూ నేర్చుకుంటూనే ఉంటారని తెలుసుకోండి. ఏ ఒక్కరినీ తక్కువగా అంచనా వేయకుండి. జ్ఞానం అనేది మీకు ఏ మూలనుండైనా రావచ్చు. ప్రతి పరిస్థితి, ప్రతి వ్యక్తి మీకు నేర్పుతూనే ఉంటారు. ఈ ప్రపంచమే ఒక గురువు. నేర్చుకునే ధ్యాసలో ఉన్నప్పుడు మీరు ఎవరినీ తక్కువ అంచనా వేయరు. ఒదిగి ఉండటం మీ జీవితంలో భాగమైపోతుంది. మీకు ఈ నూతన సంవత్సరం ఆనందదాయకంగా, శాంతిదాయకంగా ఉండాలి. •

(రచయిత: ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు)

భారత తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే



గుమ్మడి లక్ష్మీనారాయణ

భారతదేశంలో భవిష్యత్తరాలకు అవరోధంగా ఏర్పడబోయే సామాజిక రుగ్మతలను ఆనాడే పసిగట్టిన శక్తివంతమైన చైతన్య మహిళ సావిత్రిబాయి పూలే అని చెప్పడం సమర్థనీయం. ఇల్లాలి చదువు ఇంటికే కాదు దేశానికి కూడా వెలుగే అని నినదించిన సావిత్రిబాయిపూలే ఆధునిక భారతదేశానికి జ్ఞానజ్యోతి. దేశంలో బాలికా పాఠశాలలు ప్రారంభించిన తొలి పంతులమ్మగా కీర్తించబడింది. 1831, జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయ్‌గావ్‌లో లక్ష్మీబాయి, ఖాండోజీనవ్ పాటిల్ దంపతులకు సావిత్రిబాయి జన్మించింది. ఆ కాలంలో ఆడవాళ్లకు చదువులు వద్దు అనే మూఢాచారంలో తల్లిదండ్రులు ఆమెకు తొమ్మిదేళ్లకే పెళ్లి చేసారు. పితృస్వామ్య పెత్తనాన్ని ఎదిరించాలంటే తను చదువుకోవాలని భర్త మహాత్మాజ్యోతిరావు పూలే సహకారంతో పదేళ్ల నుంచే పాఠశాలకు వెళ్లింది. సావిత్రిబాయి తొలి గురువు జ్యోతిరావుపూలేనే. ఆయన స్కాటిష్‌మిషన్ స్కూల్‌లో ఆంగ్ల విద్యనభ్యసించాడు. రైట్స్ ఆఫ్ మ్యాన్ వంటి పుస్తకాలు చదివిన జ్ఞానంతో నిమ్నకులాలకు, స్త్రీలకు బాసటగా నిలవాలని సంకల్పించాడు. తనే స్వయంగా దగ్గరుండి సావిత్రికి చదువు నేర్పించాడు. 15ఏళ్ల వయసులోనే ఆమెకు ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించాడు. ఆంగ్ల విద్యతో సావిత్రి సరికొత్త భావజాలాన్ని అందిపుచ్చుకుంది. సమాజంలో అణగారిన వర్గాలు, దళిత ఆదివాసీలు, స్త్రీలు అణచివేయబడుతున్న నేపథ్యాన్ని అవగతం చేసుకుంది. బ్రాహ్మణవాద కులతత్వం, పురుషాధిక్యతలపై సమరం సాగించాలని నిశ్చయించింది. ఇత్యాది సామాజిక రుగ్మతలను రూపుమాపాలంటే అందుకు బాలికా విద్యే ఆయుధమని భావించింది. ఆడపిల్లల కోసం ఈ దేశంలో మొదటి పాఠశాల (1848)ను స్థాపించింది.

పూణెలోని ఒక ఇంటిలో నడిపిన ఆ పాఠశాలలో మొదట



నేడు సావిత్రిబాయి పూలే జయంతి

చేరింది 9 మంది విద్యార్థునులే. ఒడిదొడుకులతో నడిచిన ఆ పాఠశాలలో విద్యార్థునులపై సావిత్రి బోధన దృఢమైన ప్రభావాన్ని చూపింది. ముక్తాబాయి అనే దళిత బాలిక 'ధ్యానోదయ్' పత్రికలో బ్రాహ్మణవాద సంస్కృతి పెత్తనాన్ని నిరసిస్తూ వ్యాసం రాసింది. ఆమె సుమారు 18 పాఠశాలలు ప్రారంభించింది. జ్యోతిరావు దంపతులపై అగ్రవర్ణాల వారి ఒత్తిడి పెరగడంతో 1849లో ఇంటి నుండి వెళ్లిపోయారు. తన భర్తతో కలిసి సాంఘిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ మానవ హక్కుల గురించి, సామాజిక సమస్యలపై స్త్రీలను చైతన్యపరిచేందుకు 'మహిళా సేవా మండలి'ని స్థాపించిన సావిత్రిబాయి మహిళా చైతన్య పతాక. వితంతువులు, అనాథల కోసం శరణాలయం, కర్షక కార్మికుల కోసం రాత్రిబడి నడిపించింది. మానభంగాలకు గురైన స్త్రీలకు భద్రత కల్పించేందుకు బాల్‌హత్య ప్రతిబంధక్ గృహాన్ని ప్రారంభించింది. జ్యోతిరావుపూలే స్థాపించిన 'సత్యశోధక్ సమాజ్'లో ఆమె మహిళా విభాగ్ బాధ్యతలు తీసుకుంది.సావిత్రిబాయి చక్కటి రచయిత్రి. కావ్యపూల్ అనే కవితా సంపుటితోపాటు జ్యోతిరావు పూలే జీవితాన్ని 'పావన్ కాశీ-సుబోధ్ రత్నాకర్' అనే కవిత్వంగా సంకలనం చేసింది. పండుగలు, ఇతర ఉత్సవాలలో అవసరానికి మించి ఖర్చు చేసి, అప్పులపాలైన వారిని విమర్శిస్తూ 'కర్జ్' కులాంతర వివాహాలను సమర్థిస్తూ కూడా కొన్ని వ్యాసాలు రాశారు. ఆమె తొలిసారి 1873లో పురోహితుడు లేని పెళ్లి జరిపించింది. వితంతువులకు శిరోముండనం చేసే దురాచారాన్ని రూపుమాపింది. సావిత్రి, జ్యోతిరావుదంపతులు- పిల్లలు లేరని చింతించకుండా ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన పిల్లవాడు యశ్వంతరావును దత్తత తీసుకున్నారు. పూణెలో అంటువ్యాధులు సంభవించడంతో ఆమె ప్లేగు వ్యాధితో 1897, మార్చి10న కన్నుమూసింది. సావిత్రిబాయి పూలే చేసిన సామాజిక సేవలు భవిష్యత్తరాలకు ఆదర్శనీయం. అందువలన సావిత్రిబాయి ఫూలే జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తే బాగుంటుంది. •

జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ వ్యూహాత్మక అడుగులు



సురేష్ కాలేరు

రాబోయే పార్లమెంట్ కాంగ్రెసేతర, బిజెపియేతర పక్షాన్ని అధికారంలోకి తీసుకురావడానికి తెలంగాణా ముఖ్యమంత్రి కెసిఆర్ ఫెడరల్ యాత్ర చేపట్టడంవర్తమాన రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. 17సీట్లు కలిగిన తెలంగాణా రాష్ట్రం జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడం సాధ్యమవుతుందా? కెసిఆర్ వ్యూహమేమిటి కాంగ్రెస్ బిజెపిలకు ప్రత్యామ్నాయం సాధించడంలో ఆయన సఫలీకృతులవుతారా? ఏమి జరగబోతుంది అన్నది కొన్ని నెలల్లో తెలిసిపోతుంది. జాతీయ స్థాయిలో టిఆర్ఎస్ పార్టీ తన పాత్రను క్రియాశీలకంగా పోషించాలని, రాణించాలని ఆయన చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కావడానికి ఆయన వ్యూహాత్మకంగా కదులుతున్నారు. కెసిఆర్ తెలంగాణాకే పరిమితమైన రాజకీయ నాయకుడు కాదు. దేశ రాజకీయాలను, వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులను దేశంలో వివిధ పార్టీల స్థితిగతులను చక్కగా అంచనా వేయగలిగిన నాయకుడు కెసిఆర్. ఇటీవల దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా తెలంగాణా ఎన్నికల ఫలితంపైనే జాతీయ స్థాయి మీడియా ఎక్కువ దృష్టి సారించింది. అనుమానాలన్నింటిని పటాపంచలు చేస్తూ కెసిఆర్ సాధించిన ఘనవిజయం రాజకీయ విశ్లేషకుల్ని పండితుల్నేకాదు, టిఆర్ఎస్ క్యాడర్‌ను కూడా సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. తెలంగాణా ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎనిమిదిసార్లు శాసనసభకు అయిదుసార్లు లోక్‌సభకు ఎన్నికై రికార్డు సృష్టించారు. కెసిఆర్‌కు మాత్రమే ఈ విజయాలు ఎలా సాధ్యమవుతున్నాయి. అంటే ఆయన పట్టుదల విశ్వసనీయత ఏదైనా సాధిస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకుపోవడమే ప్రధానకారణం. అనేక అవమానాలు, సందేహాల మధ్య గుప్పెడు మందితో 2001 ఏప్రిల్ 27న ప్రారంభమైన గులాబీపార్టీ నేడుతెలంగాణాలో అతిపెద్ద పార్టీగా మరోసారి అధికారం దక్కించుకోవడం ఆశ్చర్యమే! ఉద్యమపార్టీగా ప్రస్తానం ప్రారంభించి ఉప ప్రాంతీయ పార్టీగా తెలంగాణాలో కొన్ని జిల్లాలు, కొన్ని ప్రాంతాలకే పరిమితం అన్న విమర్శలు ఎదుర్కొన్న పార్టీ నేడు ముందస్తు అడుగులు వేస్తూ జాతీయ ప్రధాన పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేయడం అద్భుతమే! 2001లో అప్పటి డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమ సంస్థను రాజకీయ పార్టీగా ప్రకటించిన నాటి నుంచి నేటి వరకు పార్టీలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, ఎన్ని పరిణామాలు సంభవించినా మొత్తంగా టిఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ చేయించాలనే కుట్రలు జరిగినా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా అంచెలంచెలుగా ఎదుగుతూ అప్రతిహతంగా కొనసాగడం అభినందించాల్సిందే! గతం పునాదులపై వర్తమానాన్ని బేరీజు వేసుకుంటూ భవిష్యత్ గురించి ఆలోచించే వాడే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తాడు అలాంటి కోవకు చెందినవాడే కెసిఆర్. తెలంగాణా రాష్ట్రం ఏర్పడాలనే ఆకాంక్ష ఇక్కడి ప్రజల్లో ఎంతగా ఉందో పసిగట్టి నివురుగప్పిన నిప్పులా ఉన్న పరిస్థితిని అంచనావేసి జాతీయ పార్టీల పరిస్థితులు స్థానికంగా చంద్రబాబు స్థితిని గమనించి తెలంగాణా జెండా ఎత్తుకున్నారు. 2001లో పార్టీ స్థాపించడానికి ముందు కవులు, కళాకారులు మేధావులు వివిధ రంగ నిపుణులతో ఆయన వందల గంటల కొద్ది జరిపిన



చర్చలు పార్టీ స్థాపించడమే కాదు, దానిని ఏ రకంగా నిర్మాణం చేసుకోవాలి, నిలబెట్టుకోవాలి కొనసాగించాలనే ముందస్తు వ్యూహాన్ని రచించుకొని పార్టీ ఏర్పాటు ప్రకటన చేశారు. త్యాగాల పునాదుల మీదుగానే తెలంగాణాను సాధిస్తామని ప్రకటించి, డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసనసభ్యత్వానికి ఆనాడు చేసిన రాజీనామా ఆయనలో నిబద్ధతను చాటింది. ఎన్నికలు-రాజకీయాలు-ఉప ఎన్నికలు- ఎన్నికల మధ్య పొత్తులు ఎత్తులతో తెలంగాణా అంశాల్ని జాతీయ రాజకీయ స్రవంతిలో ప్రధానంగా ఉండే విధంగా స్థానికంగా పార్టీ ఎదిగేలా ప్రయత్నిస్తూ బలం పెంచుకుంటూ ముందుకెళ్లారు. కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఉన్న పార్టీ కేంద్ర ప్రభుత్వంలో చలనం తీసుకువచ్చి రాష్ట్రాన్ని సాధించడం, సాధించుకున్న రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తులేకుండా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఒక సంచలనమే! అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీరు తాగించడం, రాజకీయ కోణంలో ఆలోచించడం కెసిఆర్ రాజకీయ చతురతను తెలియచేస్తుంది. సంక్షేమ పథకాల పేరిట సబ్బండ జాతులకు దగ్గరయ్యే ప్రయత్నంలో సఫలీకృతులయ్యారు. ముందస్తు వ్యూహంతో పక్కా ప్రణాళికతో ఎన్నికల్లో మరోసారి అధికారం సాధించి తన సత్తాను చాటారు. రాజకీయ పార్టీ ఎలాగైనా విజయం సాధించాలనుకొంటుంది. దానికోసం ఎన్ని ఎత్తుగడలైనా వేస్తుంది. తన బలాన్ని బలగాన్ని ప్రదర్శించడమే కాకుండా ఎదుటి వారి లోపాల్ని పసిగట్టి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కెసిఆర్ ప్రజలకు చేరవయ్యే విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 2014 తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తూ వచ్చారు. పార్టీని పెంచాలి విస్తరించాలనే ఆలోచనతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఆయన సాధించిన విజయాల నుండి రాజకీయ పార్టీలు చూసి నేర్చుకోవాలి. ప్రతిపక్ష పార్టీలు కూటమి కట్టినా క్షేత్రస్థాయిలో వ్యతిరేకత ఉందని ఎంతో ప్రచారం చేసినా ఆయన పార్టీ సాధించిన సీట్లు ఓట్లలో సగం కూడా సాధించలేకపోయారు. పట్టుపట్టరాదు. పడితే విడువరాదు. అన్న నైజం కెసిఆర్‌ది. తెలంగాణాలో తిరుగులేని నేతగా ఎదిగిన కెసిఆర్ చెబితే ఏదైనా చేస్తారు. సాధించి చూపెడతారనే నమ్మకం ప్రజల్లో బలంగా నాటుకొంది. కెసిఆర్ పట్ల ప్రజలకున్న విశ్వసనీయత నిదర్శనమే ఈ ఫలితాలు. అతి కొద్ది మందితో ప్రారంభమై అప్రతిహతంగా అతిపెద్ద పార్టీగా అవతరించడం ఏకకాలంలో రాష్ట్ర రాజకీయాల్లో జాతీయ రాజకీయాల్లో కెసిఆర్ వేస్తున్న ముద్ర చెరగనిది. విమర్శకులు సైతం మెచ్చుకునే నాయకుడు కె.సి.ఆర్. తెలంగాణాలో తన పార్టీకి సుస్థిరతను సాధించడం తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రస్థాయిలోనే కాదు జాతీయ స్థాయిలో అధికారంలోకి రాకుండా నిలువరించడం ఆయన ప్రధాన వ్యూహంగా తోస్తుంది. రాజకీయ నాయకుడు తన అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే గతం, వర్తమాన పరిస్థితులే కాదు భవిష్యత్ పరిణామాన్ని పసిగట్టి అందుకు అనుగుణంగా వ్యూహాల్ని రచించాలి. ఆ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి కాబట్టే వరస విజయాలు కెసిఆర్ సొంతమవుతున్నాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెరాస ఎన్ని సీట్లు సాధిస్తుందో ఇప్పుడే చెప్పలేం కానీ రాబోయే జాతీయ ప్రభుత్వంలో కెసిఆర్ మాత్రం కీలక పాత్ర పోషిస్తారని చెప్పవచ్చు. •

(రచయిత: రాష్ట్ర సహాధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం)

19వ పాశురం



కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ఱ పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా! వాయ్
తిరవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్ఱు తగవేలో రెమ్బావాయ్॥

తిరుప్పావై

పంతొమ్మిదవ పాట
నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన
ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప
కలుగచేయుమమ్మ!

భావం: ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్లు గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది. ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు.

ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడబాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు

ఫలం: పరమాత్మతత్వం. ❒

గర్భిణుల ఆహార నియమాలు



గర్భిణులు తాము తీసుకునే ఆహారంలో ఖచ్చితంగా ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలి. ఆకుకూరల్లో ఎక్కువగా పోషకాలు ఉంటాయి కనుక గర్భిణీలకు ఇవి ఎంతో మేలు చేస్తాయి. గోధుమ రొట్టెలు లేదా సగ్గుబియ్యంతో చేసిన రొట్టెలు రోజువారీ ఆహారంలో భాగంగా ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల తొందరగా జీర్ణం కావడంతో పాటు మంచి శక్తి కూడా లభిస్తుంది. మైదాతో తయారుచేసిన ఆహారపదార్థాలు తక్కువగా ఉండేలా చూసుకోండి. మైదాతో చేసిన ఆహారపదార్థాలను వీలయినంతవరకు తినకుండా ఉంటేనే మంచిది.

పండ్లు తప్పనిసరి... గర్భిణీలు ఎక్కువగా తీసుకోవలసినవి పళ్లు. అన్ని రకాల పళ్లను ఆహారంగా తీసుకోవడం అవసరం. చీనీపండ్లు, ద్రాక్ష, అరటిపండ్లు, ఆపిల్స్ వంటివి ప్రతిరోజూ ఆహారంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. వీటితో పాటు పప్పుదినుసులు, బీన్స్, పాలు, పెరుగు వంటి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఎండుద్రాక్ష, అక్రోట్, బాదంపప్పు వంటివి తీసుకోవడం చేయాలి. వీటిద్వారా శరీరానికి కావలసిన ఖనిజపదార్థాలు విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి.

కాఫీకి టాటా చెప్పండి... ఈరోజుల్లో కాఫీ, టీల వినియోగం ఎక్కువగా ఉంది. అయితే అటువంటివి తాగే అలవాటుంటే వాటిని వెంటనే మానేయాలి. శీతల పానీయాలను తగ్గించుకోవాలి.



కేలరీలు పెరగాలి

మహిళలు చాలామంది ఆహారం తీసుకోవడానికి పెద్దగా ఆసక్తి చూపరు. కానీ గర్భిణీలు మాత్రం కేలరీలు అధికంగా తీసుకోవలసిన అవసరం ఉంటుంది. సాధారణ మహిళలు రోజుకు 2100 కేలరీలు తీసుకుంటారు. అదే గర్భిణీలు అయితే కనీసం 2500 కేలరీల వరకు తీసుకోవాలి. శిశువుకు పాలిచ్చే మహిళ అయితే మరింతగా అంటే సుమారు 3000 కేలరీల వరకు అవసరం అవుతుంది. వీటిలో 10శాతం వరకు ప్రొటీన్లు, నూనె, నెయ్యి, వెన్న వంటి పదార్థాల నుండి పొంద వచ్చు. మిగిలిన వాటిని కార్బోహైడ్రేట్ల ద్వారా పొందాలి. గర్భంతో ఉన్న సమయంలో బరువు పెరుగుతున్నామని చాలామంది మహిళలు ఆందోళన చెందు తుంటారు. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే గర్భంతో ఉన్న సమయంలో బరువు పెరగడం సాధారణ విషయమే. బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవలసిందే. దీనివల్ల కొంత బరువు పెరిగినప్పటికీ ఎలాంటి నష్టం ఉండదు. మహిళలు శిశువుకు జన్మనిచ్చిన తర్వాత తగిన వ్యాయామం, ఆహార నియమాలు పాటిస్తే శరీర బరువు సాధారణ స్థాయికి వస్తుంది. అన్ని రకాల ఆహారపదార్థాలు తీసుకుంటూనే సరైన రీతిలో వ్యాయా మం చేయడం ద్వారా తిరిగి సాధారణ స్థితికి రావడానికి అవకాశం ఉంటుంది. ❒

గర్భవతులు అయ్యారంటే మరో జీవికి ప్రాణం పోస్తున్నట్లే. గర్భం దాల్చిన స్త్రీలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మార్పులతో పాటు ఆహారనియమాల్లోనూ మార్పులు పాటించాల్సి వస్తుంది. కడుపులో ఎదుగుతున్న బిడ్డకు పోషకాహారం అందాలంటే గర్భిణీలు మంచి విటమిన్లు ఉన్న ఆహారం తీసుకోవాలి. అప్పుడే బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఆ సమయంలో స్త్రీలు ప్రత్యేకంగా పాటించాల్సిన కొన్ని నియమాలను వైద్యులు వివరిస్తున్నారు. అవేమిటో తెలుసుకుందాం.



కౌన్సెలింగ్‌తోనే మార్పు

వ్యథ




భర్త వదిలేసిన నాకు ఆయన తాళి కట్టారు. భార్యగా స్వీకరించి బ్రతుకునిచ్చారు. నా బిడ్డకు మారు తండ్రి అయ్యారు. మూడు రాత్రులు గడవక ముందే అనుమానించడం ప్రారంభించారు. ప్రతీ నిత్యం ఫోన్ కాల్ డేటా పరిశీలించడం, లేనిపోని ఆరాలు తీయడం అలవాటుగా మార్చుకున్నారు. తోడుగా దొరికాడన్న సంతోషం కన్నా వేధింపుల వల్ల కలిగే బాధ ఎక్కువగా వుంది. ఆయనను మార్చడం ఎలాగో తెలియక బాధపడుతున్నాను. మళ్లీ తల్లి కాబోతున్న నాకు మంచి మార్గోపదేశం కావాలి. నా వయస్సు 30 సంవత్సరాలు. ఒక ప్రైవేటు షాపులో పని చేస్తున్నాను. మా తల్లితండ్రులకు నేను ఒక్కతే సంతానం. అమ్మా, నాన్న కూడా చిన్న చిన్న పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. నేను ఇంటర్ పాసయ్యాను. 10 సంవత్సరాల క్రితం ఒక అబ్బాయితో పెళ్ళయింది. అతను కూడా ఇంటర్ వరకు ,చదివి ఒక ప్రైవేటు సంస్థలో పని చేసేవారు. ఇద్దరం కలిసి ఏడాది పాటు కాపురం చేశాం. ఒక పాప కూడా పుట్టింది. మా దాంపత్యం బాగానే ఉంది. అయితే ఆయన మరొక వివాహిత మోజులో పడి, ఓ రోజు ఆమెతో కలిసి ఊరొదిలి వెళ్లిపోయారు. నేను, ఆమె భర్త కలిసి పోలీసు రిపోర్టు ఇచ్చినా ఫలితం లేకపోయింది. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకి తెలియలేదు. ఇదిలా ఉండగా చిన్నప్పటి నుండి మాకు పరిచయం ఉన్న వ్యక్తి నన్ను పెళ్లి చేసుకుంటానని ప్రతిపాదన చేశారు. నాలుగో తరగతి చదువుతున్న కూతురున్న, నేను మళ్లీ పెళ్లి చేసుకోలేనని చెప్పాను. అయితే నా జీవితం అంతా తనకు తెలుసునని, నా బిడ్డని తన కూతురిలా చూసుకుంటానని చెప్పారు. అతనే మా ఇంటికి వచ్చి మా అమ్మా, నాన్నలతో మాట్లాడారు. అన్నీ తెలిసి ఆదరించే వ్యక్తి దొరికినప్పుడే పెళ్లి చేసుకోడం మంచిదని అమ్మా, నాన్న చెప్పారు. నా స్నేహితులు కూడా పెళ్లి చేసుకోమ్మని సూచించారు. అందరి సలహాలు, అవసరతలు గుర్తించి అతనితో పెళ్లికి సమ్మతించాను. అతను ఒక వ్యాపారి వద్ద కారు డ్రైవరుగా పని చేస్తున్నారు. నెలకు పది వేల జీతం వస్తుంది. నేను కూడా నెలకు పదివేలు సంపాదిస్తున్నాను. ఇద్దరి సంపాదనతో సుఖంగా జీవితం సాగించవచ్చని అభిప్రాయపడ్డాను. ఇద్దరం కలిసి అప్పులు చేసి బంధువులు, స్నేహితుల సమక్షంలో పెళ్లి చేసుకున్నాం. అతనికి ఒక ఇల్లు ఉంది. చిన్నతనంలోనే ఆయన తల్లితండ్రులు చనిపోయారు. పెళ్లయిన తరువాత అతని ఇంటికి వెళ్లిపోయాను. శోభనం రాత్రి నుంచే నా వ్యక్తిగత వివరాలు అడగడం ప్రారంభిచారు. భర్త వెళ్లిపోయిన తరువాత ఇన్నాళ్ళు ఒంటరిగా ఎలా ఉండగలిగావని ప్రశ్నించారు. నా కూతురు కోసం బ్రతుకుతున్నానని, ఎలాంటి తప్పుడు ఆలోచనలు, తప్పుడు పనులు చేయలేదని చెప్పాను. ఆపూటకు సంతృప్తి చెందారు. దాంతో రోజు రాత్రి నా ఫోన్ అడిగి తీసుకున్నారు. అందులోని కాల్ డేటా, కాంటాక్ట్ నంబర్లు, వాట్సాప్ గ్రూపులు పరిశీలించి సిబిఐ అధికారిలా ఆరాలు తీశారు. అందులోని మగ వారికి నాకు గల సంబంధాలను గూర్చి ప్రశ్నించారు. అన్నిటికి ఓపికగా సమాధానం చెప్పాను. అప్పటికి సంతృప్తి చెందారు. మళ్లీ మరుసటి రోజు నుంచి ఏదో విధంగా అనుమానించి, ప్రశ్నించేవారు. ప్రేమ ఉన్న చోట అనుమానం ఉంటుందని సరిపెట్టుకుని సంసారం సాగించాను. పెళ్లయి ఆరు నెలలు పూర్తయ్యాయి. ఇప్పుడు నేను మూడు నెలల గర్భవతిని. ఇటీవలే నా గర్భం తన వల్లే వచ్చిందా, లేదా వేరె ఎవరివల్లైనా వచ్చిందా అన్న అనుమానం తలెత్తినట్టుంది. ఆ కోణంలో పరోక్షంగా మాట్లాడటం ప్రారంభించారు. నెల రోజుల నుండి నిద్రపోవడం లేదు, తిండి కూడా బాగా తగ్గించేశారు. రెండు మూడు కిలోల బరువు తగ్గిపోయారు. ఏదో పోగొట్టుకున్న బాధలో పరధ్యానంగా ఉంటున్నారు. ఈ దశలో నా నిజాయితీని నిరూపించుకుని ఆయనను మార్చుకునే మార్గం చెప్పండి.

- కవిత, తెనాలి

అమ్మా, మీ వారు అనుమనపు రుగ్మతతో బాధపడుతున్నారు. దీనినే 'ప్యారనోయిమా' అంటారు. మన సమాజంలో కనీసం ఒక శాతం మందిలో ఈ అనుమానపు సమస్య ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. కొందరిలో కేవలం అనుమానం మాత్రమే ఉంటుంది. మరికొందరిలో స్కిజోఫ్రెనియా రుగ్మత అనుమానానికి దారితీస్తుంది. కొంతమందిలో అనుమానంతో పాటు సైకోసిస్ కలిసి వుంటుంది. దానినే ప్యారానాయిడ్ సైకోసిస్ అంటారు. ఇలాంటి వారు తీవ్రంగా వేధిస్తుంటారు. స్కిజోఫెనియా వల్ల తలెత్తే అనుమానం భ్రమలు, భ్రాంతుల రూపంలో వుంటుంది. దీనివల్ల లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు భ్రమిస్తుంటారు. వీరు భార్యను ఇంట్లో పెట్టి తాళం వేసి బయటకు వెళుతుంటారు. తిరిగి ఇంటికి వచ్చి, ఎవరో ఇంటికి వచ్చినట్టు ఇల్లంతా వెతికి ఆరాలు తీస్తుంటారు. ఇది మగవారికే పరిమితం కాదు. మహిళ్లల్లోనూ ఇలాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. బయటికి వెళ్లిన భర్త ఎవరితోనో తిరిగి వచ్చినట్టు భ్రమించి బాధపడుతుంటారు. ఇంటికి వచ్చిన భర్త బట్టలు పరిశీలిస్తుంటారు. కొ ందరైతే పిల్లలనే సొంత సిఐడిల్లాగా పెట్టుకుని ఆరలు తీస్తుంటారు. అయితే మీ వారిలో ఇప్పటికి ఇలాంటి విపరీత ధోరణి తలెత్తలేదని తెలుస్తుంది. మీ వారు మెతక స్వభావం వల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడికి లేదా డిప్రెషన్‌కు గురైనట్టు స్పష్టమవుతున్నది. కాబట్టి వెంటనే ఇద్దరు కలిసి సైకాలజిస్టు దగ్గర కౌన్సిలింగ్ తీసుకోండి. ఆయనలో అనుమానం తలెత్తకుండా జాగ్రత్తపడండి. సెల్‌ఫోన్‌లో వాట్సప్ గ్రూపులు, తదితర వాటిని తొలగించి వేయండి. అతని పట్ల మరింత ప్రేమ, అనురాగం చూపడానికి ప్రయత్నించండి. వీలైతే అతనికి యోగా, ధ్యానం అలవర్చండి. సైకాలజిస్టు సైకోథెరపి ద్వారా మీ వారిలో అనుమనపు లక్షణాలను తొలగించడానికి ప్రయత్నిస్తారు. ఒకవేళ కౌన్సెలింగ్ ద్వారా ఆయనలో మార్పు రాకుంటే సైక్రియా ట్రిస్టును కలిసి చికిత్స చేయించండి. మానసిక రుగ్మతలో కొన్నిసార్లు దీర్ఘకాలిక చికిత్స తీసుకోవాల్సి వుంటుంది. కాబట్టి నిరాశ చెందకుండా కౌన్సి లింగ్, చికిత్స చేయిస్తే అతనిలో తప్పకుండ మార్పు వస్తుంది. ❒



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు



మాయిశ్చరైజ్ తప్పనిసరి

ప్రతిరోజూ శరీరం మొత్తాన్ని జెల్ లేదా ఆయిల్‌తో తప్పనిసరిగా మాయిశ్చరైజ్ చేసుకోవాలి. ముఖ్యంగా పొడిచర్మం కలవారు ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ కనబరచకూడదు. డిటర్జంట్‌లు, ఎక్కువ గాఢత కల్గిన సబ్బులు వాడకుండా వీలైనంత వరకు సహజసిద్ధమైన వనరులతో తయారైనవి వాడితే మంచిది. అలాగే రాత్రి నిద్రపోయే ముందుకూడా క్రమం తప్పకుండా నైట్‌క్రీమ్‌తో ముఖం, శరీరం మొత్తం మాయిశ్చరైజ్ చేసుకోవాలి. కళ్ల చుట్టూ ఉండే చర్మాన్ని కూడా వదిలిపెట్టకూడదు. ఈ క్రమంలో చేతులు, పాదాల కోసం ప్రత్యేకమైన హ్యాండ్స్, నెయిల్ క్రీమ్‌ను వాడవచ్చు.

ఎక్కువసేపు స్నానం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా వేడినీళ్ల స్నానమైతే మరింత కచ్చితంగా ఈ నియమం పాటించాలి. అలా షవర్ల కింద సమయం గడిపే సరదాకు కాస్త దూరం కావాలి. లేదంటే చర్మం మరింత పొడిబారిపోతుంది. స్నానం చేసే నీటిలో ఐదు చుక్కలు లావెండర్ ఆయిల్‌ను కలుపుకుంటే చాలా వరకు చర్మం పొడిబారకుండా చూస్తుంది.

ముఖానికి అయితే..

పసుపు, బాదం పేస్ట్, పాలమీగడతో తయారైన ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖచర్మం చక్కని మెరుపును సంతరించుకుని ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే బొప్పాయిపండు గుజ్జును ముఖం, చేతులు, పాదాలకు రాస్తే చర్మ సంరక్షణకు మంచిది. కళ్ల కింద చర్మాన్ని రోజూ కొబ్బరినూనెతో రెండునిమిషాల పాటు మసాజ్ చేస్తే కళ్లకింద నలుపు మటుమాయమవుతుంది. అంతేకాకుండా పెసరపిండి, పాలు, నిమ్మరసం, శనగపిండి, రోజ్‌వాటర్ తదితరాలతో క్రమం తప్పకుండా ప్యాక్‌లు పెట్టుకుంటే ముఖం తేటుగా, కోమలంగా ఉంటుంది. వారానికి ఒకసారి శరీరాన్ని బ్రష్‌తో బాగా రుద్దుకుని స్నానం చేయాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోయి, చర్మం తాజాగా ఉంటుంది.

పెదాలకుబి పగిలిపోవడం, పొరలుగా ఏర్పడటం వంటి సమస్యలు పెదాలకు రాకుండా ఉండేందుకు నిద్రపోయే ముందు లిప్‌క్రీమ్‌తో మసాజ్ చేసుకోవాలి. లిప్‌స్టిక్ వేసుకున్న తరువాత వేజలిన్ రాసినా పెదాల చర్మాన్ని అది సంరక్షిస్తుంది. పెదాలు పగిలి నల్లగా ఉంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పెదాలపై మసాజ్ చేస్తుంటే క్రమేణా పగుళ్ల తగ్గి గులాబీలాగా మారతాయి. పెదాలు నల్లగా ఉంటే పడుకోబోయే ముందు కొత్తిమీరను పేస్ట్‌గా చేసి పెదాలపై మసాజ్ చేస్తే నలుపుదనం పోతుంది.

సన్‌స్క్రీన్ లోషన్

బయటకు వెళ్లడానికి అరగంట ముందే సన్‌స్క్రీన్ లోషన్ రాసుకుంటే రోజంతా సూర్యుని ప్రతాపం నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చు.

చేతుల అందానికి

ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండు చుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దనా చేసుకుంటే నలుపుపోయి నున్నగా మారడమే కాకుండా మృదువుగా కూడా తయారవుతాయి.

శిరోజాలకు సంబంధించి అత్యధిక సమస్యలు తెచ్చిపెట్టే సమయం కూడా ఇదే. ఎక్కువగా కనిపించే సమస్య జుట్టు పొడిగా, నిర్జీవంగా ఉండటం, చిట్లిపోవటం. వీటినుంచి బయటపడటానికి ముందుగా బాగా వేడిగా ఉన్న నీళ్ల స్నానానికి వాడకూ దదు. హెయిర్ డీప్ కండిష నింగ్ ట్రీట్ మెంట్ కూడా మంచి ఫలితాన్నిస్తుంది. ఎగ్‌ప్యాక్, హాట్ టవల్ ట్రీట్‌మెంట్‌లను ఉపయోగించుకోవచ్చు. గోరువెచ్చని నీళ్లతో స్నానం చేసినా ముగింపు మాత్రం చల్లటి నీళ్లతో చేస్తే జుట్టుకే కాదు, ఆరోగ్యానికీ ఎంతో మంచిది. రోజు విడిచి రోజు స్నానం చేసేటపుడు పాదాలను ప్రత్యేకంగా శుభ్రపరచుకునే అలవాటు చేసుకోవాలి. సాధారణంగా పాదాల వరకు వచ్చేసరికి అంత శ్రద్ధ చూపకపోవడమే వాటి అనారోగ్యానికి కారణం అని చర్మసంరక్షణ నిపుణులు అంటున్నారు.

ఈ కాలంలో చర్మం గిడసబారినట్టుగా జుట్టు కూడా బాగా పొడిబారుతుంది.

దీనికోసం రోజూ మాడుకు ఆయిల్‌తో మర్దన చేయడం వల్ల శిరోజాలు చక్కగా పెరగడం, శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడటం జరుగుతుంది. ఈవిధంగా మసాజ్ చేయడం వల్ల మెదడులో రక్తప్రసరణ మెరుగై తద్వారా చర్మం కూడా మృదువుగా తయారవుతుందని, కొబ్బరినూనె కొంచెం వెచ్చచేసి మర్దనా చేయడం వల్ల మరింత ఫలితాలుంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. శిరోజాలను ఈవిధంగా సంరక్షణ చేయడంతో పాటు చాలినంతగా నీరు త్రాగడం, తాజాపళ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల చక్కని తలకట్టు మీ సొంతమవుతుంది. ❒



కానుక

▮ పట్టు చీర మీద నూనె మరకలు పడిన చోట ఒక చుక్క పెట్రోలును రాయండి. మరకపోతుంది.

▮ వస్త్రాలపై వున్న పాతచెమట మరకలను తొలగించాలంటే వెనిగర్(వైటు)తో మరకను బాగా రుద్ది నీటిలో ముంచి ఆరవేయండి.


▮ బట్టలపై పడిన కిల్లీ మరకలు పోవాలంటే పెరుగుతో మరకలను బాగా రుద్ది శుభ్రంగా సబ్బుతో ఉతకండి. దుస్తులమీద పడిన సిరామరకలు పోవాలంటే ఆ మరకలమీద కొద్దిగా టూత్ పేస్టు రాసి ఆరిన తర్వాత సబ్బునీళ్లతో కడగండి. ❒

ముత్యాల ముగ్గులు



చూడూరు తన్మయి
ఎ.ఎస్.రావ్‌నగర్,
హైదరాబాద్

12 చుక్కల
6 వరుసలు
6 వరకు
సరిచుక్కలు



నీలారపు శ్రీదేవి,
హన్మకొండ,
వరంగల్
అర్బన్

9 చుక్కలు
సందుచుక్క
5 వచ్చేవరకు



సమ్మర్ నుంచి...





మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం సైరా సినిమాలో బిజీగా ఉన్నారు.. ఆగస్టు రిలీజ్‌గా ఈసినిమాను ప్లాన్ చేస్తున్నారు.. తర్వాత ఏంటి..సైరా తర్వాత మెగాస్టార్ ప్రాజెక్టు ఏంటి.. వినయ విధేయ రామ ఆడియో వేడుక జరిగే వరకు అందరికీ కొరటాల శివతో సినిమా అనే తెలుసు.. కానీ ఆ ఆడియోలో త్రివిక్రమ్‌తో సినిమా ఉంటుందని చెప్పేసరికి ..కొరటాల శివతో సహా అందరూ షాకయ్యారు. సినిమా ఆగిపోయినట్టే అని భావించారు.. అయితే ఈ ప్రాజెక్టు ఆగిపోలేదని, సమ్మర్ నుంచి మెగాస్టార్, కొరటాల సినిమా సెట్స్‌పైకి వెళ్తుందని ఇండస్ట్రీ టాక్..సైరా సినిమా సమ్మర్ నాటికి పూర్తవుతుంది.. ఆ తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ ఒక్కటే ఉంటుంది.. దీంతో సమ్మర్ నుంచి కొరటాల శివతో మూవీ స్టార్ట్ చేయబోతున్నారు మెగాస్టార్. ఇప్పటికే అందుకు సంబంధించిన కథ కథనాల్ని కూడ శివ పూర్తి చేశారు. ఇక త్రివిక్రమ్ బన్నీ కోసం కథను సిద్ధం చేస్తున్నారు.. అల్లు అర్జున్‌తో సినిమా పూర్తిచేసిన తర్వాత త్రివిక్రమ్ మెగాస్టార్ మూవీకి షిఫ్ట్ అవుతారు.. ఈ లోగా కొరటాల శివకూడ చిరంజీవి సినిమాను కంప్లీట్ చేయాలని అనుకుంటున్నారు.



ఈవెంట్ పిక్

యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ బాహుబలికి ముందు టాలీవుడ్‌లోనే ఒక స్టార్ హీరో .కానీ బాహుబలి తర్వాత బాలీవుడ్‌లో కూడ మోస్ట్ వాంటెడ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు.. బాలీవుడ్ స్టార్స్ సైతం ప్రభాస్‌తో ఫొటో కోసం సెల్ఫీ కోసం ఆరాటపడేలా పరిస్థితి మారిపోయింది.. బాహుబలితో బాలీవుడ్ స్టార్స్‌నే డామినేట్ చేసే పరిస్థితికి చేరుకున్న ప్రభాస్ తాజాగా జైపూర్ కోటలో జరిగిన ఎస్ఎస్ కార్తికేయ వివాహ వేడుకలో పాల్గొన్నారు.. ఆ వేడుకలో ప్రభాస్ చాలా స్పెషల్‌గా నిలిచారు.. మాజీ మిస్ యూనివర్స్ బాలీవుడ్ స్టార్ సుస్మితసేన్‌తో ప్రభాస్ దిగిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది..



సోనమ్ కపూర్ ప్రేయసిగా

'అ' సినిమా ద్వారా తెలుగులో మంచి క్రేజ్ ఉంది రెజీనా కసాంద్రాకు .అయితే ఈ మధ్య తెలుగుసినిమాల్లో ఆమె పెద్దగా కన్పించటం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రెజీనా, ఓ బాలీవుడ్ సినిమాలో ఓ ప్రత్యేక పాత్రలో కన్పించనుంది.. సోనమ్ కపూర్ ప్రధాన పాత్రలో ఏక్ లడకీ కొ రేఖాతో ఐసాలగా.. అనేపేంఈ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే.. అయితే ఇందులో సోనమ్‌కపూర్ ప్రేయసిగా రెజీనా కన్పించనుందనే సమా చారం మీడియాలో హల్‌చేస్తోంది.. ఎందుకంటే ఈసినిమాలో సోనమ్, రెజీనా ఇద్దరూ లెస్బియన్స్, అని, వారిమధ్య ప్రేమ కథే ఈ సినిమాలో ప్రధాన అంశం అని తెలుస్తోందని అన్నారు.. షెల్లీ చోప్రా ధర్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రాన్ని వచ్చేనెల 1న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు..

రజనీకాంత్, కార్తీక్ సుబ్బరాజ్ కాంబినేషన్‌లో సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం 'పేట్ట'..ఈచిత్రాన్ని తెలుగులో అశోక్ వల్లభనేని ఈనెల 10న విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు..




రజనీ నెక్ట్స్ లెవల్‌లో కన్పిస్తారు

బస్ కండెక్టర్‌గా స్టార్ట్ అయిన రజనీకాంత్‌నేడు దక్షిణాది సూపర్‌స్టార్‌గా ఎదిగారన్నారు.. రేపు కాబోయే సిఎం అని కూడ అంటున్నారని, ఆయన తనకు స్ఫూర్తి అన్నారు.దానివల్లే రజనీకాంత్‌గారితోసినిమా చేయగలిగే స్థాయిని అందుకోగలిగానని అన్నారు.. ఆయనలో ఎన్నో సేవాగుణాలున్నాయని, తమిళ ప్రజలకు ఎంతో మేలు చేసిన ఆయన తెలుగు ప్రజలకు ఏం చేశారనే ప్రశ్న వస్తుందన్నారు. అందుకోసమని ఈనెల 6న జరగబోయే పేట ప్రీరిలీజ్ వేడుకలో మంచి సేవను అందిస్తున్న రెండు,మూడు అనాథ శరణాలయాలకు రజనీకాంత్‌గారి చేతులమీదుగా నగదును చెక్స్ రూపంలో అందించబోతున్నామని తెలిపారు. కార్తీక్ సుబ్బరాజ్‌గారు రజనీకాంత్‌గారికి వీరభక్తుడని, ఈసినిమాతో కచ్చితంగా హిట్ కొడతారని నమ్మకంతో ఉన్నారన్నారు.. ట్రైలర చూస్తే రజనీకాంతగారు, పాతికేళ్లు వెనక్కి వెళ్లిపోయారనిపించేంత గొప్పగా ఉందన్నారు. అనిరుధ్ వెర్సటైల్‌మ్యూజిక్ అందించారని, పాటలకు చాలా మంచి స్పందనవస్తోందన్నారు. తెలుగులో మణిరత్నంగారు డైరెక్టుచేసిన నవాబ్ సినిమాను తనే స్వయంగారిలీజ్ చేసి హిట్ కొట్టానని అన్నారు. అదేవిధంగా సరాకర్ సినిమాను అనుకున్న టైంలో రిలీజ్ చేసి విజయ్‌గారికి తెలుగులో ఓ మార్కెట్‌ను క్రియేట్ చేశామన్నారు.. అదే నమ్మకంతో సన్‌పిక్చర్స్ సంస్థ తనకు ఈసినిమా తెలుగు హక్కులను ఇచ్చిందన్నారు.. నా పరిధిలో నేనుసేవా కార్యక్రమాలను చేస్తుంటానని తెలిపారు. సినిమా విషయానికొస్తే..ఓ ప్రాంతం,,ఓ ఏరియా అని చెప్పొచ్చు..సినిమా బావున్నపుడు థియేటర్స్ ఆటోమేటిక్‌గా పెరుగుతాయన్నారు.. ఉదాహరణకు సోగ్గాడే చిన్నినాయనా సినిమా తక్కువ థియేటర్స్‌లో విడుదలైనా, పెద్ద హిట్ అయ్యిందన్నారు. మంచి సినిమా అనేనమ్మకంతో ఈ సంక్రాంతికి సినిమాను విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 50శాతం బిజినెస్ పూర్తయిందని, మరో 50శాతం బిజినెస్ ప్రాసెస్‌లో ఉందన్నారు.. తెలుగులో స్ట్రైట్ సినిమాను ఈ ఏడాది ప్లాన్ చేస్తునానమన్నారు.. కథలు వింటున్నానని, మంచి కథ, హీరో దొరకగానే అనౌన్స్ చేస్తామని తెలిపారు.లేకుంటే చిన్నబడ్జెట్ చిత్రాలు చేస్తానని తెలిపారు. రజనీకాంత్‌గారి గతచిత్రాలతో పోలిస్తే నెక్ట్స్ లెవల్ మూవీ అవుతుందన్నారు.

బ్యూటీ మళ్లీ ఫామ్‌లోకి...

ఏటా అందరికీ కలిసొస్తుందనే రూల్ ఏమీ లేదు.. జాతకాలు, గ్రహాలు లాంటివి నమ్మినా నమ్మకపోయినా లాస్ట్ ఇయర్‌లో ఏం చేశామో ఒకసారి చూసుకుంటే చాలు మనకు జాతకం తెలిసిపోతుంది.. నార్త్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్ కెరీర్ ఎంత ఫాస్ట్‌గా పైపైకి దూసుకెళ్లిందో అందరికీ తెలుసు.. కానీ 2017లో స్పైడర్ లో నటించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రకుల్ ఆశలన్నీ అడియాశలయ్యాయి.. అప్పటినుంచి ఇప్పటి వరకు రకుల్ నటించిన ఒక్క స్ట్రైయిట్ తెలుగు సినిమాకూడ విడుదల కాలేదు.. అంటే 2018 అంతా ఒక స్ట్రైయిట్ సినిమా రిలీజ్ లేదు. ఇక కొత్త ఏడాదిలో రిలీజ్ కానున్న రకుల్ సినిమాలన్నీ తమిళ డబ్బింగే.. ఎన్టీఆర్ బయోపిక్‌లో శ్రీదేవి పాత్రలోనటిస్తున్నప్పటికీ ఆ సినిమాలో క్యామియో లాంటిదే.. ఈసినిమా కాకుండా మరో రెండు సినిమాల్లో హీరోయిన్‌గా అనుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి.. వెంకీ చందమామ, నితిన్ చంద్రశేఖర్ ఏలేటి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం.



వజ్ర కవచధర గోవింద'

సప్తగిరి హీరోగా దర్శకుడుఅరుణ్ పవార్ దర్శకత్వంలో శివ శివమ ఫిలింస్ పతాకంపై నరేంద్ర యెడల, జీవిఎస్ రెడ్డి ఓచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి 'వజ్ర కవచధర గోవింద' అనే టైటిల్‌ను ఖరారు చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు.. ఈ కథకు కరెక్టు టైటిల్ అన్నారు. ఇందులో సప్తగిరి పాత్ర పేరు గోవిందం.. ఇతనొక ఫన్నీ దొంగ అన్నారు. ఇతనికో లక్ష్యం ఉంటుందని, ఆ లక్ష్యసాధనకోసం అతనేం చేశాడననేది ఈ సినిమా ప్రధాన కథాంశమనిచెప్పారు..కడుపుబ్బా నవ్వించే అంశాలతోపాటు, మంచి యాక్షన్, ఎమోషన్ , ఇతర వాణిజ్యఅంశాలు కూడ ఇందులో బాగా కుదిరాయన్నారు. సప్తగిరి బాడీ లాంగ్వేజ్‌కి పర్ఫెక్ట్‌గా సూటయ్యే కథ అన్నారు. వైభవీ జోషీ హీరోయిన్‌గా నటిస్తోంది..

'వైదేహి' ట్రైలర్

యాక్టివ్ స్టూడియోస్ బ్యానర్‌పై ఎజిఆర్ కౌశిక్ సమర్పిస్తున్నచిత్రం వైదేహి.,... ఎ.జనని రపదీప్ నిర్మిస్తున్న ఈచిత్రానికి ఎ.రాఘవేంద్ర ప్రదీప్ దర్శకత్వం



వహిస్తున్నారు. సీనియర్ నటుడు కమెడియన్ క్యారెక్టర్ ఆర్టిస్టు దివంగత ఎవిఎస్ కుమారుడు ఎ.రాఘవేంద్ర పదీప్ దర్శకత్వం వహించిన ఈచిత్రం వైదేహి.. ఈచిత్రం ట్రైలర్‌ను ఆయనపుట్టిన రోజు సందర్భంగా రామానాయుడుస్టూడియోలో విడుదల చేశారు.. కార్యక్రమంలో ఎన్ .శంకర్, సీనియర్ పాత్రకేయుడు రామారావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో హీరోమహేష్, అఖిల, దర్శకుడు ప్రదీప్‌తదితరులు మాట్లాడారు.

'అజయ్ పాసయ్యాడు'



సుప్రసిద్ధ సినీ పాత్రికేయుడు , రచయిత బికె ఈశ్వర్ రచనతో రూపొందినచిత్రం 'అజయ్ పాసయ్యాడు'.. భారతం క్రియేషన్స్ పతాకంపై యువ ప్రతిభాశాలి ప్రేమ్ భగీరథ్ దర్శకత్వంలో మాగాపు సూర్య కమల, వై.రాజేంద్ర సంయుక్తంగా నిర్మించిన ఈ వినోదాత్మక , స్ఫూర్తిభరిత చిత్రం అన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని, జనవరి 4న ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. అజయ్ ఆమన్,సాయి కిరణ్ హీరోలుగా అంబిక హీరోయిన్‌గా నటించిన ఈచిత్రంలో ప్రముఖ యాంకర్లు ఝాన్సీ, శివన్నారాయణ ముఖ్యపాత్రలుపోషించారన్నారు.

'ఉన్మాది' ఆడియో

ప్రవీణ క్రియేషన్స్ ప్రై.లి. పతాకంపై ప్రొడక్షన్ నెం.2గా ఎన్ కరణ్‌రెడ్డి సమర్పణలో రూపొందుతున్నచిత్రం ఉన్మాది.. ఎన్‌ఆర్‌రెడ్డి కీలకపాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు.. ఎన్ రామారావు నిర్మాత.



డేవిడ్ సంగీతం అందించిన పాటలను రాజ్‌కందుకూరి విడుదల చేశారు.. ట్రైలర్‌ను ఎన్.శంకర్ విడుదల చేశారు..అనంతరం మాట్లాడుతూ, నిజంగా చెప్పాలంటే ధైర్యంచేసి ఈచిత్రాన్ని తీశారని అన్నారు.. రెడ్డి హీరో యిజయం, విలనిజయం రెండూచూపించదగిన క్యారెక్టర్ చేశారని, సభ్యులందరికీ ఆల్‌దిబెస్ట్ అని అన్నారు..సంగీత దర్శకుడు డేవిడ్, హీరోయిన్ శిరీష మాట్లాడారు.



ఫొటోషూట్: రష్మికా మందన్న

'ఫిబ్రవరి 9న 'పలాస 1978' ప్రారంభం



'లండన్ బాబులు' ఫేం రక్షిత్ హీరగా, నక్షత్రను హీరోయిన్‌గా పరిచయంచేస్తూ తమ్మారెడ్డి భరద్వాజ సమర్పణలో బిక్రమ్ కృష్ణ ఫిలింస్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రం పలాస 1978.. కరణకుమార్ దర్శకత్వంలో అప్పారావు బెల్లన, అట్లూరి వరప్రసాద్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ, యదార్థ సంఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామని, ఎన్నో చిత్రాలకు రచన, దర్శకత్వ విభాగంలోపనిచేసిన నేను ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నానని అన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ఫిబ్రవరి 9న చిత్రీకరణ ప్రారంభిస్తామని, పూర్తిగా, ఎపిలోనేచిత్రీకరణ , నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటునన తొలిచిత్రమన్నారు.. ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

ఖమ్మంలో నూతన చిత్రం స్టార్ట్



శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై తల్లాడ శ్రీనివాస్ నిర్మాతగా సాయికృష్ణ, శిరీష, విజయ ప్రధాన తారాగణంగా నూతనచిత్రం షూటింగ్ ప్రారంభం జరిగింది.. శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం లో జరిగిన కార్యక్రమంలో తొలి సన్నివేశానికి నిర్మాత శ్రీనివాస్,శ్రీలక్ష్మి క్లాప్ ఇచ్చారు.. దేవాలయం కమిటీ సభ్యుడు వేద మాంత్రాల మధ్య స్క్రిప్టును అందజేశారు.తల్లాడ సురేష్, భరత్ కలిసి కెమెరా స్విచ్ఛాన్ చేశారు.. నిర్మాత మాట్లాడుతూ, తమ బ్యానర్‌లో ఎందరో మహానుభావులు చిత్రం తర్వాత ప్రొడక్షన్ నెం2గా ఈచిత్రం ప్రారంభం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. త్వరలో చిత్రం టైటిల్‌ను , ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తామన్నారు. దర్శకుడు, హీరో సాయి కృష్ణ మరొక దర్శకుడు సయ్యద్ మాట్లాడారు.

వైరల్ పిక్



న్యూఇయర్ వేడుకల నుంచి సెలబ్రిటీలు ఇంకా తేరుకున్నట్టు లేరు.. విశేషం ఏమిటంటే ఈ ఏడాది కూడ ఈవెంట్లకు బికినీబీచ్‌లు వేదికలుగా మారాయి.. కొందరు కుటుంబ సమేతంగా బీచ్ పరిసరాల్లో ఆస్వాదించారు.. తాజాగా ఓ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.. ఈ ఫొటోలో స్మాల్‌బి అభిషేక్ బచ్చన్‌తోపాటు ఐశ్వర్యరాయ్ , ఆరాధ్య బచ్చన్ ఉన్నారు.. ఐష్ బ్లాక్ బికినీలో స్పెషల్‌గా కన్పించింది.. ఈ కుటుంబ ఈవెంట్‌లో జయా బచ్చన్, అమితాబ్ బచ్చన్ లేకపోవటంతో వేడెక్కే కామెంట్లు విన్పించాయి.. కొందరు అభిమానులు బ్యూటిఫుల్ అని కామెంట్లు పెడితే మరికొందరు ఐష్ ఫ్యాషన్ అండ ట్రెండ్స్‌లో మారాలని, ఆ రెడ్ లిప్‌స్టిక్ కొత్త ఏడాదిలో అయినా మార్చాలని కోరారు..మరొక వీరాభిమాని ' అసలు ఐష్ ఇలా సెలబ్రేట్ చేసుకుంది అంటే.. ఆమె అత్తా, మామ లేకపోవటంవల్లనేనని కామెంట్ చేసి వేడెక్కించింది.




చలికాలం తీసుకునే ఆహారం

ఈ సీజన్‌కి తగ్గ ఆహారం తీసుకుంటే జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఏ అనారోగ్య సమస్యలు తలెత్తవు. చలికాలంలో రాత్రి పడుకోబోయే ముందు గోరువెచ్చటి పాలల్లో కొద్దిగా పసుపు వేసుకుని తాగాలి. ఇలా చేసే_ దగ్గు, జలుబు బాధలు రావు. శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్ బాధ ఉండదు. శరీరం వెచ్చగా ఉంటుంది.



చలికాలం చాలామంది మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. అందుకే ఈ సీజన్‌లో చిలగదుంపలు తింటే చాలా మంచిది. వీటిల్లో పీచు పదార్థం పుష్కలంగా ఉంటాయి కాబట్టి ఈ సమస్యను సులువుగా అధిగమించవచ్చు. పైగా శరీరంలో రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. చిలగడదుంపల్లో విటమిన్ ఎ, పొటాషియంలు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఖర్జూరాల్లో చాలా తక్కువగా కొవ్వు పదార్థం ఉంటుంది. అంతేకాదు ఇవి పోషకాల నిధి. ఖర్జూరాలు శరీర ఉష్ణోగ్రతను పరిరక్షించడంతోపాటు జలుబులాంటి బాధల బారిన పడకుండా చూస్తాయి. చలికాలంలో దగ్గు, జలుబు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను నిత్యం కొద్దిగా అల్లం రసాన్ని తేనెలో కలుపుకుని తాగితే మంచిది.



చలికాలంలో నూనె వస్తువులు, వేపుడు కూరలు తింటే జీర్ణక్రియపరంగా పలు సమస్యలను ఎదుర్కొంటాం. అందుకే చలికాలంలో డ్రైఫ్రూట్‌ను స్నాక్‌గా లేదా ఫుడ్‌లో భాగంగా తీసుకుంటే మంచిది. ఇవి శరీరంలో వేడి పుట్టించడంతో పాటు శరీరారోగ్యాన్ని కాపాడే అనేక పోషకాలను కూడా అందిస్తాయి.

తుమ్ములకు చికిత్స


వరుసగా తుమ్ములుండటం తరచుగా చూసే సమస్యే. చాలా మంది దీంతో బాధపడుతుండటం చూస్తూనే ఉంటాం. దీన్ని అలర్జిక్ రైనైటిస్ అంటారు ఈ సమస్యకు ప్రధాన కారణం ఇంట్లోని దుమ్ము ధూళి మూలంగా అలర్జీ ప్రేరేపితం కావటం, గాలి కాలుష్యం, పూల నుంచి వెలువడే పుప్పొడి, పెంపుడు జంతువుల బొచ్చు, కొన్నిరకాల సౌందర్య సాధనాలు, తలకు వేసుకునే రంగులు, కొన్ని రకాల వాసనలు, రసాయనాలు, పాత పుస్తకాలు, చల్లగాలి, చల్లటి నీళ్ల వంటివీ అలర్జీని ప్రేరేపించవచ్చు. ఇలా సరిపడనివేవైనా తగలటం వల్ల ముక్కులోని పొరల్లో అలర్జీ మొదలైతే హిస్టమైన్ అనే రసాయనం విడుదలవుతుంది. దీంతో ముక్కులోని రక్తనాళాలు ఉబ్బినట్లయి,





ముక్కులోని పొరలన్నీ ఉబ్బిపోతాయి. ఫలితంగా ఆగకుండా తుమ్ములు వస్తుంటాయి. ముక్కు వెంట ధారగా నీరు కారొచ్చు. క్రమంగా ముక్కు బిగుసుకుపోవచ్చు. కాబట్టి వేటి ప్రభావంతో తుమ్ములు వస్తన్నాయో గుర్తించి.. వాటికి దూరంగా ఉండటం అన్నింటికన్నా ముఖ్యం. ఇంట్లో తివాచీలుంటే వాటిల్లో దుమ్ము చేరకుండా ఎప్పటికప్పుడు వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేసుకోవడం.. ఇల్లును శుభ్రం చేసేటప్పుడు పుస్తకాలు సర్దేటప్పుడు ముక్కుకు రుమాలువంటివి చుట్టుకోవటం వంటి జాగ్రత్తలూ తీసుకోవాలి. బట్టలు ఉతికినా, తలస్నానం చేసినా తుమ్ములు వస్తుంటే సబ్బుల్లోని రసాయనాల వంటివేవైనా అలర్జీని ప్రేరేపిస్తుండే అవకాశం కూడా ఉంటుంది. స్కిన్ ప్రిక్ టెస్ట్, రక్తపరీక్షల ద్వారా ఇలాంటి అలర్జీ కారకాలను గుర్తించవచ్చు. ముక్కులో వేసుకునే కార్టికోస్టిరాయిడల్ స్ప్రేలతో మంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని రోజుకు ఒకసారి వాడుకుంటే సరిపోతుంది. అలాగే ముక్కు దూలం వంకరగా ఉందా? బుడిపెలు ఏమైనా ఉన్నాయా? అలర్జీ మూలంగా ఇతరత్రా సమస్యలేమైనా మొదలయ్యాయా? అనేదీ చూసుకోవాలి.

ముక్కు దూలం వంకరగా ఉంటే ముక్కులోపలి మార్గం సన్నబడుతుంది. దీంతో అలర్జీ మూలంగా ముక్కు పొరలు కొద్దిగా ఉబ్బినా వెంటనే రంధ్రాలు బిగిసుకుపోయి తుమ్ములు రావొచ్చు. నాసల్ ఎండోస్కోపీ పరీక్ష ద్వారా ఇలాంటి సమస్యలను గుర్తించవచ్చు. అలర్జీ తీవ్రమైతే, దీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తుంటే సైనసైటిస్‌కూ దారి తీయవచ్చు. అప్పుడు యాంటీబయోటిక్ మందులు ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. సమస్యను అలాగే నిర్లక్ష్యం చేస్తే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు, ముక్కులో బుడిపెలు కూడా బయలుదేరవచ్చు. కాబట్టి ముక్కు, చెవి, గొంతు నిపుణులు సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవాలి.



షుగర్‌కు మేలు చేసే ఆలివ్!



షుగర్ వ్యాధిగ్రస్తులకు ఆలివ్ ఆయిల్ ఎంతో మేలు చేస్తుంది. ఆలివ్ ఆయిల్‌లోని ఒక రసాయనానికి ఈ వ్యాధిని నివారించే లక్షణం ఉన్నట్లు పరిశోధకుల తాజా అధ్యయనంలో వెల్లడయింది. వ్యాధిపై పోరాడేందుకు ఈ రసాయనం పనిచేస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఆలివ్ నుంచి సేకరించిన రసాయన పదార్థం ఒలెయురోపీన్ శరీరం మరింత ఎక్కువగా ఇన్సులిన్ స్రవించేలా చేస్తుందని అమెరికాలోని వర్జీనియా పాలిటెక్నిక్ ఇనిస్టిట్యూట్, స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు గుర్తించారు. అయితే, ఇదే రసాయనం టైప్-2 మధుమేహంలో హానికరంగా ప్రవర్తించే అమైలిన్ ను నిర్వీర్యీకరణ చేయడం ద్వారా తోడ్పడు తుందని తేల్చారు. ఈ అధ్యయనం ద్వారా ఆలివ్ ఉత్పత్తులతో ఒనగూరే శాస్త్రీయ ప్రయోజనాలపై అవగాహన పెరుగుతుందని పరిశోధకులు చెప్పారు.



ఇంటి పనితో ఆరోగ్యం

ఇంటిపనులతో సంపూర్ణ ఆరోగ్యం, తేల్చి చెప్పిన తాజా అధ్యయనం. దేశంలో సగం మందికి సరైన వ్యాయామం లేదన్న అధ్యయనకారులు ఆరోగ్యం మహాభాగ్యం.. ఇది ఒక్కటీ ఉంటే అన్నీ ఉన్నట్లే. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు జిమ్‌కు వెళితే, మరికొందరు జుంబా డ్యాన్స్ క్లాసులకు వెళుతుంటారు. అయితే ఇకనుంచి ఇవీన్న మానేసి రోజూ చక్కగా అరగంట పాటు ఇంటి పనులు చేయడం ద్వారా మృత్యువు సమీపంలోకి రాకుండా అడ్డుకోవచ్చని తాజా అధ్యయనం చెబుతోంది. అంతేగాదు గుండె జబ్బులకు కూడా ఇది 20 శాతం దూరం చేస్తుందని 'ది లాన్సెట్) అనే సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 17 దేశాల్లో 1.30 లక్షల మందిపై అధ్యయనం నిర్వహించారు. ఇందులో భారత్‌లోని నాలుగు రాష్ట్రాలు కూడా ఉన్నాయి. వారానికి 150 నిమిషాల ఇంటి పనులతో పూర్తి ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనం తెలిపింది. బట్టలు ఉతకడం, ఇల్లు కడగడం, గార్డెనింగ్ చేయడం వంటి చిన్న చిన్న పనుల ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని అధ్యయనకారులు పేర్కొన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు ఇంటి పనులు చేయడం వల్ల డెత్ రిస్క్‌ను 28 శాతం తగ్గించవచ్చని అధ్యయనంలో వెల్లడయింది. అలాగే గుండె జబ్బులను 20 శాతం నివారించవచ్చని తేలిందని చెన్నైలోని సెయింట్ పాల్ ఆసుపత్రి ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ స్కాట్ లీర్ తెలిపారు.

దేశంలో సగానికి సగం మందికి సరైన శారీరక శ్రమ లేదని చెన్నైకి చెందిన డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఆర్ఎం అంజన తెలిపారు. నడవడం వల్ల మెట్లు ఎక్కడం వల్ల ఇంటి పనులు చేయడం వల్ల సరిపడా వ్యాయామం రాదనే ఆలోచన తప్పని అంచనా వివరించారు.





గుండె భద్రతకు..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకుంటే మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లే. గుండె ఆరోగ్యం కోసం తీసుకునే జాగ్రత్తలతో మెదడు సైతం చురుగ్గా పనిచేస్తున్నట్లు.. దీంతో డిమెన్షియా, విషయగ్రహణ లోపం ముప్పులు తగ్గుతున్నట్లు తాజాగా బయటపడింది. మరి, పొగ తాగకపోవటం, బరువు అదుపులో ఉంచుకోవటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం.. చేపలు, పండ్లు, కూరగాయలు అధికంగా గల ఆహారం తీసుకోవటం.. రక్తపోటు రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు చెపుతున్నారు. వీటిల్లో ఒకో జాగ్రత్తతో డిమెన్షియా ముప్పు 10 శాతం వరకు తగ్గుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. అన్ని జాగ్రత్తలను పాటించేవారిలోనైతే ఏకంగా 70 శాతం వరకు డిమెన్షియా ముప్పు తగ్గుతున్నది.



మెదడు చురుకుదనానికి కాఫీ!

వేడి వేడి కాఫీ గొంతులోకి దిగుతుంటే ఆ మజానే వేరు. వెంటనే ఎక్కడలేని హుషారు వచ్చేస్తుంది. అప్పటిదాకా ఉన్న నిస్సత్తువ మటుమాయం అయిపోతుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది. ఇదంతా కాఫీలోని కెఫీన్ మహాత్మ్యమే. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపిస్తుంది. ఫలితంగా చురుకుదనం, హుషారు వస్తుంది. అయితే దీంతో కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. కాఫీతో మూత్రం ఎక్కువగా వస్తుంది. దీంతో ఉప్పు నీరు ఎక్కువగా బయటకు వెళ్లిపోయి ఒంట్లో నీటిశాతం తగ్గే ప్రమాదముంది. అలాగే ఛాతీలో మంట వంటి సమస్యలతో బాధపడేవారు కాఫీ తక్కువ వాడటం మంచిది. కెఫీన్ జీర్ణాశయంలో ఆమ్లం ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. ఇది ఛాతీలో మంట, పులితేన్పుల వంటి సమస్యలకు దారి తీయవచ్చు. కెఫీన్ రక్తపోటు పెరిగేలా చేస్తుంది. కాబట్టి హైబీపి బాధితులు కాస్త జాగ్రత్తగా ఉండటం మేలు.





అంతేకాదు.. మనం తిన్న ఆహారంలోని కాల్షియంను శరీరం గ్రహించుకునే ప్రక్రియకు కెఫీన్ అడ్డుతగులుతుందని గుర్తించాలి. కాఫీ తాగిన గంటలోపు రక్తంలో కెఫీన్ స్థాయిలు తారస్థాయికి చేరుకుంటాయి. దీని ప్రభావం 4-6 గంటల వరకూ కనబడుతుంది! అందువల్ల నిద్రలేమితో బాధపడేవారు సాయంత్రం పూట కాఫీ తాగకపోవటం మేలు.

2019లో పసిడిపై పెట్టుబడులే బెస్ట్




మార్కెట్ నిపుణుల సలహా

న్యూఢిల్లీ, జనవరి 2: నూతన సంవత్సరంలో ఎందులో ఇన్వెస్ట్ చేస్తే బాగుంటుందని ఇన్వెస్టర్లు ఆలోచిస్తుంటారు. అయితే అమెరికా- చైనాల మధ్య జరుగుతున్న వివాదాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లలో సెంటిమెంట్ బలహీనంగా ఉంది. 2019లో మరోసారి ఆర్థిక మాంధ్యం పరిస్థితులు రావచ్చన్న అంచనాలతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఆర్థిక మాంధ్యం భయాల కారణంగా డాలరు విలువ క్షీణిస్తుండగా, రూపాయి విలువ క్రమంగా బలపడుతోంది. అటు అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు రోజురోజుకూ పడిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లలోనూ మాంధ్యం భయాలు వెన్నాడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పసిడిపై పెట్టుబడులు పెట్టడమే మంచిదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. మిగిలిన పెట్టుబడులతో పోలిస్తే బంగారంపై పెట్టుబడులే బాగుంటాయని, ఎక్కువ లాభాలు వచ్చే అవకాశమున్నట్లు విశ్లేషిస్తున్నారు. వరుసగా గత మూడేళ్లుగా మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్‌లో బంగారంపై పెట్టుబడులకు మంచి లాభాలు వచ్చాయి. 2018 సంవత్సరపు మొదటి రోజున ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల పసిడి రూ.29,150గా ఉండగా, సంవత్సరం చివరి నాటికి ఇది రూ.32,000లకు చేరుకుంది. 2019లోనూ ఎంసిఎక్స్‌లో బంగారంపై పెట్టుబడులు పెట్టడం ఉత్తమ మార్గమని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. మిగిలిన పెట్టుబడి మార్గాలతో పోలిస్తే బంగారంపై పెట్టుబడికి రిస్క్ తక్కువగా ఉంటుందని అన్నారు.

ఐషర్, జెట్ ఎయిర్‌వేస్ పతనం

న్యూఢిల్లీ, జనవరి 2: ప్రీమియం మోటార్ సైకిళ్ల విభాగంలో ఇటీవల జోరు మీదున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ విక్రయాలు డిసెంబరులో తగ్గినట్లు ఐషర్ మోటార్స్ పేర్కొంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 5.4శాతం క్షీణించి రూ.21949వద్ద ట్రేడవుతోంది. మొదట రు.22,340వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. డిసెంబరులో 13శాతం తగ్గి మొత్తం 58,278 యూనిట్లను విక్రయించినట్లు ఐషర్ తెలియచేసింది. 350 సిసి వరకూ ఇంజిన్ సామర్థ్యం గల వాహన విక్రయాలు 15శాతం తగ్గి 5397కు చేరాయి. అయితే 350 సిసి కంటే అధిక సామర్థ్యం కలిగిన మోడళ్ల విక్రయాలు 21శాతం పెరిగి 4488 యూనిట్లకు చేరింది. ఈ దారిలోనే ఎగుమతులు కూడా 41శాతం పెరిగి 2252 యూనిట్లకు చేరాయి. కాగా ఇప్పటివరకూ ఈ షేరు ట్రేడింగ్ పరిమాణం గత 20 రోజుల సగటుతో పోలిస్తే 13 రెట్లు అధికంగా నమోదైంది. స్టేట్ బ్యాంకు అధ్యక్షతన ఏర్పడిన కన్సార్షియంకు చెల్లించాల్సిన అప్పుల వాయిదాకు సంబంధించి అటు అసలు, ఇటు వడ్డీ చెల్లింపుల్లో విఫలమైనట్లు వెలువడ్డ వార్తలు జెట్‌ఎయిర్‌వేస్ షేరు డీలా పడింది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈషేరు 2శాతం క్షీణించి రూ.275వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.272వరకూ క్షీణించింది. కాగా, మరోపక్క కార్యకలాపాల అవసరాలు, రుణ చెల్లింపులకు అనుకూలంగా రూ.1500కోట్ల స్వల్పకాలిక రుణాల కోసం ఎస్‌బిఐతో జెట్‌ఎయిర్‌వేస్ చర్చలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.



రూపాయి డల్, బంగారం ర్యాలీ!

ముంబై, జనవరి 2: గత నాలుగు రోజుల దేశీయ కరెన్సీ ర్యాలీతీసింది. అయితే బుధవారం ఆ ర్యాలీకి బ్రేక్‌పడింది. డాలరుతో మారకంలో రూపాయి ట్రేడింగ్ ప్రారంభంలోనే 9 పైసలు క్షీణించింది. ఇంటర్ బ్యాంకు ఫోరెక్స్ మార్కెట్లో 69.52వద్ద ప్రారంభమైంది. ప్రస్తుతం మరింత క్షీణించింది. 20 పైసలు తగ్గి 69.65వద్ద కదులుతోంది. కాగా, మంగళవారం వరుసగా నాలుగో రోజు రూపాయి ర్యాలీ చేసింది. నూతన సంవత్సరం మొదటి రోజు 34పైసలు పెరిగి 69.4వద్ద ముగిసింది. అంతకుముందు మూడు రోజుల్లో 92పైసలు పెరిగింది. ఇందుకు స్టాక్ మార్కెట్లు లాభాల్లో ట్రేడవడం, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్‌లో కొనుగోళ్లు చేపట్టడం వంటి కారణాలు తోడయ్యాయి. డిసెంబరులో ఎఫ్‌పిఐలు నికరంగా రూ.5400కోట్ల పెట్టుబడులు పెట్టారు. అయితే పసిడి జోరుగా పరుగులు తీస్తోంది. ఇటీవల ప్రధాన కరెన్సీలతో మారకంలో డాలరు నీరసించడం, ట్రెజరీ ఈల్డ్స్ మందగించడం వంటి అంశాల కారణంగా బంగారంకు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం న్యూయార్క్ కామెక్స్‌లో 31.1గ్రాముల బంగారం 0.5శాతం పెరిగి 1287డాలర్లకు చేరగా, వెండి మాత్రం 31.1గ్రాములు 0.4శాతం తగ్గి 25.48 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అమెరికా, చైనా వాణిజ్య వివాదాలు, ఫెడ్ పెంపుపై ట్రంప్ అసంతృప్తి, ప్రభుత్వ షట్‌డౌన్, ఉత్తరకొరియా తాజా హెచ్చరికలు వంటి అంశాలు రక్షణాత్మక పెట్టుబడిగా భావించే పసిడికి మళ్లీ వన్నెతెస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక దేశీయంగా 10 గ్రాముల బంగారం ధర రూ.32,000స్థాయిలో ట్రేడవుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకు పండగల సీజన్‌తోపాటు, గత కొంతకాలంగా రూపాయి క్షీణించడం వల్ల ఈ పసిడికి డిమాండ్ పెరిగిందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి. గత సంవత్సరంలో డాలరుతో మారకంలో రూపాయి 9శాతం క్షీణించింది. దీంతో దేశీయంగా బంగారం ధరలు 6.2శాతం అంటే, 1870వరకూ పెరిగినట్లు బులియన్ వర్గాలు తెలిపాయి.



మరింత తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ముంబై, జనవరి 2: కొత్త సంవత్సరంలో వాహనదారులకు కలిసొచ్చేదే. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గడంతో దేశంలో క్రమంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతున్నాయి. కొత్త ఏడాది మంగళవారం రోజు లీటరు పెట్రోల్ 19పైసలు, డీజిల్ ధరను 20 పైసలు మేర చమురు మార్కెటింగ్ సంస్థలు తగ్గించాయి. కాగా బుధవారం పెట్రోల్, డీజిల్ ధరలు యధాతథంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ మార్కెట్లో బుధవారం రోజున లీటర్ పెట్రోల్ ధర రూ.73.01గా, డీజిల్ ధర రూ.68.32గా ఉంది. లీటరు పెట్రోల్, డీజిల్ ధర గత వారం రోజుల్లోనే ఏకంగా రూ.1.50 మేర తగ్గింది. గత సంవత్సరం అక్టోబర్ 18 నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు క్రమంగా తగ్గుతూ ఉన్నాయి. నాటి నుంచి నేటి వరకు పెట్రోల్‌పై లీటరుకు రూ.14.38, డీజిల్‌పై రూ.13.24 తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలను అనుగుణంగా చమురు మార్కెటింగ్ సంస్థలు ప్రతిరోజూ డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గిస్తుండడం విదితమే. అమెరికా క్రూడాయిల్ ఉత్పత్తిని పెంచడం, ఆర్థిక మాంధ్యం భయాల కారణంగా పెట్రోల్,డీజిల్ రానున్న రోజుల్లో మరింత తగ్గే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు. అటు సబ్సిడీ వంట గ్యాస్, సబ్సిడీ లేని వంట గ్యాస్ ధరలు కూడా తగ్గే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడా యిల్ ధరలు తగ్గడంతో అటు విమాన ఇంధనం ధర కూడా భారీగా తగ్గుతోంది. ఎటిఎఫ్ ధర మంగళవారం రికార్డుస్థాయిలో 14.7శాతం తగ్గించారు. ఎటిఎఫ్ ధరను కిలో లీటరుకు రూ.9,900 తగ్గించడంతో రూ.58,060.97గా ఉంది. అంటే లీటరు ఎటిఎఫ్ ధర పెట్రోల్, డీజిల్ ధర.. కంటే తక్కువగా కేవలం రూ.58.07గా ఉంది. డిసెంబరు 1న కూడా ఎటిఎఫ్ కిలో లీటరు ధరను రూ.8,327.83 తగ్గించారు. దీంతో ఏడాది కాలంలో కనిష్టస్థాయికి ఎటిఎఫ్ ధర చేరింది. అధిక చమురు ధరలు, రూపాయి క్షీణితతో రుణాల ఊబిలో కూరుకుపోతున్న విమానయాన సంస్థలకు ఇది భారీ ఊరటనిచ్చే అవకాశముంది.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
వక్రాంగీ	36.00	3.00
ఎన్ఎండిసి	96.85	1.15
టిసిఎస్	1924.25	1.13
ఏసియన్‌పెయింట్స్	1383.95	0.90
ఇన్ఫోసిస్	669.90	0.73
నాట్కోఫార్మా	699.85	0.79
ఐసిఐసిఐబ్యాంకు	364.50	0.21
టైటాన్	931.40	0.37
భారతి ఇన్‌ఫ్రాటెల్	263.65	0.53
ఇండియన్ హోటల్స్	148.15	1.47
డిష్‌టివి ఇండియా	38.40	0.92

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

వేదాంతా	193.00	-4.50
టాటాస్టీల్	493.55	-4.30
డిఎల్ఎఫ్	173.10	-3.99
హిండాల్కో	214.55	-3.68
అశోక్‌లేలాండ్	100.00	-2.44
టాటామోటార్స్	168.65	-2.77
మారుతిసుజుకి	72.61.50	-2.88
ఆయిల్‌ఇండియా	236.90	-1.90
కోల్‌ఇండియా	236.90	-1.90
అంబుజాసిమెంట్స్	219.50	-1.53
హెచ్‌సిఎల్	944.90	-1.56

డిసెంబరు 31న మద్యం అమ్మకాలు ఎంత జరిగాయంటే..

న్యూఢిల్లీ, జనవరి 2: నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం. కొత్త సంవత్సరం వేడుకల్లో నగర యువత మునిగితేలింది. ఇక మందుబాబుల గురించి అయితే, ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మందులో మునిగితేలిపోయారు. డిసెంబరు 31 వ తేదీ రాత్రి సమయంలో మద్యం దుకాణాల సమయం పెంచడంతో, మందుబాబుల్లో హుషారు పెరిగింది. వారి హుషారుతోపాటు, రాష్ట్రప్రభుత్వ సంపద కూడా పెరిగింది. కేవలం డిసెంబరు 31వ తేదీన సాయంత్రం సుమారు రూ.70కోట్ల విలువ చేసే మద్యం అమ్మకాలు జరిగాయి. అది కూడా కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే కావడం విశేషం. 2017 డిసెంబరు 31వ తేదీన రూ.60కోట్ల అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది మరో రూ.10కోట్లు ఎక్కువగానే మద్యం అమ్మకాలు జరిగాయి. ఇక మద్యం సేవించి పోలీసులకు చిక్కిన వారి సంఖ్య అయితే చెప్పనక్కర్లేదు. నగరంలోని చాలా ప్రాంతాల్లో, మందుబాబులు డ్రంక్అండ్ డ్రైవ్‌లో దొరికారు. చాలా చోట్ల మోతాదుకి మించి మద్యం సేవించిన వారు కొందరు, రోడ్లపై నానా రభస చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఒక్క డిసెంబరులోనే రూ.1,962కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. కొత్త సంవత్సరం రోజు ఎపిలో కూడా మందుబాబులు పండగ చేసుకున్నారు. డిసెంబరు 31న రూ.118కోట్ల మద్యాన్ని తాగేశారు. ఎపిలో రోజుకు రూ.50కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతుండగా, డిసెంబరు 29నుంచి 31వరకు మొత్తం రూ.289కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్‌శాఖ చెబుతోంది. 29న 103కోట్లు, 30న 67కోట్లు, 31న 118కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగాయి.



బులియన్ ధరలు

	2 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

బిఎస్ఎన్ఎల్ కొత్త ఆఫర్లు

న్యూఢిల్లీ, జనవరి 2: కొత్త సంవత్సరం సందర్భంగా బిఎస్ఎన్ఎల్ కొత్త ఆఫర్లు పెట్టింది. వాటి ప్రకారం మొబైల్ వినియోగదారులు వర్షిక-1699 ప్లాన్ కింద రూ.1699తో ఏడాది పాటు అపరిమిత వాయిస్‌కాల్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, ఉచితకాలర్‌ట్యూన్, అన్‌లిమిటెడ్ డేటా పొందవచ్చు. డేటా యూసేజ్ రోజుకు 2జిబి దాటితే, ఆ తర్వాత డేటా స్పీడ్‌ను 80 కెబిపిఎస్‌కు తగ్గిస్తారు. రూ.2099తో రీచార్జ్ చేసుకునే వర్షికా ప్లస్-2099ప్లాన్‌కూ ఇవే రూల్స్ వర్తిస్తాయి. కాకపోతే అందులో రోజుకు 4జిబి వాడాక డేటా వేగాన్ని 80 కెబిపిఎస్‌కు తగ్గిస్తారు. రూ.300 టాప్‌అప్‌తో రూ.30 అదనపు టాక్‌టైం పొందవచ్చు. గురు, శుక్ర, శనివారాల్లో రూ.250, సోమ, మంగళ, బుధవారాల్లో రూ.500, రూ.600టాప్‌అప్‌తో 10శాతం అదనంగా టాక్‌టైం వస్తుంది. కాంబో ఎస్టీవి-175లో రూ.200, కాంబో ఎస్టీవి-219లో రూ.250 టాక్‌టైంతో పాటు 0.5జిబి డేటా 60 రోజుల టైమ్ లిమిట్‌తో ఇస్తున్నారు. కాంబో ఎస్టీవి-252లో రూ.350 టాక్‌టైం, 2 జిబి డేటా, కాంబో ఎస్టీవి-402 రూ.600 టాక్‌టైం, 4జిబి డేటా 60 రోజుల కాలపరిమితితో లభిస్తున్నాయి. తెలంగాణలో బిఎస్ఎన్ఎల్ మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే ఆ సంస్థ 487వైఫై హాట్‌స్పాట్‌లను ఏర్పాటుచేసింది. మరో 423 హాట్‌స్పాట్‌లను రండు నెలల్లో సెట్ చేయబోతోంది. వీటి ద్వారా 100 మీటర్లలో 2 నుంచి 10 ఎంబిపిఎస్ వేగంతో రోజుకు 4 జిబి డేటాను బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు పొందవచ్చు.



నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 2: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అమెరికా-చైనా మధ్య వాణిజ్య వివాదాలు ప్రపంచ ఆర్థిక మందగమనానికి దారిచూపనున్న అంచనాలు ఇటీవల ప్రపంచ స్టాక్ మార్కెట్లను దెబ్బతీస్తూ వస్తున్నాయి. ఇన్వెస్టర్లు ఒకసారిగా అమ్మకాలకు తెరలేపడంతో దేశీయ మార్కెట్లు డీలాపడ్డాయి. వెరసి మిడ్‌సెషన్ నుంచీ దేశీయ మార్కెట్లు కంగుతిన్నాయి. సెన్సెక్స్ 363 పాయింట్లు క్షీణించి 35,891వద్ద నిలవగా, నిఫ్టీ 118పాయింట్లు క్షీణించి 10,792వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ మరోసారి సాంకేతికంగా కీలకమైన 36,000 పాయింట్ల మార్క్ దిగువకు చేరింది. ఇప్పటనికే మందగమన బాట పట్టిన చైనాలో గత మూడు నెలల్లో హాట్ రోల్డ్ కాయిల్స్ ధరలు 15శాతం వరకూ క్షీణించాయి. ఈ ప్రభావంతో మెటల్ షేర్లలో అమ్మకాలు జోరందుకున్నాయి. దీనికి తోడు దేశీయంగా డిసెంబరు నెలలో వాహన అమ్మకాలు క్షీణించడం కూడా షాకిచ్చినట్లయిందని నిపుణులు చెబుతున్నారు. ఎన్ఎస్ఇలో అన్ని రంగాలూ నష్టపోయాయంటే అమ్మకాల ఒత్తిడి ఎలా అర్థం అవుతోంది. నిఫ్టీ దిగ్గజాలలో ఐషర్ 9.4శాతం క్షీణించగా, జెఎస్ డబ్ల్యూ స్టీల్, టాటాస్టీల్, వేదాంతా, ఎంఅండ్ఎం, హిండాల్కో, హీరోమోటోకార్ప్, గెయిల్ ఇండియా, బిపిసిఎల్, టాటామోటార్స్ 5.5 శాతం నుంచి 3శాతం మధ్య పతనమయ్యాయి. కేవలం సన్‌ఫార్మా, ఇన్‌ఫ్రాటెల్, టిసిఎస్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ 1.5శాతం నుంచి 0.5శాతం మధ్య పుంజుకున్నాయి. మార్కెట్లు ఒక్కసారిగా క్షీణించగా మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌లోనూ అమ్మకాలు జరిగాయి. బిఎస్ఇలో మిడ్, స్మాల్‌క్యాప్ ఇండెక్సులు 1.25శాతం నుంచి 0.75శాతం చొప్పున క్షీణించాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1593 నష్టపోగా, 954మాత్రమే లాభాలతో ముగిశాయి.



గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో — Rs.per 100 eggs

హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (3 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.5.00)		(Retail Price Rs.5.00)
విజయవాడ	453	Vijayawada
గోదావరి	453	Godavari
విశాఖపట్నం	458	Visakha
వరంగల్	441	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	445	Chennai
ముంబయి	494	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	492	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	430	Namakkal

లైఫ్ ఇన్సూరెన్స్ ఇలా క్లెయిమ్ చేసుకోవాలి..

న్యూఢిల్లీ, జనవరి 2: లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా జీవితానికి ఓ ధీమా. లైఫ్ ఇన్సూరెన్స్‌ని పెట్టుబడి సాధనంగా అనేకమంది భావిస్తుంటారు. కానీ, అది ఆపదలో ఆదుకునే ఆపన్న హస్తం. అనుకోకుండా కుటుంబ పెద్ద దూరమైతే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆదుకుంటుంది జీవితబీమా. అయితే ఇన్సూరెన్స్ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోవడంతో జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. పాలసీ గడువు ముగిసిన తర్వాత పాలసీహోల్డర్‌కు వచ్చే మొత్తాన్ని మెచ్యూరిటీక్లెయిమ్ అంటారు. అయితే రిటర్న్ వచ్చే టర్మ్ పాలసీలు కూడా ఉన్నాయి. అంటే టర్మ్ పాలసీలో చెల్లింపులు అన్నీ పూర్తైన తర్వాత లాభాలు వస్తాయి. ఒకవేళ పాలసీదారులు మధ్యలోనే చనిపోతే వారి నామినీలకు ఇచ్చే మొత్తాన్ని డెత్‌క్లెయిమ్ అంటారు. మెచ్యూరిటీ క్లెయిమ్ అయినా, డెత్‌క్లెయిమ్ అయినా అన్ని వివరాలు పక్కాగా ఉండాలి. ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. పాలసీ హోల్డర్ చనిపోతే: ఒకవేళ పాలసీదారలు పాలసీ చెల్లిస్తుండగానే చనిపోతే, వీలైనంత త్వరగా ఇన్సూరెన్స్ కంపెనీని నామినీ సంప్రదించాలి. నామినీ దగ్గర క్లెయిమ్ నామినేషన్ దరఖాస్తు ఉండాలి. క్లెయిమ్ నామినేషన్ దరఖాస్తును కంపెనీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, లేదా, కంపెనీ కాల్‌సెంటర్‌ను ఇ-మెయిల్ ద్వారా రిక్వెస్ట్ చేసి అడగొచ్చు. ఏఏ డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయాలో తెలుసుకోవాలి. పాలసీ దారుడి డెట్ సర్టిఫికెట్, పాలసీ డాక్యుమెంట్, నామినీ బ్యాంకు అకౌంట్ వివరాలు తప్పనిసరి. దరఖాస్తు పూర్తిచేసిన తర్వాత క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత బీమా డబ్బు నామినీ బ్యాంకు అకౌంట్‌లోకి బదిలీ చేస్తారు. ఒకవేళ మీకే లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉంటే మీ నామినీకి ఆ పాలసీ వివరాలు, వాటి ప్రయోజనాలు తెలిసి ఉండటం మంచిది. ఒకవేళ జరగనిది ఏదైనా జరిగితే పాలసీ ఎలా క్లెయిమ్ చేసుకోవాలో తెలపడం కూడా అవసరమే. పాలసీదారులు బతికే ఉంటే: పాలసీదారులు బతికే ఉంటే పాలసీ వ్యవధి పూర్తైన తర్వాత క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇన్సూరెన్స్ పాలసీ మెచ్యూరిటీ డేట్ దగ్గర పడగానే పాలసీదారులకు ఇ-మెయిల్, ఎస్ఎంఎస్, లెటర్ ద్వారా సమాచారం ఇస్తుంది ఇన్సూరెన్స్ సంస్థ. మెచ్యూరిటీకి రెండు, మూడు నెలల ముందే క్లెయిమ్ ఫామ్‌ను కూడా పంపిస్తుంది. పాలసీహోల్డర్ తనకు వచ్చిన ఫామ్‌ను పాలసీ డాక్యుమెంట్‌తో వెరిఫై చేసుకోవాలి. మెచ్యూరిటీ తేదీ, మెచ్యూరిటీ మొత్తం లాంటి వివరాలన్నీ ఆ డాక్యుమెంట్‌లో ఉంటాయి. అన్నీ సరిచూసుకున్న తర్వాత పాలసీహోల్డర్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ ఫామ్‌పై సంతకం చేయాలి. పోస్టు ద్వారా లేదా, ఆన్‌లైన్‌లో ఇన్సూరెన్స్ కంపెనీకి పంపాలి. కొరియర్ ద్వారా పాలసీ డాక్యుమెంట్ పంపితే ఒరిజినల్ పాలసీ కాపీ కూడా పంపాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్ వివరాలను కూడా పెట్టాలి.



వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్డ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

కాన్ఫిడెన్స్ పెట్రో, కెపాసైట్ అప్

న్యూఢిల్లీ, జనవరి 2: గత సంవత్సరం డిసెంబరులో మరో 11ఆటో ఎల్‌పిజి డిస్పెన్సింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు లైసెన్సులు పొందినట్లు కాన్ఫిడెన్స్ పెట్రోలియం తాజాగా తెలియచేసింది. వీటిలో ఎనిమిదింటిని తమిళనాడులో ఏర్పాటు చేయనుండగా, కర్ణాటకలో మూడు స్టేషన్లను నెలకొల్పనున్నట్లు పేర్కొంది. దీంతో కంపెనీ ఆధ్వర్యంలోని ఎఎల్‌డిస్‌ల సంఖ్య 163కు చేరనుంది. దీనివల్ల 2019 మార్చినాటికల్లా 200ఆటో ఎల్‌పిజి స్టేషన్ల లక్ష్యాన్ని చేరుకోనున్నట్లు కంపెనీ నమ్మకంగా చెబుతోంది. కంపెనీలో ప్రమోటర్లకు 51.18శాతం వాటా ఉంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం బిఎస్ఇలో 3.5శాతం పెరిగి రూ.41.4వద్ద ట్రేడవుతోంది.



ముంబైలోని మాతుంగలోగల కెమికల్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు భవన నిర్మాణం కోసం దాదాపు రూ.98 కోట్ల విలువైన ఆర్డర్ కైవసం చేసుకున్నట్లు కెపాసైట్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్సు తాజాగా పేర్కొంది. ఆర్డర్‌లో భాగంగా ఆర్‌సిసి, సివిల్, ఎంఇపి పనులను చేపట్టవలసి ఉంటుందని తెలియచేసింది. 15 నెలల్లోగా కాంట్రాక్టును పూర్తిచేయవలసి ఉందని వెల్లడించింది. కంపెనీలో ప్రమోటర్లకు 43.79శాతం వాటా ఉంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఒకశాతం పెరిగి రూ.250వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.257వరకూ పెరిగింది.

అమ్మకాల ఒత్తిడిలో ఆటో, మెటల్ షేర్లు



న్యూఢిల్లీ, జనవరి 2: కార్పొరేట్ పనితీరు మందగించ వచ్చన్న అంచనాలు అమెరికా స్టాక్ మార్కెట్లను కుదేలు చేస్తుంటే, వాణిజ్య వివాదాల కారణంగా చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తున్న సంకేతాలు ఆసియాలో ఆందోళనలకు కారణమవుతున్నాయి. దీనిల్ల తాజాగా అమెరికా స్టాక్ సూచీలు డోజోన్స్ ఫ్యూచర్స్ ఉన్నట్టుండి పతనమవగా, దేశీయ స్టాక్ మార్కెట్లకు కూడా అమ్మకాల ఒత్తిడి తగిలింది. కాగా, చైన మందగమనం మెటల్ షేర్లలో భారీ అమ్మకాలకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడంతో దేశీయంగా డిసెంబరులో వాహన విక్రయాలు తగ్గడంతో ఆటో షేర్లు కూడా నష్టాల్లో నడుతున్నాయి. మెటల్ మెల్టింగ్: ఇప్పటికే మందగమన సంకేతాలు ఇస్తోన్న చైనా ఆర్థికవ్యవస్థ, అమెరికాతో వాణిజ్య యుద్ధాల కారణంగా మరింత క్షీణించినట్లు ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. దీంతో చైనాకు ఎగుమతులు తగ్గి మెటల్స్‌కు డిమాండ్ తగ్గింది. ఈ ఆందోళనలు తాజాగా మరోసారి మెటల్ షేర్లలో అమ్మకాలకు కారణమయ్యాయి. వెరసి ఎన్ఎస్ఇలో మెటల్ సూచి 3 శాతం తిరోగమించింది. ప్రస్తుతం ఎన్ఎస్ఇలో మెటల్ షేర్లలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్, వేదాంతా, టాటాస్టీల్, హిండాల్కో, జిందాల్ స్టెయిన్‌లెస్, వెల్‌స్పన్ కార్ప్ సెయిల్, జిందాల్‌స్టీల్, హింద్‌కాపర్, నాల్కో, కోల్‌ఇండియా, హింద్ జింక్ 5శాతం నుంచి 2 శాతం మధ్య క్షీణించాయి. ఇటీవల పెరుగుతున్న వడ్డీరేట్లు, పెట్రోల్ ధరలు తదితర కారణాలతో దేశీయంగా వాహన అమ్మకాలు కొంతమేర వెనకడుగు వేస్తున్నాయి. ఇకపై మరింత నీరసించనున్న అంచనాల కారణంగా కొంతకాలంగా ఆటో ఇండెక్స్ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఆటో విడిభాగాల కంపెనీలు కూడా డీలాపడ్డాయి. తాజాగా ఎన్ఎస్ఇలో ఆటో రంగం 3 శాతం క్షీణించింది. ఆటో కౌంటర్లలో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఐషర్ మోటార్స్ 8శాతం కుప్పకూలగా, టివిఎస్ మోటార్స్, ఎంఅండ్ఎం, భారత్ ఫోర్జ్, మారుతిసుజుకి, అశోక్‌లేలాండ్, టాటామోటార్స్, హీరోమోటోకార్ప్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, అపోలో టైర్, బజాజ్ ఆటో 6నుంచి 1.3శాతం మధ్య క్షీణించాయి.

యూపిలో తలనొప్పిగా మారిన వృధా పశుసంపద

అలీఘర్, జనవరి 2: ఉత్తరప్రదేశ్‌లో ఒకసరి కొత్త సమస్య రైతాంగాన్ని బాధిస్తున్నది. ఆ సమస్య ఇటు ప్రభుత్వానికి కూడా ఒక తలనొప్పిగా మారింది. ఆ సమస్య ఏంటంటే రోడ్లమీద తిరిగే ఆవులు, గేదెలు, ఎద్దులు. పాడిపశువులు పాలిచ్చినంత కాలం రైతాంగం వాటిని జాగ్రత్తగా చూసుకుంటారు కాని అవి వట్టిపోతే, వాటిని ఏం చేయాలో తోచక రోడ్లమీదకు వదిలేస్తారు. లేదంటే వధశాలకు తరలిస్తారు. అయితే బీజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింతరువాత వధ శాలకు తరలించడం లేదా రోడ్లమీదికి వదిలి వేయడం పెద్ద సమస్యగా మారింది. ఇదీ కాక ఉపయోగ పడిని పశుసంపదని రైతులు తమ కష్టాలకు నిరసరగా ప్రభుత్వ ఆసుపత్రిలకు, పాఠశాలలకు అయా అవరణలకు వదిలి వేస్తున్నారు. దాంతో పాఠశాలలు, ఆసుపత్రులు ఈ స్వేచ్ఛా పశుసంపదతో నిండిపోతున్నాయి. చాలినన్ని గోశాలలు లేకపోవడం ఈ సమస్యకు తోడైంది. ఒక నాలుగురోజుల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో ఈ సమస్య ముదిరి పాకాన పడింది. కోంత మంది రైతులు వీటిని పాఠశాలలోని ఖాళీ ప్రదేశాలకు తరలించిన అవీ అ తరువాత అదను చుసుకోని మేతకోసం పోలాల్లో పడి పంటలను నాశనం చేస్తున్నాయి. దుక్కిదున్ని వేసిన విత్తనాలను తకిలించి వేస్తున్నాయి. కొంతమంది రైతులు మోదట నిరసనగా ప్రభుత్వ పాఠశాలలకు



ఈ వృదా పశువులను తరలించడం ప్రారంభించడం రాష్ట్ర వ్యాప్తంగా ఇది ఒక ఉద్యమంగా మారిపోయింది. వాటిని స్వేచ్ఛగా వదిలివేయడం వల్ల అవి పొలాల్లో పాడుచేయడమే కాకుండా పంటచేలలకు అవరోధం కలిగిస్తాయి. గ్రామాల నుంచి ఈ సమస్య క్రమంగా పట్టణాలకు, తరువాత నగరా లకు కూడా పాకుతున్నది. ఈ వృదా పశు సంపద తరలించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. వీటి రవాణా విషయంలో ఎన్నో అంక్షలు వున్నాయి. గత సంవత్సర కాలంనుంచి ఈ పశు సంపద సంక్షభం రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్నది. గోరక్షణ సమితి దీనికి వ్యతి రేకంగా చేస్తున్న ఆందోళన కూడా మరోక పెద్ద తల నోప్పిగా మారింది. వృధాగా రోడ్ల మీద సంచరించే పశువుల వల్ల గోధుమ పంట యావత్తు సర్వనాశనం అయిందని సాయిపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు ఆవేధన వ్యక్తం చేశాడు. పాఠశాలలోనూ, ఆసుపత్రులల్లోనూ బందించి వుంచిన పశువులను రైతులు ఎంత కాలం అవిధంగా ఉంచగలదు. ఒకప్రక్క పోలీసులు వాటిని విడుదల చేయవలసిందిగా ఒత్తిడి తేవడం మరో ప్రక్క రాత్రిపూట కాపలా కాయలేక స్వేచ్ఛగా వదిలివేయడంతో పరిస్థితి మరింత జటిలమయ్యింది. పోలీసుల కథనం వేరోకలా వుంది. ఈ పరిస్థితికి కారణం రైతులే అని వారు ఆరోపిస్తున్నారు. దాదాపు 2000 పశువులను గత 3రోజుల్లో 12 గోశాలలకు తరలించారు. అవి నిండిపోవడంతో ఏమీ చేయాలోతోచక పోలీసులు తల పట్టుకుంటు న్నారు. రైతులు తమకు సహకరించకలేదం టున్నారు. వృధా పశువుల వల్ల తమ ఆదాయం తరిగిపోతుందని పనిచేయని వాటిని మేపడానికి నెలకు 6000 రూపాయలు ఖర్చు అవుతుందని ఎంతకాలం ఈ ఖర్చు తట్టుకోగలమని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్య ఈలాగే కోనసాగితే రబీ పంట పూర్తిగా దెబ్బతింటుందని అంటు న్నారు. గోశాలలో దూరదూరంగా వుండటం మరో ఇబ్బందికర సమస్య. అక్కడికి తరలించడానికి నిధులు కూడా వుండటం లేదు. అటు నిధుల కోరత, ఇటు గోశాలల కోరత, ఇంకొకపక్కా వృధా పశుసంపద పెరిగిపోవడం జటీలమై గ్రామీణ పశు శాఖా అధికారులకు ఒక తలనోప్పిగా మారింది.

ఐఒఎల్ కెమికల్స్, ఎన్‌సిసి అప్

ముంబై, జనవరి 2: ఐఒఎల్ కెమికల్స్ రూ.430కోట్ల దీర్ఘకాలిక రుణ చెల్లింపులకు సంబంధించి క్రిసిల్ గతంలో ఇచ్చిన బిబిబి-రేటింగ్‌ను తాజాగా బిబిబి ప్లస్‌కు సవరించినట్లు ఐఒఎల్ కెమికల్స్ పేర్కొంది. స్థిరత్వంతో కూడిన ఔట్‌లుక్ రేటింగ్‌ను ప్రకటించినట్లు తెలియచేసింది. అంతేకాకుండా రూ.150కోట్ల స్వల్ప కాలిక రుణ చెల్లింపులపైనా ఎ3 రేటింగ్‌ను ఎ2కు సవరించినట్లు తెలియచేసింది. దీనివల్ల ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు దాదాపు 5 శాతం పెరిగి రూ.174వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.177వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. డిసెంబరు నెలలో ప్రభుత్వ రంగ కంపెనీల నుంచీ భారీ కాంట్రాక్టులను కైవసం చేసుకున్నట్లు ఎన్‌సిసి లిమిటెడ్ పేర్కొంది. మొత్తం రూ.2891కోట్ల విలువైన నాలుగు ఆర్డర్లను పొందినట్లు తెలియచేసింది. వీటిలో రహదారుల విభాగానికి రూ.2127కోట్లు, నీరు పర్యావరణ విభాగానికి రూ.680కోట్లు, బిల్డింగ్ డివిజన్‌కు రూ.84కోట్లు చొప్పున ఆర్డర్లు లభించినట్లు వివరించింది. దీంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 2.5శాతం పెరిగి



రూ.91వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.89దిగువన ఇంట్రాడే కనిష్టానికి చేరింది.

ఎన్ఎండిసి, చంబల్ పైపైకి

ముంబై, జనవరి 2: ఈక్విటీ షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనపై చర్చించేందుకు బోర్డు ఈ నెల 8న సమావేశంకానున్నట్లు ప్రభుత్వ రంగ సంస్థ

NMDC LIMITED

ఎన్ఎండిసి తాజాగా తెలిపింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్ఎస్ఇలో 2.5శాతం పెరిగి రూ.98.2వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.99.5వద్ద గరిష్టాన్ని, రూ.97.25వద్ద కనిష్టానికి చేరింది. అదేవిధంగా చంబల్ ఫెర్టిలైజర్స్ కూడా రాజస్థాన్‌లోని కొటా జిల్లాలో ఏర్పాటు చేసిన యూరియా యూనిట్-3 వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించినట్లు చంబల్ ఫెర్టిలైజర్స్ తాజాగా తెలిపారు. ఇప్పటికే రెండు యూనిట్లను నెలకొల్పిన గడేపన్ వద్ద ఏర్పాటు చేసిన యూనిట్-3 ఉత్పత్తి సామర్థ్యం 1.34మిలియన్ టన్నులుగా కంపెనీ తెలియచేసింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎన్ఎండిసి షేరు 4 శాతం పెరిగి రూ.153వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.156 వరకూ పెరిగింది. కంపెనీలో ప్రమోటర్లకు 58.65శాతం వాటా ఉంది.

పనిచేయని పాత డెబిట్, క్రెడిట్ కార్డులు

ఆందోళనలో ఖాతాదారులు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : పాత ఏటిఎం క్రెడిట్, డెబిట్ కార్డులు పనిచేయకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పాత కార్డులపై లావాదేవీలను ఈనెల 1వ తేదీ నుండి బ్యాంకులు నిలిపివేశాయి. చిప్‌లతో కూడిన కొత్త కార్డులతో చెల్లింపులు ప్రారంభమయ్యాయి. అది తెలియని పలువురు పాత ఏటిఎం కార్డులతో నగదు తీసుకునేందుకు ఏటిఎంలకు వెళుతుంటే అవి పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాయగ్‌స్ట్రైప్‌తో ఉన్న పాత క్రెడిట్, డెబిట్ కార్డుల స్థానంలో అన్ని బ్యాంకులు కొత్తగా చిప్‌తో కూడిన ఇఎంవి కార్డులను తమ తమ ఖాతాదారులకు సరఫరా చేస్తున్నాయి. పాత క్రెడిట్, డెబిట్ కార్డులతో పలు ఆర్థిక అక్రమాలు జరుగుతున్న విషయాన్ని తీవ్రంగా పరిగణించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 2018 డిసెంబర్ 31వ తేదీతో ఆయా కార్డుల కార్యకలాపాలను నిలిపివేశాయి. పాత కార్డులు డిసెంబర్ 31తో పనిచేయవని, వాటి స్థానంలో కొత్త కార్డులు తీసుకోవాలని ఆర్‌బిఐ గత మూడు నెలలుగా పలుమార్లు ప్రకటిస్తూ వచ్చింది. అయితే ఈ విషయాలు తెలియని ఖాతాదారులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు పాత వాటిని మార్చు కోకుండా ఇప్పుడు వాటితోనే లావాదేవీలు జరిపే ప్రయత్నాలు చేయడం, అవి పనిచేయకపోవడంతో గగ్గోలు పెడుతున్నారు. ముఖ్యంగా పాత కార్డులు పనిచేయకపోవడంతో ముఖ్యంగా వ్యవసాయదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుత రబీ సీజనులో పంటలకు కావాల్సిన పెట్టుబడి, కూలీల సొమ్ము, ఎరువులు, పురుగుమందులు వంటి వాటికి సొమ్ము అవసరమైన నేపథ్యంలో ఏటిఎం కార్డులు పనిచేయక పడరాని పాట్లు పడుతున్నారు. బా ్యంకు అధికారవర్గాల సమాచారం మేరకు ఇప్పటి వరకూ 50 శాతం మంది మాత్రమే కొత్త కార్డులు పొందారు. కొత్త కార్డుల విషయం తెలియక పలువురు ఖాతాదారులు అయోమయానికి గురవుతున్నారు. చిప్ కార్డులు తీసుకోని ఖాతాదారులు బ్యాంకు శాఖల్లో నేరుగా సంప్రదించి కార్డు రీప్లేస్‌మెంట్ చేసుకునే వెసులు బాటు కల్పించారు. అదేవిధంగా ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో కూడా కార్డుల రీప్లేస్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అయితే దరఖాస్తు చేసుకోకపోయినా కొత్త ఏటిఎం కార్డులను ఇంటి అడ్రస్‌కు పంపుతామని ఆర్‌బిఐ స్పష్టం చేస్తోంది.

మార్కెట్‌యార్డుల్లో అబ్రక దబ్ర!

- సరుకు లేకుండానే రుణాలు
- లెక్కల్లో అవకతవకలు
- దుర్వినియోగం అవుతున్న నిధులు



హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: లోపభూయిష్ట విధానాలతో వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అక్రమాలు జరుగుతున్నాయి. వివిధ రూపాల్లో రైతుల నుండి వసూలు చేసే నగదును యార్డుల ఖాతాల్లో జమ చేయకుండా కొందరు ఉద్యోగులు తమ సొంత ఖాతాల్లో జమ చేసుకుంటున్నారు. దీంతో లక్షల్లో తేడాలు వస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు, పాలకవర్గాలు, అధికారుల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా గత రెండు దశాబ్దాలుగా యధేచ్ఛగా శూన్య దందా నడుస్తోంది. వాటిని అరికట్టాల్సిన సంబంధిత అధికారులు కూడా చూసీ చూడనట్లు పోతున్నారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర తదితర వ్యవసాయ మార్కెట్లలో అక్రమాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం వద్ద ఫిర్యాదులు ఉన్నాయి. ఆయా మార్కెట్ యార్డుల్లో జరుగుతున్న లావా దేవీలపై విజిలెన్స్ ఆరా తీయనున్నట్లు సమాచారం. ఎన్నడూ లేనివిధంగా విజిలెన్స్ యంత్రాంగం యార్డుల్లో తనిఖీలకు దిగనుండడంతో ఏజెంట్లు, కొనుగోలు దారుల్లో ఆందోళన మొదలైంది. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు, పాలకవర్గాల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల కారణ:గా గత రెండు దశాబ్దాలుగా యద్దేచ్ఛగా శూన్య దందా నడుస్తోంది. దాన్ని అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు కూడా చూసీ చూడనట్లు పోతున్నారనే విమర్శలు న్నాయి. ఫలితంగా ఒక్కోక్క మార్కెట్‌కు కోట్ల రూపాయల్లో గండిపడుతోంది. వ్యవసాయ మార్కెట్లలో కమీషన్ ఏజెంట్ల ఆగడాలపై నిఘా విభాగం దృష్టిసారిస్తోంది. పంట ఉత్పత్తులు అమ్మిన రైతుల నుంచి అధిక మొత్తంలో రుసుం వసూలు చేయడం, రైతులకు తక్‌పట్టీకు బదులు తెల్లకాగితంపై రాసివ్వడం, కొనుగోలుదారులు చెల్లించాల్సిన దడువాయి ఛార్జీలు కూడా రైతులతో అక్రమంగా కట్టిస్తున్నారు. రైతులు ధాన్యం, మక్కలు, పత్తి అమ్మిన తరువాత వారికి తెల్లకాగితంపై రాసివ్వడం, లెక్కల్లో తక్కువగా చేసి చూపడం ఏళ్ల తరబడి గా జరుగుతున్న తతంగా పలువురు చెబుతున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వ పన్ను ఎగ్గొట్టడానికి కొందరు కమీషన్ ఏజెంట్లు తెల్ల కాగితాపై రాసి ఇచ్చే పట్టీలు తీసుకుంటే రైతులు సైతం నష్టపోతున్నారు. దీనివల్ల రైతులకు ప్రభుత్వం నుంచి అందుతున్న లక్ష రూపాయల ప్రమాద బీమాను కోల్పోవాల్సి వస్తోంది. యార్డులకు వచ్చి ధాన్యం విక్రయించిన తర్వాత ఈ తక్‌పట్టీలు తీసుకునేందుకు సొంత గ్రామాలకు వెళ్లే క్రమంలోఏవనా ప్రమాదాలు జరిగి రైతులు మృత్యువాత పడితే లక్ష రూపాయల బీమా సౌకర్యం ఉంది. వీటిని తీసుకొని వారికి ఒక్క రూపాయి కూడా పరిహారం అందే అవకాశం లేదు. రోజువారీగా వ్యవసాయ విపణులకు వస్తున్న సరుకులను నిశితంగా పరిశీలించనున్నారు. కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులు కొనుగోలు చేసిన సరుకు, యార్డుల్లో నమోదు చేసిన వివరాలతో సరిచూసి అమ్రాలను గుర్తించనున్నట్లు వెల్లడవుతోంది. ప్రతీ రైతుకు తక్ పట్టీ ఇచ్చేలా తీసుకుంటే ఏటా దాదాపు 2 కోట్ల రూపాయల వరకూ అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతు బంధు పథకాన్ని కొంత మంది వ్యాపారులు తమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులకు చెందిన గిడ్డంగుల్లో సరుకు లేకుండానే నిల్వ చేసినట్లు ధృవీకరణ పత్రాలు సృష్టించి రుణాలు పొందుతున్నారు. ఈవిధంగా రాష్ట్రంలోని పలు మార్కెట్ యార్డుల్లో రైతు బంధు పథకం నిధులను స్వాహా చేసినట్లు తెలియవచ్చింది. కొంత మంది అధికారులు, ఉద్యోగులు యార్డులోల రైతులు, వ్యాపారుల ద్వారా పన్నుల రూపంలో వచ్చిన ఐదు లక్షల రూపాయలను ఖాతాకు జమ చేయలేదని సమాచారం. మార్కెటింగ్ శాఖ అధికారులు సక్రమంగా పర్యవేక్షించకపోవడంతోనే క్షేత్ర స్థాయిలో యార్డుల నిధులు ట్రెజరీల ద్వారా ప్రభుత్వ ఖాతాల్లో జమ కావడం లేదు. మరోపక్క దళారుల దోపిడీని అరికట్టి గిట్టుబాటు ధర కల్పించాల్సిన యార్డుల్లో రైతన్నకు దగా తప్పడం లేదు. మార్కెట్ యార్డుల్లో కమీషన్, సెస్సు రూపం లో రైతులు భారీగా దోపిడీకి గురవుతు న్నారు. వచ్చిన మొత్తంలో 10 నుండి 15 శాతానికి పైగా కమీషన్ రూపంలో దళారులు కొల్లగొడుతున్నారు. కళ్లెదుటే రైతులు మోసపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డులు అక్రమాలకు అడ్డగా మారాయనే విమర్శలు ఉన్నాయి. కందుల కొనుగోలు విషయంలో అక్రమార్జనకు పాల్పడి రైతులను పక్కనపెట్టి, దళారులకు ప్రాధాన్యం ఇస్తున్నారని అంటున్నారు. ఇక తాండూరు వ్యవసాయ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో రైతులు దోపిడీకి గురయినట్లు ప్రభుత్వం గతంలోనే గుర్తించింది. క్వింటాలుకు 4,800 రూపాయల మద్దతు ధరలు నిర్ణయించడంతోపాటు, వీటికి అదనంగా రో 425 రూపాయలు బోనస్‌గా ప్రకటిం చింది. అయితే ఈ వ్యవసాయ మార్కెట్ యార్డులో పెసరను కొనుగోలు చేసిన దాదాపు 15 వేల క్వింటాళ్ల మేరకు 3,800 రూపాయల నుండి 4,700 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేశారు. అంటే ఒక్క పెసల కొనుగోలు ద్వారానే రైతులు కనీసం 1.50 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. రాష్ట్రంలో ఈవిధంగా పలు మార్కెట్ యార్డుల్లో అక్రమాలు జరుగుతున్నా పట్టిం చుకునే పరిస్థితి లేదనే ఆరోపణలు వెల్లువె త్తుతున్నాయి.

నదుల పునరుజ్జీవనకు ముసాయిదా ప్రణాళిక

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం నదుల పునరుజ్జీవపై నిర్థిష్ట కాలపరిమితితో కూడిన ముసాయిదా కార్యాచరణ ప్రణాళికను జనవరి 15లోగా రూపొందించాలని ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు. ఇటివల సచివాలయంలో నదుల పునరుజ్జీవ కమిటీ సమావేశం సిఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఎస్ ఎస్.కె.జోషి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ నదులకు సంబంధించి ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, మెట్రో వాటర్ వర్క్స్, మున్సిపా లిటీ, పరిశ్రమలు తదితరశాఖలు జనవరి 5లోగా తమ డాటాను నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కు అందజేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వాటర్ షెడ్ మ్యాప్‌ను రూపొందించాలని అన్నారు. దీర ్ఘకాలిక ప్రణాళికలో భాగంగా నీటి నాణ్యతను మానిటరింగ్ చేయాలని తెలిపారు. నదులలో కాలుష్యానికి సంబంధించి ముఖ్యమైన స్ట్రెచ్‌లపై ప్రత్యేక దృష్టిసారించాన్నారు. రాష్ట్రానికి సంబంధించి పిసిబి ద్వారా నీటి నాణ్యత, ఇరిగేషన్ ద్వారా నీటి పరిమాణంపై అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌టిపిల నిర్మాణా నికి సంబంధించి హైదరా బాద్ మెట్రో వాటర్ వర్క్సును నోడల్ వ్యవస్థగా నియమించడానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. మొత్తం సీజన్‌కు సంబంధించిన మినిమమ్ హైడ్రోలాజికల్ ఎన్విరాన్‌మెంట్ ఫ్లోపై నివేదికను రూపొందించాలన్నారు. డోమెస్టిక్ సెవరేజ్, భూగర్భజలాలు, ఎకోలోజికల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఫ్లో, ఫ్లడ్ ప్లేయిన్ జోన్స్ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నివేదిక రూపొందించాలన్నారు. నీరి ఇచ్చే ముసాయిదా నివేదికపై జనవరి మూడవ వారంలో మరోసారి కమిటీ సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌మిశ్రా, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్, మెట్రోవాటర్ వర్క్స్ ఎండి దానకిషోర్, పిసిబి సెక్రటరీ సత్యనారాయణ, ఈపిటిఆర్ఐ డిజి కళ్యాణ చక్రవర్తి, టిఎస్ఐఐసి ఎండి వెంకటనర్సింహారెడ్డి, ఇరిగేషన్ ఈఎన్‌సి మురళీధర్‌రావులు పాల్గొన్నారు.



విస్తరిస్తున్న పానోసోనిక్



న్యూఢిల్లీ,జనవరి2: జపాన్‌కు చెందిన పానోసోనిక్ కంపెనీ భవిష్యత్తులో ఇండియన్ మార్కెట్టుపై దృష్టి సారించనున్నది. డిజిటల్ కెమెరాలో ఆండ్రాయిడ్ ఫోన్ల మార్కెట్లను విస్తరించి తమ ఆదాయాన్ని పెంచుకోవాలని, పలు ప్రణాళికలను రచిస్తున్నది. అందుకనుగుణంగా కోత్త ఉత్పత్తులను మార్కెట్లో ప్రవేశపెట్టనున్నది. పానోసోనిక్ కంపెనీ ఇప్పటికే భరతీయులు విశ్వసిస్తున్న బ్రాండ్స్‌లలో ఒకటి. మున్ముందు కొత్త ఉత్పత్తులతో వస్తే పోటీదారులకు గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా కోత్త మార్కెట్టును విస్తరించే అవకాశం వుంది. సోని లాంటి కంపెనీలు కూడా పానోసోనిక్ కు రేట్ల విషయంలో ఇబ్బంది పడుతున్నాయి. పానోసోనిక్ ఉత్పత్తుల రేట్లు మిగతా వాటికంటే తక్కువ వుండటం సామర్థ్యం విషయంలో పని తనం బాగా వుండటం వల్ల పానోసోనిక్ బ్రాండ్ తొందరగా ప్రజల్లో వ్యాప్తి చేందింది. కెమెరాలు, టీవిలు లతో పాటు సినిమా రంగానికి చెందిన ఇతర ఉత్పత్తులను కూడా పానోసోనిక్ భారతీయ మార్కెట్లలో ప్రవేశ పెట్టింది. వీడియే కెమెరాలు, మాములు కెమారాలు ధరలు అందు బాటులో వుండటం, నాణ్యత పరంగా మేలు రకం పనితనాన్ని కనపరచడం వల్ల పానోసోనిక్ జగత్ ప్రసిద్ధమైంది.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్న ప్రధాని మోడీ



ఆగ్రా, జనవరి 2: లోక్‌సభ 2019 ఎన్నికల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా నుండి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఎన్‌డిఎ ఎన్నికల ప్రచారాన్ని మోడీ జనవరి 9న ఆగ్రా నుండి ప్రారంభిస్తారని పార్టీ ప్రతినిధులు, ఎంపి రామ్ శంకర్ కథారియా తెలిపారు. ఆగ్రాకు మోడీ రానున్నందున అక్కడి ఏర్పాట్లను జనవరి 4న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సమీక్షించనున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికలప్పుడు 2013 నవంబరులో ప్రధాని మోడీ కోఠి మీనా బజార్ గ్రౌండ్‌లో విజయ్ శంఖండ్ ర్యాలీలో ప్రసంగించారు. ఆ ప్రసంగంతోనే ఆయన ప్రచారం ఊపందుకుని పార్టీ అధికారంలోకి వచ్చి ఆయన ప్రధాని అయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు 2016, నవంబరు 20న ఆగ్రాలో జరిగిన పరివర్తన్ ర్యాలీలో కూడా ప్రధాని మోడీ ప్రసంగించారు. భారతీయ జనతాపార్టీ (బిజెపి)కి ఆగ్రా బాగా కలిసొచ్చిందని, తొమ్మిది అసెంబ్లీ సీట్లు, 2 లోక్‌సభసీట్లు గెలుచుకోగలిగిందని పార్టీవర్గాలు భావిస్తున్నాయి.

కుంభమేళాలు దళితులకు తిండిపెడతాయా?
యోగి సర్కారుపై సావిత్రిబాయి విమర్శలు

ఉత్తరప్రదేశ్, జనవరి 2: ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై ఆ పార్టీ నుంచి ఇటీవలే బయట



కొచ్చిన సావిత్రి బాయి పూలే విమ ర్శలు గుప్పించారు. ఒకవైపు ఉద్యోగాలు, హక్కుల కోసం తాము పోరాడుతుంటే, యూపీ ప్రభుత్వం కుంభమేళాలు, దేవా లయాలంటూ కోట్ల రూపాయలు కుమ్మరిస్తూ దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. కుంభమేళాలు, దేవాలయాలు దళిత, గిరిజన, ముస్లింలకు తిండిపెడతాయా? ప్రజల దృష్టిని మరల్చేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని దుయ్యబట్టారు. దేశాన్ని పాలించేది రాజ్యాంగం తప్ప దేవుడు, దేవాలయాలు కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేస్తే దేశ ప్రగతిలో మార్పు వస్తుందని సూచించారు. ఈ సందర్భంగా యూపీలో శాంతిభద్రతలపైనా ఆమె విమర్శలు చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో యోగి అదిత్యానాథ్ సర్కార్ పూర్తిగా విఫలమైందని, ఈ విషయంలో సీఎం యోగి పట్టు సాధించలేకపోయారని విమర్శించారు.

రాఫెల్ తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు



ఢిల్లీ,జనవరి 2: రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారిన రఫేల్ యుద్ధవిమానాల ఒప్పందంలో కేంద్ర ప్రభుత్వానికి క్లీన్‌చిట్ ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలైంది. ఈ తీర్పును పునసమీక్షించాలని కోరుతూ కేంద్ర మాజీ మంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్ శౌరీ, న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. రఫేల్ ఒప్పందంపై కేంద్రం తప్పుడు వివరాలు న్యాయ స్థానానికి సమర్పించిందని వీరు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రఫేల్ ఒప్పందంలో అవకతవకలు జరిగాయని, కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం గతేడాది డిసెంబరు 14న తుది తీర్పు వెల్లడించింది. రఫేల్ ఒప్పందం నిర్ణయ ప్రక్రియను సందేహించడానికి ఎలాంటి ప్రాతిపదిక కన్పించలేదని కోర్టు పేర్కొంది. ఈ యుద్ధ విమానాల అవశ్యకత, నాణ్యతపై ఎలాంటి అనుమానాలు లేవని, ఒప్పందాన్ని రద్దు చేయాల్సిన అవసరమేమీ లేదని తెలిపింది. ఈ మేరకు ఒప్పందాన్ని సవాల్ చేస్తూ దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టివేసింది.అయితే తీర్పుపై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమయ్యాయి. సుప్రీం తీర్పును భాజపా స్వాగతించగా... కాంగ్రెస్ మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. తాజాగా ఈ తీర్పును మరోసారి సమీక్షించాలని కోరుతూ న్యాయ స్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. అంతేగాక.... ఈ రివ్యూ పిటిషన్‌పై బహిరంగ న్యాయస్థానంలో విచారణ జరపాలని అరుణ్‌శౌరీ, యశ్వంత్ సిన్హా తదితరులు కోర్టుకు విన్నవించారు

యుపిలో ఆవుల సంరక్షణకు కొత్త సెస్ ఆమోదించిన యోగి ప్రభుత్వం

లఖ్‌నవూ, జనవరి 2: ఉత్తరప్రదేశ్‌లో ఆవుల సంరక్షణ కోసం కొత్తగా సెస్‌ను విధించనున్నారు. దీనికి రాష్ట్ర ముఖ్యమం త్రి యెగి ఆదిత్యనాథ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. 'గో సంరక్షణ సెస్' పేరుతో దీన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆవుల సంరక్షణకు పట్టణ,గ్రామీణ పౌర సంస్థల ఆధ్వర్యంలో తాత్కాలికంగా 'గోవంశ్ ఆశ్రయ్ ఆస్థల్' లను ఏర్పాటు చేసే ప్రతిపాదనలను కూడా మంత్రివర్గం ఆమోదించింది. అన్ని గ్రామాలు, పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పోరేషన్లలో ఆవుల సంరక్షణ కోసం తాత్కాలికంగా షెడ్లు ఏర్పాటు చేయను



న్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కూడా ఒక్కో షెడ్డులో వెయ్యి పశువులకు ఆశ్రయం కల్పించే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎక్సైజ్, ఇతర లాభదాయ కార్పోరేషన్స్ పై 'గో సంరక్షణ సెస్' విదించనున్నట్లు తెలిపారు. చాలామంది రైతులు తమ పశువులను వదిలేస్తున్నారని...ఇలాంటి షెడ్ల వల్ల వాటికి ఆశ్రయం లభిస్తుందని, రోడ్లపై తిరిగే పశువులకు కూడా ఆ శ్రయం కల్పించినట్లవుతుందని చెప్పారు. సంబంధిత విభాగాలు పరస్పర సహకారంతో ఆవుల సంరక్షణ చెస్తారని వెల్లడించారు.

కొండచరియలు విరిగి పడి 15 మంది దుర్మరణం: 20 మంది గల్లంతు, ఇండోసియలో దుర్ఘటన

జకార్తా, జనవరి 2: జావాలోని సిర్నరేస్మి గ్రామంలో కొండచరియలు విరిగి పడిన సంఘటనలో 15 మంది మరణించారు. 20 మంది గల్లంత య్యారు. గతరెండు రోజుల క్రితం జరిగిన ఈ దుర్ఘటనతో గ్రామంలోని పలు ఇళ్లు మట్టిలో సమాధి అయిపోయాయి. ఇల్లూవాకిలీ కోల్పోయిన 60 మంది ప్రజలు తాత్కాలికంగా ఏర్పటు చేసిన ఒక షెల్టర్‌లో తలదాచు కుంటున్నారు. చీకటిపడిపోవడం ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షం మూలంగా సహాయకార్యక్రమాలకు అటంకం కలిగింది.

అప్ఘనిస్థాన్‌లో 27 మంది ఉగ్రవాదుల హాతం ముష్కరుల దాడిలో 15మంది పోలీసుల మృతి

కాబుల్, జనవరి 2: ఆప్ఘనిస్థాన్‌లోని తూర్పు నాన్‌గర హ్వార్ ప్రావిన్స్ అచిన్ జిల్లాలో గల ఐసిస్ స్థావరంపై భద్రతాదళాలు మంగళవారం మెరుపుదాడి చేశాయి. అమెరికా సైనిక హెలికాప్టర్లతో అఫ్ఘనిస్తాన్ దళాలు జరిపిన ఈ సంయుక్త దాడిలో 27 మంది ఉగ్రవాదులు హాతమయా ్యరు. మరోవైపు ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లోని సారేపుల్ ప్రావిన్స్‌లో గల రెండు పోలీసుల శిబిరాలపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో 15 మంది పోలీసులు దుర్మరణం పాలయ్యారు. మరో 21మంది గాయపడ్డారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరగనున్న ఇఫ్‌డి

న్యూఢిల్లీ, జనవరి 2: 2019 సాధారణ ఎన్నికలకు ముందు ఉద్యోగస్తులకు తీపి కబురు ఇవ్వనున్నది కేంద్ర ప్రభుత్వం. ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన వడ్డీ రేటును పెంచే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుత పీఎఫ్‌పై వడ్డీ రేటు 8.55% ఉంది. త్వరలో వడ్డీ రేటు పెంచే అవకాశం ఉందని ఈపీఎఫ్‌కు సంబంధించిన ముగ్గురు ఉన్నతాదికారులు స్పష్టం చేశారు. ఒకవేళ ద్రవ్యోల్బనం కారణంగా పెరిగిపోతే ప్రస్తుత వడ్డీరేటునే కొనసాగిస్తామని తగ్గించే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు ధికారులు.

దేశవ్యాప్తంగా మూసుకున్న అయ్యప్ప దేవాలయాల తలుపులు
అన్నిచోట్లా సంప్రోక్షణకు గురుస్వాముల పిలుపు!

శబరిమలై, జనవరి 2: శబరిమలైలో ఇద్దరు మహిళలు స్వామిని దర్శించుకున్నారన్న వార్త దావానలంలా వ్యాపించడంతో దేశవ్యాప్తంగా అన్ని అయ్యప్ప ఆలయాలను మూసేసినట్టు తెలుస్తోంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్న ఆలయాలను మూసివేయగా, సంప్రోక్షణల అనంతరం శబరిమలలో స్వామి గర్భగుడి తలుపులు తెరిచిన తరువాతనే ఆలయాలను తెరవాలని గురుస్వాములు పిలుపునిచ్చారు. పలు ప్రాంతాల్లో అయ్యప్ప భక్తులు ఆలయాలకు చేరుకుని నిరసనలు తెలియజేస్తున్నట్టు సమాచారం. మహిళలకు దర్శనంపై సామాజిక కార్యకర్తలు హర్ష వ్యక్తం చేస్తుండగా, సంప్రదాయవాదులు, కేరళ మహిళలు మాత్రం తీవ్రంగా మండిపడుతున్నారు.సంబంధించి ఇప్పటికే బీజేపీ చాలా ముందుకు వెళ్లిందని, ఇప్పటికైనా అఖిలేష్ మేలుకోకుంటే నష్టపోవడం ఖాయమని హెచ్చరించారు. ముఖ్యంగా పార్టీలో క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందని, పార్టీ వ్యవహారాల్లో మహిళలకు ప్రాధాన్యం పెంచాలని ములాయం సూచించారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్‌లో మహాకూటమి ఏర్పాటుకు ఓ వైపు అఖిలేష్ యాదవ్ చురకుగా పావులు కదుపుతున్న నేపథ్యంలో ఆయన తండ్రి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

నా కుమారుడి పనితీరు బాగాలేదు: ములాయం

లక్నో, జనవరి 2: పుత్రోత్సాహంతో సలహాగానే ఇచ్చారో, ఆగ్రహంతో చేశారో గానీ, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌పై ఆయన తండ్రి ములాయం సింగ్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమాజ్ వాదీ పార్టీ నేతలు లక్నోలో ఏర్పాటు చేసిన కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ములాయంసింగ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. పార్టీ చీఫ్‌గా అఖిలేష పనితీరు అంత సంతృప్తికరంగా లేదని ములాయం అసంతృప్తి వ్యక్తం చేశారు. తన బాధ్యతలను అఖిలేష్ సరిగ్గా నిర్వర్తించడం లేదని, దీనివల్ల రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ప్రమాద పొంచి ఉందని హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే బీజేపీ చాలా ముందుకు వెళ్లిందని, ఇప్పటికైనా అఖిలేష్ మేలుకోకుంటే నష్టపోవడం ఖాయమని హెచ్చరించారు. ముఖ్యంగా పార్టీలో క్రమశిక్షణ పెంపొందించాల్సిన అవసరం ఉందని, పార్టీ వ్యవహారాల్లో మహిళలకు ప్రాధాన్యం పెంచాలని ములాయం సూచించారు.

సోనియా కుటుంబంతో క్రిస్టియన్ మిచెల్‌కు సంబంధాలు: కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ



న్యూఢిల్లీ, జనవరి 2: అగస్టా వెస్ట్‌ల్యాండ్ రూ.3,600 కోట్ల వివిఐపి హెలికాప్టర్ కేసుకు సంబంధించిన బ్రిటిషర్ క్రిస్టియన్ జేమ్స్ మిచెల్‌తో గాంధీ కుటుంబానికి చారిత్రక సంబంధాలున్నాయని బిజెపి ఆరోపించింది. ఆగస్టా కేసులో కాంగ్రెస్ సొంత లాయర్లతో అవాస్తవ నివేదికలు ఇప్పించిందని, అయినా నిజం వెలుగులోకి వస్తుందన్ని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పార్టీ ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ అన్నారు. కేసు కోర్టు విచారణలో ఉందని ఈ విషయంపై తాన వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పదలుచుకోలేదని మంత్రి అన్నారు. మిచెల్ కుటుంబానికి, గాంధీ కుటుంబానికి విస్తృత సంబంధాలున్నాయని ఎవరో ఒకరు అన్నారు. అయినా ఈ కేసు కోర్టు పరిధిలో విచారణ కొనసాగు తుందన్నదని ఆమె చెప్పారు. లాయర్లను తనను ప్రశ్నిస్తుండగా మిచెల్ ఒక స్లిప్‌ను తన లాయర్ల ద్వారా యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీకి ఇప్పించారని, అందు వల్లే ఈ విషయం వివాదాస్పదమైందని స్మృతి అన్నారు. 'నేను ఇటాలియన్ కాకపోవచ్చు, నా కొడుకు పేరు ఆర్‌తో మొదలవుతుందని' ఉందని ఆమె చెప్పారు. విద్యార్థులు 'జైహింద్, 'జైభారత్' అంటూ నినాదాలు చేశారని, ప్రస్తుతం జనవరి 1 'ఎస్ సర్', 'ప్రెజెంట్ సర్' అన్నారని అందుకు సమాధానం చెప్పాలని గుజరాత్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఆమె అన్నారు. జై హింద్ అనటాన్ని ప్రతి పక్షం వివాదాస్పదం చేస్తుందని జాతి ఉత్సతవాలు జరిగిన జైహింద్ అంటే జాతి ప్రాధాన్యతను గౌరవించినట్లు కదా అని ఆమె అన్నారు. ఈ దేశానికి చెందిన వారు తమ జాతీ యతను గొప్పగా చూపించేందుకు అన్నారని దాన్ని గుజరాత్ ప్రభుత్వం వివాదాస్పదం చేయటం హాస్యాస్పదంగా ఉందని బిజెపి నాయకుడొకరు పేర్కొన్నారు.

ఢిల్లీలో నడుస్తున్న ఆటోలో మహిళపై గ్యాంగ్‌రేప్

న్యూఢిల్లీ, జనవరి 2: దేశ రాజధానిలో మారో దారుణం జరిగింది. నడుస్తున్న ఆటోలో ఓ మహిళపై కొందరు దుండగులు అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం స్పృహ కోల్పోయిన మహిళను ఓ దాబా పక్కనే పడేసి పరారయ్యారు. ఆరుగురు నిందితుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు మరొకరి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఢిల్లీకి చెందిన 42 ఏళ్ళ మహిళ భర్త గురుగ్రామ్‌లోని ఓ కంపెనీలో పని చేస్తుండగా ఐదేళ్ళ క్రితం మరణించాడు. కంపెనీ నుంచి తన భర్తకు డబ్బులు రావల్సి ఉండడంతో సమస్యను పరిష్కరించుకుని డబ్బులు తెచ్చుకునేందుకు మహిళ నక్‌రోలా చౌక్‌లో మధ్యాహ్నం 2:20 గంటల సమయంలో ఆటో ఎక్కింది. ఆమెను ఐఎంటీ-మనేసర్‌కు తీసుకెళ్లాల్సిన ఆటో డ్రైవర్ అంకిత్ ఆమెను మరో ఆటో డ్రైవర్ దీపక్ రూముకు తీసుకువెళ్లాడు. అక్కడ ఇద్దరు కలిసి అత్యాచారానికి పాల్పడ్డారు. రాత్రి 9 గంటలకు ఆమెను ఆటోలో తీసుకెళ్లిన నిందితులు బాదితురాలిని మరో ముగ్గురికి అప్పగించారు. వారందరూ కలిసి అదే ప్రాంతంలో ఆటోను త్రిప్పుతూ అమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం స్పృహ కోల్పోయిన ఆమెను రాంపూరా ఫ్లై ఓవర్ సమీపంలో ఉన్న ఓ దాబా వద్ద పడేసి వెళ్లిపోయారు. స్పృహ కోల్పోయి పడి ఉన్న బాధితురాలని చూసిన కొందరు పోలీసులకు సమాచారం అందిచడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మరొకరి కోసం గాలిస్తున్నారు.



వందేమాతరం గీతం ఆలపించడం తప్పనిసరి కాదు
మధ్యప్రదేశ్ ప్రభుత్వం

మధ్యప్రదేశ్, జనవరి 2: వందేమాతరం ఒక్క రోజు ఆలపించడం వలన దేశభక్తి ఉన్నట్లు కాదని మధ్యప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది. ప్రతి నెల తొలి రోజున వందేమాతరం గీతాన్ని ఆ రాష్ట్ర సచివాలయంలో పాడతారు. అయితే ఇకపై అలాంటి పనికి స్వస్తి పలుకుతున్నట్లు మధ్యప్రదేశ్ సర్కార్ తెలిపింది. 2005 నుంచి రాష్ట్ర సచివాలయంలో నెలలోని తొలి రోజున అక్కడి సిబ్బంది వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ వస్తున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తొలిసారిగా సిబ్బంది వందేమాతరాన్ని ఆలపించలేదు. సిఎం కమల్‌నాథ్ సాధారణ పరిపాలన శాఖ పోర్ట్‌ఫోలియో తన దగ్గరే ఉంచుకున్నారు. ప్రతీ నెల క్రమం తప్పకు ండ పాడే వందేమాతరం ఒక్కసారిగా సచివాలయంలో నిలిచిపోవడంతో విపక్షాలు తమ నోళ్లకు పని చెప్పాయి. సాధారణ పరిపాలన శాఖ పోర్ట్ ఫోలియో సీఎం కమలనాథ్ తన దగ్గర ఉంచుకున్నారు కనుక వందేమాతరం సచివాలయంలో పాడటం ఎందుకు ఆపివేశారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం తనపై ఉందన్నారు బిజెపి అధికార ప్రతినిధి రజనీష్ అగర్వాల్. వందేమాతరం పాడటం నిలిపి వేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సర కానుక ఇచ్చారని ఎద్దేవ చేశారు. వందేమాతరం సచివాలయంలో పాడటం ఎందుకు ఆపివేశారో అని చెప్పేందుకు మంత్రులు అందుబాటులో లేరు. అది పొరపాటు జరిగి ఉంటుందని కొందరు మంత్రులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి మాత్రం మరో వెర్షన్ వినిపించారు. వందే మాతరం సెక్రటేరియట్‌లో పాడటం ఆపేయాలన్న నిర్ణయం వెనుక ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. వందేమాతరం పాడటాన్ని తాము వ్యతిరేకించటం లేదని నెలలో ఒక్కసారి వందేమాతరం పాడి అది దేశ భక్తి అని చెప్పడం తప్పని తాము భవిస్తున్నట్లు తెలిపారు కమల్‌నాథ్. అంతే కాదు వందేమాతరం గీతం పాడనివారు దేశభక్తులు కారా అని ప్రశ్నించారు.

రాముడు దేవుడే కాదు: పుస్తకం రాసిన కన్నడ రచయితపై కేసు



బెంగళూరు,జనవరి 2: రామాయణం అంటే హిందువుల పవిత్రగ్రంథంగా భావిస్తారు. ఆరాధన దైవంగా పూజిస్తారు. ఇలాంటిది ఏకంగా 'రాముడు దేవుడే కాదు... ఎందుకంటే సాధారణ మానవుల్లాగా అతను కూడా అనేక సమస్యలతో సతమతమయ్యాడు'. అని కర్ణాటకకు చెందిన రచయిత కేఎస్ భగవాన్ తన పుస్తకంలో ప్రస్తావించారు. ఈయన కన్నడంలో రామ మందిర యేకే బేడ" (రామ మందిర అవసరం ఏముంది?) అనే పుస్తకం రాశారు. రాముడు అసలు దేవుడే కాదనే అర్థం వచ్చేలా అయన ఈ పుస్తకాన్ని రాశారు. దీనిపై ఓ హిందుత్వ సంస్థ ఫిర్యాదు మేరకు పోలీసులు భగావాన్ కేసు నమోదు చేశారు. మతపరమైన భావాలకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు ఐపిఐసెక్షన్ 295 ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఓ పోలీసు అధికారి వెల్లడించారు.వివాదస్పద పుస్తకంపె హిందుత్వ సంస్థలు భగ వాన్‌పై మండిపడ్డాయి. అయన రాముడ్ని తక్కువ చేసి వర్ణించారని, దేవుడి గురించి అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేశారని విమర్శించాయి. మైసూరు జిల్లాకు జగదీశ్ హెబ్బర్ భగవాన్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందుత్వ సంస్థలకు చెందిన కొంతమంది భగవాన్ ఇంటి ముందు నిరసనలు కూడా చేశారు. మరో వైపు ఈ అంశంపై ముఖ్య మంత్రి కుమార స్వామి మౌనం వహించడంపై కర్ణాటక భాజపా మండి పడుతోంది. భగవాన్‌ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తోంది. రాష్ట్రానికి చెందిన ఓ భాజపా సీనియర్ నేత, ఎమ్మెల్యే ఎస్. సురేశ్ కుమార్ ఫేస్‌బుక్‌లో స్పందిస్తూ... 'భగవాన్ వ్యవహారంలో ప్రభుత్వానికి రెండే దారులున్నాయి. అయన్ను జైలుకు పంపడం లేదా మానసిక అస్పత్రిలో చేర్పించడం వంటివి చేయాలి" అని పోస్ట్ చేశారు.

కొత్తసంవత్సరం జోష్‌లో తప్పును గమనించని ఆస్ట్రేలియా ప్రజలు

ఆస్ట్రేలియా, జనవరి 2: ప్రపంచం మొత్తం 2019 సంవత్సరాన్ని అహ్వానిస్తే ఆస్ట్రేలియా మాత్రం ఘోర తప్పిదం చేసింది. సిడ్నీ హార్బర్ బ్రిడ్జిపై 'హ్యాపీ న్యూఇయర్ 2018' అంటూ పెద్ద సైన్ బోర్డును ఏర్పాటు చేసింది. అయినప్పటికి తప్పును గ్రహించని సిడ్నీ వాసులు అలాగే సంబరాలు చేసుకున్నారు. తప్పు జరిగిపోయిందని, నిజానికి అది 2019 అని తమకు తెలుసని ఆ తర్వాత తీరిగ్గా చెప్పుకొచ్చారు.విద్యుద్దీపాలతో సిడ్నీ హార్బర్ బ్రిడ్జిని శోభాయమానంగా అలంకరించిన అధికారులు 'హ్యాపీ న్యూఇయర్ 2018' అని తాటికాయంత అక్షరాలతో పది లక్షల మంది అక్కడే బాణాసంచా కాల్చి కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఉత్సాహంగా చిందులేశారు. అయితే వీరిలో ఏ ఒక్కరు తప్పును గ్రహించకపోవటం విశేషం. ఆస్ట్రేలియా మొత్తంలో న్యూఇయర్ వేడుకలను ఇక్కడే ఘనంగా నిర్వహించారు. సిడ్నా హార్బర్‌లో జరిగే వేడుకలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. అలాంటిది అక్కడే ఘోరతప్పిదం జరిగినా ఎవరూ గమనించక పోవడం గమనార్హం. చివరికి ఓ వ్యక్తి తప్పును గుర్తించి ట్విట్టర్‌లో పోస్టు చేయడంతో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. అయితే, సిడ్నీ ప్రజలు మాత్రం అది చిన్న తప్పేనంటూ కొట్టిపడేస్తున్నారు.



అమెరికా హామీ నిలుపుకోవాలి: కిమ్ హెచ్చరిక



సియోల్.జనవరి 2: అణ్వాయుధ సామర్థ్యం గల ఉత్తరకొరియా ఇటీవల అమెరికాతో వైరాన్ని తగ్గించుకోని కాస్త నెమ్మదిగా ఉంటోంది. అయితే తాజాగా ఉత్తరకోరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ నూతన సంవత్సర ప్రసంగంలో బాగంగా అమెరికాను హెచ్చరించారు. ఒకవేళ అమెరికా తన హామీలను నిలుపుకోకపోతే, తమ పై ఆంక్షలు ఒత్తిడి చేస్తేం... [illegible] హెచ్చరికలు చేశారు. తమ దేశ సార్యభౌమత్వాన్ని ఆసక్తులను కాపాడుకోవడానికితమకు మరో అవకాశం ఉండదని అన్నారు. అలాగే తాను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను మరోసారి కలవడానికి సిద్ధంగా ఉన్నానని కిమ్ తెలిపారు. ఉత్తరకోరియాపై ఆంక్షలు సడలించాలని కిమ్ డిమాండ్ చేస్తున్నారు. అమెరికా, ఉత్తర కొరియాల మధ్య చర్చల్లో పురోగతి లేకపోవడంపై కిమ్ ప్రసంగంలో అసహనం కనిపిస్తోందని దక్షణ కోరియా మంత్రి ఒకరు తెలిపారు. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గత ఏడాది సమావేశమై చర్చించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఇరువురు నేతలు కొరియా ద్వీపాన్ని అణురహితంగా మార్చే ఒప్పందంపై సంతకం పెట్టారు. ఈ సమావేశం తర్వాత అమెరికా, దక్షణ కొరియాల సంయుక్త సైనిక విన్యాసాలను కూడా నిలిపేశారు.





Career
విద్య-ఉపాధి-వికాసం



జెఇఇ మెయిన్స్‌లో తొలిసారే విజయులు కావాలంటే..

ఏడాదికి రెండుసార్లు జేఈఈ నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత మొదటి సారి మొదటి విడత పరీక్ష జనవరిలో జరగబోతోంది. మొదటి పట్టే గట్టిగా పట్టాల మొదటి ప్రయత్నంలోనే హిట్టు కొట్టు! రెండున్నర నెలల్లో జేఈఈ మెయిన్స్ సన్నద్ధత వ్యూహంఏడాదికి రెండుసార్లు జేఈఈ నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత మొదటి సారి మొదటి విడత పరీక్ష జనవరిలో జరగబోతోంది. మొదటి పట్టే గట్టిగా పట్టాలని సూచిస్తున్నారు నిపుణులు. రాబోయో రెండున్నర నెలల్లో ఏయే అంశాలను ఏ విధంగా అధ్యయనం చేయాలో చెబుతున్నారు. గతంలో మాదిరిగా పరీక్షలో గరిష్ట మార్కులు సాధిస్తే సరిపోదు. ఈ సారి సబ్జెక్టుల వారీగా పర్సంటైల్‌ను లెక్కగట్టి ర్యాంకులు నిర్ణయిస్తారు. అంటే సబ్జెక్టుల ప్రాధాన్యాన్ని గుర్తించాలి. ప్రిపరేషన్ విధానాన్ని మర్చుకోవాలి. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించాలి. జాతీయ విద్యాసంస్థలైన ఎన్ఐటి, ఐఐటీ ఇంజినీరింగ్ ప్రవేశానికి జరిగే దేశవ్యాప్త పరీక్ష జేఈఈ మెయిన్. వచ్చే ఏడాది జనవరి 9,10,11,12 తేదీల్లో తొలి విడత ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహిస్తోంది. రెండోవిడత ఏప్రిల్‌లో జరుగుతుంది. గతంలో ఈ పరీక్ష ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో ఉండేది. ఈ ఏడాది పూర్తిగా ఆన్‌లైన్‌లో మాత్రమే జరుగుతుంది. జనవరిలో పరీక్షకు దేశవ్యాప్తంగా 9.5 లక్షల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులలో పలు సందేహాలు తలెత్తుతున్నాయి. వాటిని నివృత్తి చేసుకొని తగిన పఠన వ్యూహాన్ని రూపొందించుకోవాలి.

2019 జేఈఈ మెయిన్స్‌లో మార్పులేంటి? జేఈఈ మెయిన్‌ను గతంలో సీబీఎస్ఈ బోర్డు నిర్వహించేది. ఇప్పుడు ఎన్‌టీఏ జరపనుంది. ఈ సారి పరీక్ష పూర్తిగా కంప్యూటర్ ఆధారితంపరీక్షను మొదటి విడత రోజుకు రెండు స్లాట్లలో నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల్లో మొత్తం మీద 8 కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఎనిమిది పేపర్లూ వేటికవే విభిన్నంగా ఉంటాయి. అందులోని ప్రశ్నలూ, వాటికిచ్చే ఆప్షన్లను జంబ్లింగ్ చేస్తారు. ప్రతి పరీక్షనూ 360 మార్కులకు నిర్వహిస్తారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ఒక్కోదాంట్లో 30 ప్రశ్నల చొప్పున ఉంటాయి. సరైన సమాధానానికి 4 మార్కులు కాగా, తప్పు సమాధానానికి ఒకరుణాత్మకమార్కు.కొత్తవిధానంలోర్యాంకులుగరిష్టమార్కులాపైమాత్రమేఆధారపడివుండవు.మ్యాథ్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో వచ్చిన మార్కుల పర్సంటైల్‌ను కూడా లెక్కించి ర్యాంకులను ప్రకటిస్తారు. పర్సంటైల్ అనేది ఇతర అంశా లపై ఆధారపడివున్నప్పటికీ ఈ మూడు సబ్జెక్టుల్లో మార్కులను పెంచుకోగలిగితే అది మెరుగైన పర్సంటైల్‌కు దోహదపడుతుంది.

మ్యాథ్స్: ఏం చదవకూడదో తెలియాలిజేఈఈ మెయిన్‌లో మ్యాథ్స్‌ది కీలక పాత్ర. ఇదంతా కాలిక్యులేషన్ ఫార్ములాపై ఆధారపడి ఉంటుంది. తెలుగు రాష్ట్రాల ఇంటర్‌బోర్డు సిలబస్ జేఈఈ మెయిన్ పరీక్షకు ఉన్నా, అందులో ఏయే ఆధ్యాయాలను చదవాలో, వేటిని చదవకూడదో స్పష్టత ఉండాలి. **కాలిక్యులస్:** జేఈఈ మెయిన్‌లో దీని నుంచి సుమారుగా 30శాతానికి పైగా ప్రశ్నలు రావచ్చు.ఎక్కువ శాతం ప్రశ్నలు చాలా వరకు నేరుగా, స్టాండర్డ్ ఫార్ములా బేస్‌డ్‌గాఇస్తున్నారు. అయితేఒకటి, రెండు అప్లికేషన్ ఆధారిత ప్రశ్నలు కూడా వచ్చే వీలుంది. కొద్దిగా ట్విస్ట్ చేసి అడిగే ప్రశ్నలుమాత్రంమాగ్జిమా,మినిమా, డెఫినిట్ ఇంటిగ్రేషన్, ఏరియాస్‌వంటిఅధ్యాయాల నుంచి రావడానికి ఆస్కారం ఉంది. **అల్జీబ్రా:** దీనిలో సుమారుగా 35 శాతం ప్రశ్నలు వస్తాయి. ప్రాబబిలిటీ, కాంప్లెక్స్‌నంబర్స్ వంటి ఆధ్యాయాల నుంచి ఒక మాదిరి ప్రశ్న అడగడానికి ఆస్కారం ఉంది. ఇందులోని బేసిక్ అంశాలపై పట్టు సాధించడం అవసరం. మాట్రిసెస్, డిటర్మినెంట్స్‌పై చాలా సులువైన ప్రశ్నలు వచ్చేటప్పటికీ లీనియర్ ఈక్వేషన్స్‌లో అప్లికేషన్ ఓరియెంటెడ్ ప్రశ్నలు రావచ్చు. అలాగే క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, పర్మ్యుటేషన్స్ అండ్ కాంబినూషన్స్‌పై వచ్చే ప్రశ్నలను ఊహించొచ్చు. ప్రోగెషన్స్ నుంచి అప్లికేషన్ ఓరియెంటెడ్ ప్రశ్నలు అడిగే అవకాశం ఎక్కువ.త్రికోణమితి (ట్రిగనామెట్రీ), వెక్టార్స్, 3డి: వీటి నుంచి 25శాతం ప్రశ్నలు రావోచ్చు. అందులో ముఖ్యంగా హైట్స్, డిస్టెన్స్, ప్రాపర్టీస్ ఆఫ్ ట్రయాంగిల్స్, ట్రిగనామెట్రిక్ ఈక్వేషన్స్, ఇన్‌వర్స్ ట్రిగనామెట్రి అంశాల్లో ఫార్ములాలపై పట్టు, తత్సంబంధిత సమస్యపై అవగాహన పెంచుకోవడం మంచిది. వెక్టార్స్, 3డి రెండింటికీ అనుసంధానం చేయగ లిగిన ప్రశ్నలపై ఎక్కువ దృష్టి సారించాలి. **కోఆర్డినేట్ జామెట్రీ:** దీని నుంచి మిగతా శాతం ప్రశ్నలు వస్తాయి. ముఖ్యంగా టాంజెంట్, నార్మల్స్ అప్లికేషన్స్ అన్ని అంశాలపై, స్టాండర్డ్ ఫార్ములాలపై ఎక్కువ దృష్టి సారించాలి. కానిక్ సెక్షన్ల నుంచి కనీసం 2 ప్రశ్నలుంటాయి. కాబట్టి ప్రతి అంశాన్నీ చూసుకోవాలి. **ముఖ్యమైన అధ్యాయాలు:** గత ఏడాది జేఈఈ మెయన్ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్రశ్నపత్రాలు, అందులోని ప్రశ్నల సరళినికూడాపరగణనలోకితీసుకుంటేప్రశ్నలువచ్చేఆస్కారమున్న అధ్యాయాలు.బైనామియల్‌థీరమ్,మ్యాట్రిసెస్,డిటర్మినెంట్స్,లీనియర్‌ఈక్వేషన్స్‌క్యాడ్రాటిక్ ఈక్వే షన్స్, సీక్వెన్సెస్ అండ్ సిరీస్, సెట్స్,రిలే షన్స్, సర్కిల్స్, కానిక్ సెక్షన్స్, త్రీడైమెన్షియల్ జామెట్రీ, లిమిట్స్, కంటిన్యు టీ, డిఫరెన్షియబిలిటీ, మాగ్జిమా, మినిమా, మొనోటానిసిటీ, మీన్ వాల్యూ థీరమ్స్, ఇన్‌డెఫినిట్, డెఫినిట్ ఇంటి గ్రేషన్స్, ఏరియాస్, డిఫరెన్షియల్ ఈక్వేషన్స్, ట్రిగనామెట్రిక్ ఈక్వేష న్స్, హైట్స్, డిస్టెన్స్, పర్మ్యుటేషన్స్, కాంబినేషన్స్, ప్రాబబి లిటీఇందులో అత్యధికంగా మన తెలుగు రాష్ట్రాల ఇంటర్ బోర్డు రెండో సంవత్సరంలోని అధ్యాయాలే ఉన్నాయి. కాబ ట్టి, ఇంటర్ రెండో ఏడాదిలోని అకాడమీ పాఠ్యపుస్తకాలపై గట్టి పట్టు సాదిస్తే చాలు మెరుగైనఫలితాన్నిపొందవచ్చు.ఈఅధ్యాయాలపై సుమారు 120 మార్కులకు పైగా సాధించ డానికి ఆస్కారం ఉంటుంది. ఈ మార్కులతో మ్యాథ్స్‌లో మంచి పర్సంటైల్ వస్తుంది. అది మంచి ర్యాంకును పొంద డానికి మార్గాన్ని సులభతరం చేస్తుంది. ఫిజిక్స్.ఇంటర్ రెండో సంవత్సర సిలబస్ నుంచే ఎక్కువ ప్రశ్నలురావడానికిఅస్కారం ఉంది. సాధారణంగా వచ్చే రెండు నెలల కాలవ్యవధిలో ప్రతి విద్యార్థీ ఇంటర్ సిలబస్‌పై కచ్చితంగా దృష్టిపెడతారు. కాబ ట్టి దానిని కొంతమేరకు ఈ ఆబ్జెక్టివ్ విధానంలోకి మార్చుకోగలిగితే ఫిజిక్స్‌లో మంచి మార్కులతో పాటు మంచి పర్సంటైల్‌ను కూడా సాధించవచ్చు. **కెమిస్ట్రీ:** ఒకటే తీరు పనికి రాదుఫిజికల్, ఆర్గానిక్, ఇనార్గానిక్ విభాగాలకు ఒకేరకమైన సన్నద్ధత పాటించడం సరికాదు. స్వల్ప మార్పు ఉండాలి. ప్రతి ప్రశ్నకు సగటున 2 నిమిషాలు ఉంటుంది. దాదాపుగా సగం ప్రశ్నలు తేలికగా ఉండోచ్చు. కాబట్టి, చాలా వరకు కెమిస్ట్రీ పరీక్షకు కేటాయించే సమయం విషయంలో సంక్లిష్టత ఉండదు. వెయిటేజీ కొంచెం తక్కువని ఇనార్గానిక్ కెమిస్ట్రీని అశ్రద్ధ చేమొద్దు. ఫిజికల్ కెమిస్ట్రీ, ఆర్గానిక్ కెమిస్ట్రీలపై భయం ఉన్నవారు ఎక్కువ ఇనార్గానిక్ కెమిస్ట్రీపై దృష్టి సారిస్తే మంచి ఫలితం పొందోచ్చు. ఫిజికల్ కెమిస్ట్రీ దాదాపుగా ఫిజిక్స్‌ను పోలి ఉంటుంది. దీనికోసం ప్రత్యేకమైన సూత్రాలు ముఖ్యమైన ఫార్ములాలతో కూడిన పత్ర్యేకమైన నోట్స్ తయారు చేసుకుని సంబంధిత న్యూమ రికల్స్‌ను సాధన చేయడం మంచిది. ఇందులో స్టైకోమెట్రి గణనాలు, అయానిక్ సమతాస్థితి అంశాలపై కఠినమైన అను వర్తనాలు ఉంటాయి. ప్రయోగశాల విధానాలకు సంబ ంధించిన ప్రశ్నలు కూడా వచ్చే అవకాశం ఉంటుంది.కాబట్టి, వీటిపై దృష్టిసారించడం మరచిపోవద్దు.కర్బన రసాయన శాస్త్రానికి సంబందించి వారంలో కనీసం 4 రోజులు, రోజుకు గంట చెప్పున మననం చేసుకోవాల్సిన అంశాలు.నేమ్‌డ్ రియాక్షన్స్, సంకలన చర్యలు -వాటి రకాలు, ప్రతిక్షపణ చర్యలు, రకాలు, చర్యా మాధ్యమికాలు, వాటి రకాలు వీటిని ఉదాహరణలతో సాధన చేయాలి.చైన్డ్ రియాక్షన్ ఇచ్చినపుడు వాటిని విశ్లేషించి పదార్థాలు కనుక్కోవడం, చర్యలు రాయ గలగడం వంటి అంశాలపై మరింత అవగాహన పెంచుకోవడం మంచిది.ముఖ్యమైన అధ్యాయాలు:అయానిక్ ఈక్విలిబ్రియమ్, కొలిగేటివ్ ప్రాపర్టీస్, ఎలక్ట్రో కెమిస్ట్రీ, కెమికల్ బాండింగ్, పి-బ్లాక్ ఎలిమెంట్స్, కో ఆర్డినేషన్ కాంపౌండ్స్, జనరల్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, హైడక్ష కార్బన్స్, ఫినాల్స్, బయోమాలిక్యూల్స్, కెమికల్ ఈక్విలిబ్రియమ్, థర్మోడైనమిక్స్, కెమికల్స్ కైనెటిక్స్, ప్రాక్టికల్ ఇనార్గానిక్ కెమిస్ట్రీ.

హైదరాబాద్ యూనివర్సిటీలో కోర్సులు

ప్రపంచంలో విద్యకున్న విలువ దేనికీ లేదనే చెప్పాలి. అన్ని దానాల్లోకెల్లా విద్యాదానం గొప్పది. నలుగు రికి పంచితే తరిగే ది ధనం. పెరిగేది విద్య. అంతగొప్ప స్థానం ఉన్న విద్యలో మామూలు డిగ్రీలు పిజీలు సరిపోయే రోజులు పోయాయి. ప్రత్యేక కోర్సులు చేస్తేనే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. అలాంటి తరుణంలో దేశంలోని యూనివర్సిటీల్లో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అందించే వివిధ కోర్సులను తెలుసుకుందాం.



యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రఖ్యాతిగాం చినది యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్.1974లో దీనిని ప్రారంభించారు. ఇందులో 12 స్కూల్స్ ఆఫ్ స్టడీస్‌లో 46డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ యూనివర్సిటీ 150 ప్రోగ్రామ్స్‌ను అందిస్తుంది. అంతేకాకుండా ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పిజి ప్రోగ్రా మ్స్‌ను ఆఫర్ చేస్తున్నది. అందిస్తున్న కోర్సులు: ఇంటిగ్రేటెడ్ ఐదేండ్ల ఎంఎ/ఎమ్మెస్సి, ఆరేండ్ల ఇంటింగ్రేటెడ్ మాస్టర్ ఆఫ్ ఆప్టోమెట్రీ, హ్యూమా నిటీస్‌లో హిందీ, తెలుగు, లాంగ్వేజ్ సైన్సెస్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంఎ, సోషల్‌సైన్సెస్‌లో ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, ఆంత్రోపాలజీలో ఇంటిగ్రేటెడ్ ఎంఎ, ఎమ్మెస్సి, ఎంసిఎ, బిజినెస్ అనలిటిక్స్‌లో ఎంబిఎ, హెల్త్‌కేర్ అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో ఎంబిఎ, ఎంఎ, ఎడ్యుకేషన్, ఎంపిఎడాన్స్ , ఎంపిఎ థియేటర్ ఆర్ట్స్, ఎంఎఫ్ఎ, మాస్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, ఎంఇడి, పిజి డిప్లొమా, ఎంటెక్, జెఇఇ స్కోర్ ద్వారా ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్, ఎంఫిల్, పిహెచ్‌డి, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, బయోటెక్నాలజీలో ఇంటిగ్రేటెడ్ఎమ్మెస్సి/పిహెచ్‌డి. **ఎంపిక విధానం:** యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశపరీక్షద్వారా, **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

బార్క్‌లో మెడికల్ పోస్టులు


ముంబయిలోని బాబా అణు పరిశోధన కేంద్రం కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.



పోస్టు-ఖాళీలు: మెడికల్/ సైంటిఫిక్ ఆఫీసర్(విభాగాలు-డెంటల సర్జన్, సైకియాట్రి, జిడిఎంఒ)-08 సైంటిఫిక్ అసిస్టెంట్ (మెడికల్ సోషల్ వర్కర్)-01 ఫార్మాసిస్ట్-02 టెక్నిషియన(సిఎస్ఎస్‌డి,ఎక్స్-రే/రేడియోగ్రఫీ)-02 **అర్హత:** పోస్టును బట్టి హెచ్ఎస్సీ, సంబంధిత విభాగంలో ట్రేడ్ సర్టిఫికెట్, డిప్లొమా, పిజి, ఎంబిబిఎస్, ఎండిఎస్, ఎండి/ డిఎన్‌బి ఉత్తీర్ణత, పి అనుభవం ఉండాలి. **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ తేదీలు:** 2-1-2019 నుంచి 25-1-2019 **వెబ్‌సైట్:** www.barc.gov.in

ఆంధ్రప్రదేశ్ లో జూనియర్ లెక్చరర్లు,

ఆంధ్రప్రదేశ్ లో జూనియర్ లెక్చరర్లు, వ్యవసాయ అధికారులు తదితర పోస్టుల భర్తీకి



ఎపిపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూనియర్ లెక్చరర్లు237, వ్యవసాయ అధికారులు-27, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులు-20, సహాయపౌర సంబంధాల అధికారుల పోస్టులు-15, అసెంబ్లీ, సచివాలయంలో అసిస్టెంట్ తెలుగు ట్రాన్స్‌లేటర్ పోస్టులు రెండు భర్తీ కానున్నాయి. ఇతర వివరాలకు ఎపిపిఎస్సి అధికారిక వెబ్ సైట్ చూడవచ్చు.

వెబ్‌సైట్: https//psc.ap.gov.in/

సమయాన్ని సద్వినియోగం చేసుకోండిలా

అన్ని పనులు సమయంతోనే ముడిపడి ఉంటాయి.అలాంటి సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ఏంటో చూద్దాం. సమయానికి ఉన్న విలువ ఏమిటి? మీ సమయాన్ని మీరు ఎంత గొప్పగా,ఎంత ఎఫెక్టివ్‌గా ఉపయోగించుకునే వీలుంది. మీకున్న సమయాన్ని బట్టి మీజీవిత లక్ష్యాన్ని మీ జీవితల లక్ష్యాన్నిబట్టి మీకున్న సమయాన్ని బ్యాలెన్స్ చేసుకోవగం ఎలా? గోల్ సెట్టింగ్, పర్సనల్ ప్లానింగ్, సంక్లిష్టమైన సందర్భాలలో పథకం ప్రకారం టైమ్ మేనేజ్‌మెంట్ చేయడం ఎలా? వెయిట్ చేసే సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి? ప్రయాణాలలో కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకోవటంలో మెళకువలేమిటో? ఫాస్ట్‌రీడింగ్ ద్వారా సమయాన్ని సేవ్‌చేసుకోవడం ఎలా? వృధాగా సమయాన్ని గడపకుండా ఎలా జాగ్రత్తపడాలి? జీవితమనే పరుగుపందెంలో అందరికన్నా ముందుండాలన్న తపన ఉన్నవారే ఓ గుర్తింపుతెచ్చుకోగలుగుతారు. ఇంతమందితో పోటీపడి నెంబర్‌వన్‌గా ఉండగలమా? అన్న సందేహంతో కనీసం ప్రయత్నం కూడా చేయనివారు. "బావిలో కప్పల్లా"అలానే ఉండిపోతారు. ఎదుగూబొదుగూ లేకుండా. .జీవితమంటే అదొకరణరంగం. ప్రతీక్షణం శతృవుల్ని జయిస్తూ ముందుకు వేయటమే యుద్ధనీతి. అలానే జీవితంలో అందరినీ దాటుకుంటూ ముందడుగు వేసి నంబర్‌వన్‌గా నిలవటమే జీవితపరమావధి కావాలి. టైం మేనేజ్‌మెంట్‌కు కొన్ని సూచనలు. నాకు టైంలేదు. అని ఎవరైనా అంటే వారికి సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ఏమాత్రం తెలియదని టైం మేనేజ్‌మెంట్ వారికసలు తెలియదని మనం గ్రహించాలి. టైంతో పరిగెత్తే సమర్థత ఉన్నవారు చరిత్రలో తమకంటూ ఓ గుర్తింపును సంపాదించుకోగలరు. కేవలం తన రైలు ప్రయాణ సమయంలోనే ఓ అపురూప గ్రంథాన్ని రాశారు మైకేల్‌గిల్బర్ట్‌అన్నన్యాయవాది. ఆయనకు ఆ సమయాన్ని కూడా వృధాచేయటం ఇష్టం ఉండదు. చాలామంది ప్రముఖులు తమ ప్రయాణ సమయ ంలో కూడా ఫైల్స్ చూడటం, మంచి పుస్తకాలు చదవటం, భవిష్యత్తుపై ఆలోచించటం చేసా_రే తప్ప ఆ సమయాన్ని కూడా వృధా చేయరు. మీకు మీరు 24 గంటల కాలంలో ఎంతకాలం పనిచేస్తున్నారో ఎంతకాలాన్ని ఏఏ వ్యాపకాలకు ఉపయోగిస్తున్నారో ఓరెండు నెలలు డైరీ ఖచ్చితంగా నిమిషాలతో సహా రాసుకోండి. రెండునెలల తర్వాత 120 రోజుల్లో అంటే 2880 గంటల్లో ఏఏ పనికి ఎన్ని గంటలు ఉపయోగించాలో మొత్తం కూడండి. సగటున లెక్కిస్తే యావరేజ్‌న రోజుకు 10 గంటలు మీరు మీ జీవన ప్రగతికోసం పనిచేస్తున్నట్లయితే ఈ సమయాన్ని పెంచుకుని 12, 14,16 గంటలు చేసే ప్రయత్నం చేయండి.



అంతకు తక్కువ కాలాన్ని మీజీవితం కోసం మీరు వినియోగించుకుంటుంటే టైం మేనేజ్‌మెంట్ సూత్రాలు తప్పక నేర్చుకుని ఆచరణలో పెట్టండి. ఒకరోజుకు ఉదయం ఆరు గంటల నుండి రా త్రి 11 గంటల వరకు గంట గంటకు ఏం చేయాలో పథక రచన చేసుకొని ప్రయత్నం చేస్తే మీకుమీరే ఆశ్చర్యపోతారు. అయ్యో రోజులో నేనెంత తక్కువ కాలాన్ని వినియోగించు కుంటు న్నానా అని దుఃఖపడతారు. కావాలంటే ప్రయ త్నించి చూడండి. ఏ రోజు కారోజు మీరు చేయవలసిన పనుల్లో మోస్ట్ ఇంపార్టెంట్, మోస్ట్ అర్జంట్, నార్మల్ అర్జంట్, ఇంపార్టెంట్ కానివి, అర్జంట్ కానివి, మూడు రకాలుంటాయి. వీటిని క్రమపద్ధతిలో విభజన చేసి ముందుగా మోస్ట్ అర్జంట్, మోస్ట్ ఇంపార్టెంట్ పనులు ఆపైన నార్మల్ అర్జెంట్ నార్మల్ ఇంపార్టెంట్ పనులు చేయాలి. ఇంపార్టెంట్ కానివి,అర్జంట్ లేనివి అయిన పనుల్ని ఎంత వీలయితే అంత వాయిదా వేశారంటే రోజులో మీకు టైం చాలా ఉంటుంది. ఈ టైంను మరిన్ని పనులు చేయటానికి చేసేపనుల్ని మరింత క్వాలిటీతో చేయటానికి ప్రయత్నించండి. టైంను మీరు హండ్రెడ్ పర్సెంట్ సద్వినియోగపరచుకోవాలంటే ముందుగా మీరంటూ ఒగోల్ సెట్ చేసుకోవాలి. కనీసం ఈ సారి పరీక్షలలో అయినా తొలి పది ర్యాంకులలో ఒకటి నాది కావాలి. అని విద్యార్థి గోల్ సెట్ చేసుకోవాలి. ఈ సంవత్సరం ఒకకోటి టర్నోవర్ చేయగలిగా నెక్స్ట్ ఇయర్ ఒకటిన్నర కోటి టర్నోవర్ చేయగలిగాలి అని వ్యాపారి గోల్ సెట్ చేసుకోవాలి. ఇలా మీరు ఎంచుకున్న రంగంలలో మిమ్మల్ని మున్ముందుకు నడిపించే విధంగాముందుగాఒగోల్‌సెట్‌చేసుకోవాలి.సెటట్‌చేసుకునన గోల్‌కోసం దానిని సాధించడానికి ప్రణాళికను తయారు చేసుకోవడం దానిని తూచా తప్పకుండా పాటిస్తూ నవశకానికి నాంది పలుకుతూ యువశంఖారావాన్ని మోగించ తలచిన యువతీ యువకులం దరికీ ఈ పుస్తకం నిండా మిమ్మల్ని అందలమె క్కించే అంశాలే ఆకాశవీధిలో కోట్లాది తారల నడుమ వెలుగులు విరజిమ్మే చందమామలా జీవితంలో మీరు కోటిమందిలో ఒక్కరుగా నిలిచేందుకు మీకు ఉపకరించే ఉపాయాలివి. ఆచరించడం మీ వంతు. వీటన్నింటిలో మీరు చేస్తున్న పొరపాట్లను తెలుసుకొని వాటిని మరల తిరిగి చేయకుండా ముందుకు నడుస్తారని ఆశిద్దాం.

ఎపిలో గ్రూప్స్, అధ్యాపక పోస్టులు

ఆంధ్రప్రదేశ్ సివిల్, పోలీస్, ట్యాక్స్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, మునిసిపల్ కమిషనర్ సబార్టినేట్, రెవెన్యూ సబార్టినేట్ సర్వీసులు, సాంకేతిక/ కళాశాల విద్య తదితర శాఖల్లో వివిధ పోస్టుల భర్తీకి డిసెంబరు 31 న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏడు నోటిఫికేషన్లను విడుదల చేసింది.

పోస్టులు-ఖాళీలు: గ్రూప్ 1 సర్వీసులు- 169, గ్రూప్ 2 ఆఫీసర్-446, పాలిటెక్నిక్ లెక్చరర్-405, డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు-308. ఫిషరీస్-10 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీరింగ్-ఏ5మొత్తంపోస్టులు-1386 **అర్హతలు:** పోస్టును అనుసరించి ఏదైనా డిగ్రీ లేదా సంబంత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ, డిప్లొమా, పిజి, నెట్/స్లెట్/ స్లేట్, పిహెచ్‌డి తదితర కోర్సుల్లో ఉత్తీర్ణులై ఉండాలి. పోస్టుల వారి ఆన్‌లైన్ దరఖాస్తు **చివరితేదీలు:** గ్రూప్1 సర్వీసులు- జనవరి 28, గ్రూప్ 2 ఆఫీసర్-జనవరి31, డిగ్రీ కళాశాల ఆధ్యాపకులు-ఫిబ్రవరి26, పాలిటెక్నిక్ లెక్చరర్-ఫిబ్రవరి 27, ఫిషరీస్ డెవలప్ మెంట్ ఆఫీసర్/ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ 08 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ -ఫిబ్రవరి12 **వెబ్‌సైట్:** www.barc.gov.in

నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్ 2019

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్, యూనివర్సిటీ ఆఫ్ ముంబయి- డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆటామిక్ ఎనర్జీ సెంటర్ పర్ ఎక్సలేన్స్ ఇన్ బేసిక్ సైన్సెస్ సంస్థల్లో బేసిక్ సంస్థల్లో బేసిక్ సైన్సెస్ (బయాలజీ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్ (నెస్ట్) 2019 ప్రకటన విడుదలైంది. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ **తేదీలు:** 7-1-2019 నుంచి 11-3-2019 వరకు ప్రవేశ **పరీక్ష తేది:** 1-6-2019, **వెబ్‌సైట్:** www.spmvv.ac.in.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

తిరుపతిలోనిశ్రీపద్మావతిమహిళావిశ్వవిద్యాలయం- దూరవిద్యా విధానంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. కోర్సులు: పిజి-ఎంఎస్సీ(మాథ్స్, జువాలజీ) ఎంఏ (కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, ఎకనామిక్స్, ఇంగ్లీష్, తెలుగు, మ్యూజిక్ ఉమెన్ స్టడీస్) ఎంకాం, పిజి డిప్లొమా (ఫ్యామిలి అండ్ హెల్త్ కౌన్సెలింగ్, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పబ్లిక్ రిలేషన్స్) డిప్లొమా (మూజిక్) **అర్హత:** కోర్సులను బట్టి పదోతరగతి, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సు



సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఆఫ్‌లైన్ **దరఖాస్తుకు చివరితేదీ:** 31-3-2019 **వెబ్‌సైట్ :** www.spmvv.ac.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.com

నివారించదగ్గ నేరాలపై కానరాని శ్రద్ధ!

- చోరీలను సులభంగా నివారించే అంశాలపై దృష్టి సారించని పోలీసులు
- సంపన్నుల ఇళ్లలోనూ తూతూ మంత్రం భద్రత...సులభంగా ఇళ్లలోకి ప్రవేశిస్తూ దోచుకుంటున్న దొంగలు
- అత్యాశాపరుల కారణంగా పేట్రేగి పోతున్న వైట్ కాలర్ నేరగాళ్లు...ఈ తరహా నేరగాళ్లకు కఠిన శిక్షలు కరువవుతున్న వైనం

డి.మురళీధర్ అమర్‌నాథ్/హైదరాబాద్

రాష్ట్రంలో నేరాలు తగ్గాయని పోలీసు గణాంకాలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా వున్నాయి. పోలీసు గణాంకాలలో మెజారిటీ నేరా లు దొంగతనాలు కాగా ఇందులో కొద్ది పాటి జాగ్రత్తలతో నివారించదగ్గవి 50 శాతానికి పైగా వుండగా ఈ విషయంలో పోలీసులు దృష్టి సారించక పోవడం ఒక ఎత్తయితే వరుస నేరాలు జరుగుతున్నా ప్రజల్లో కూడా మార్పు రాకపోవడం మరో ఎత్తు. పోలీసు పరిభాషలో నివారించదగ్గ నేరాలుగా పరిగణించే పదికిపైగా నేరాల విషయంలో ప్రజలు ఆసక్తి చూపక పోవడం, పోలీసులు కూడా ప్రజలను చైతన్యపరచలేక పోవడంతో నేరగాళ్ల రెచ్చిపోతూ ఎడా పెడా చోరీలకు పాల్ప డుతూ అందినంత దోచుకుంటూనే వున్నారు. ఈ ముఠా దోపిడీలకు పాల్పడ్డ ఇళ్లన్నీ ప్రముఖులవే కావడం విశేషం. ఇందులో కొందరు పేరొందిన వైద్యులు, వ్యాపారులు కూడా వున్నారు. అయితే వీరుంటున్న ఇళ్లకు వెంటిలేటర్లు, కిటికిల గ్రిల్స్ సరిగ్గా లేక పోవడంతో ఇళ్ల యజమానులు లేని సమయంలో దొంగలు సులభంగా వాటిని తొలగించి చోరీలకు పాల్పడ్డారు. ఇటువంటి ఉదంతాలు హైదరా బాద్‌లో అనేకం జరిగాయి. నాణ్యమైన వస్తువు లతో వెంటిలేటర్లు, కిటికీలు, తలుపులను కలిగి వున్న ఇళ్లలో నేరగాళ్లు చోరీలకు పాల్పడడం కష్టంగా మారిందని కూడా పలుసార్లు తేలింది. ఇదే సమయంలో నేరగాళ్లకు అవకాశం ఇవ్వకుండా వుండేందుకు వు న్న మరో అవకాశం ఆటోమేటిక్ అలారం వ్యవస్థ. తాళాలు వేసిన ఇళ్లకు అపరిచితులు వస్తే ఈ అలారం వేగంగా మోగుతుంది. ఉదాహరణకు గత ఏడాది దొంగతనాలనను పరిశీలిస్తే 735గా వుండ గా బడా చోరీలు 3899గానూ, సాధారణ చోరీలు 10548గా వుంది. అంతకు ముందు ఏడాది అంటే 2017లో దొంగతనాలు 790గా వుండగా బడా చోరీలు 4367గానూ, సాధారణ చోరీలు 11977గానూ, దాడుల కేసులు 15168గానూ వున్నాయి. ఇక చిన్నా చితక ఐపిసి కేసులు 2018లో 62,800గా వుండగా అంతకు ముందు ఏడాది వీటి సంఖ్య 62,931గా వుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2018లో నమోదైన కేసులు 102307గా వుండగా అంతకు ముందు ఏడాది ఈ సంఖ్య 116289గా వుంది. ఈ తరహా ఘటనల ను కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నూటికి నూరు శాతం వరకు నివారించే వీలుందని చాలా సంద ర్భాలలో తేలింది. ఉదాహరణకు తాళాలు పగు లగొడుతూ చోరీలకు పాల్పడుతున్న నేరగాళ్ల ఆటకట్టించేందుకు ఇళ్లకు వుండే తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు, తాళాలు, గడియలు దృఢంగా వుంటే నేరగాళ్లు సులభంగా చోరీలకు పాల్పడే అవకాశమే లేదని చెప్పాలి. జంట నగరాలతో పాటు చెన్నై, బెంగళూరులలో చోరీలకు పాల్పడి నగర పోలీసులకు పట్టుబడ్డ ఓ ముఠాను విచారించగా నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. ఈ ముఠా దోపిడీలకు పాల్పడ్డ ఇళ్లన్నీ ప్రముఖులవే కావడం విశేషం. ఇందులో కొందరు పేరొందిన వైద్యులు, వ్యాపారులు కూడా వున్నారు. అయితే వీరుంటున్న ఇళ్లకు వెంటిలేటర్లు, కిటికిల గ్రిల్స్ సరిగ్గా లేక పోవడంతో ఇళ్ల యజమానులు లేని సమయంలో దొంగలు సులభంగా వాటిని తొలగించి చోరీలకు పాల్పడ్డారు. ఇటువంటి ఉదంతాలు హైదరా బాద్‌లో అనేకం జరిగాయి. నాణ్యమైన వస్తువు లతో వెంటిలేటర్లు, కిటికీలు, తలుపులను కలిగి వున్న ఇళ్లలో నేరగాళ్ల చోరీలకు పాల్పడడం కష్టంగా మారిందని కూడా పలుసార్లు తేలింది. ఇదే సమయంలో నేరగాళ్లకు అవకాశం ఇవ్వకుండా వుండేందుకు వు న్న మరో అవకాశం ఆటోమేటిక్ అలారం వ్యవస్థ. తాళాలు వేసిన ఇళ్లకు అపరిచితులు వస్తే ఈ అలారం వేగంగా మోగుతుంది. దీని వల్ల నేరగాళ్లు పారిపోవడం లేదా పట్టుబడడం జరుగుతుంది. ఈ తరహా అలారం వెయ్యి రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లభిస్తున్నాయి. ఇక మూడవది సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం. ఇటీవల కాలంలో ఇది బహుళ ప్రయోజనకారిగా మారింది. చాలా మంది తమ ఇళ్ల లోపలి భాగాలు, బయటి భాగాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇది కూడా నేరగాళ్ల పట్టివేత లో దోహదం చేస్తోంది. ఇక ఒకేచోట పది అంతకు పైగా ఇళ్లు వుంటే అందరు కలిసి సమిష్టిగా అలారం వ్యవస్థను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం. దీనివల్ల నేరగాళ్ల కదలికలను సులభంగా పసిగట్టేందుకు వీలుంటుంది. అపార్ట్‌మెంట్‌లలో వుంటున్న వారు ఈ తరహా జాగ్రత్తలను తీసుకుంటే మేలుంటుంది. ఇక వీటితో పాటు ఇళ్ల తలుపులకు ముందుగా ధృడమైన ఇనుప గ్రిల్స్‌తో వుండే మరో తలుపును ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా అపార్ట్‌మెంట్లలో వుండే వారు, జనావాసాలకు దూరంగా వుండే వారు, ఒంటరి గా వుండే వృద్ధులు, మహిళలు ఈ తరహా ఏర్పా ట్లు చేసుకుంటే అపరిచితులు ఇళ్లలోకి ప్రవేశం చేందుకు వీలుండదు. చోరీలు, దొంగతనాలు, దోపిడీల నివారణకు ఈ తరహా రక్షణ ఏర్పాట్లు చేసుకుంటే చాలా వరకు ఫలితా లు వుంటాయని నిపుణులు చాలా కాలం నుంచి చెబుతూ వస్తున్నారు. చాలా మంది ఈ తరహా ఏర్పాట్లు చేసుకుని నేరాలను నివారించడంతో పాటు నేరగాళ్లను పోలీసులకు పట్టించిన ఉదంతాలు న్నాయి. పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న నేరగాళ్ల హల్‌చల్ మరోరకంగా వుంది. వీటిపైనా పోలీసులు కఠినం గా వ్యవహరించక పోవడం గమనార్హం,

ప్రజల నుంచి కరువైన స్పందన...చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో పోలీసుల వైఫల్యం

ఇక పైన పేర్కొన్న నేరాలను చిన్న పాటి జాగ్రత్తలు, మరికొద్ది పాటి భద్రతా చర్యల వల్ల చాలా వరకు నివారించే వీలున్నా ఆ దిశగా అటు ప్రజల నుంచి ఇటు పోలీసుల నుంచి పెద్దగా స్పందన లేదని చెప్పాలి. నేరాల నివారణలో పోలీసులు ఎంత చేసినా, ప్రజల నుంచి స్పందన లేకుంటే మాత్రం ఫలితం శూన్య మని చెప్పాలి. అలారం వ్యవస్థ, సిసి కెమెరాల లభ్యత, ఇతరత్రా జాగ్రత్తలు ఇటీవల కాలంలో అనేకం అందుబాటులో వచ్చాయి. సొంత ఇళ్లను నిర్మించుకుంటున్న వారిలో మెజారి టీ ప్రజలు కొద్దోగొప్పో సంపన్న వర్గాలేనని అనేక సందర్భాలలో తేలింది. ఈ నేపథ్యంలో నేరాల నివారణకు వీరంతా తమవంతు సహకారం అందించిన పక్షంలో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇక ఈ విషయంలో పోలీసులు కూడా ఆయా ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించాల్సి న అవసరం వుంది. కానీ ఇప్పటి వరకు పోలీసులు ఆ దిశగా పెద్దగా చేసిందేమి లేదనే విమర్శలు వున్నాయి. ఎంతసేపు నేరాలు జరిగిన తరువాత హడావిడి పడడం, నేరగాళ్లను పట్టుకునేందుకు అహర్నిషలు శ్రమించడం తప్పించి అసలు నేరాలే జరగకుండా చేస్తే మంచిగా వుంటుందన్న దానిపై పోలీసులు మరింతగా దృష్టి సారించాల్సి న అవసరం ఎంతైనా వుంది. ఈ క్రమంలోనే ఆఖరుకు పశువులు చోరీ చేసే దొంగలు కూడా పోలీసులను సవాల్ చేసే స్థాయికి ఎదిగారు. ఇక నేరగాళ్లను ప ట్టుకుంటున్న క్రమంలో చోరీ సొత్తు రికవరి పోలీసులకు మరింత సవాల్‌గా మారుతోంది. నేరగాళ్లు పట్టుబడుతున్నా చాలా సందర్భాలలో ఆశించిన మేరకు చోరీ సొత్తు దొరకడం లేదు.

అత్యాశపరుల కారణంగా పెట్రేగిపోతున్న వైట్ కాలర్ నేరగాళ్లు

ఇదిలావుండగా వైట్ కాలర్ నేరగాళ్ల హల్‌చల్ మరో రకంగా వుందని చెప్పాలి. అత్యాశపరులను ఒక పద్ధతి ప్రకారం ఎంచుకుంటున్న వైట్ కాలర్ నేరగాళ్లు ఇదే సమయంలో వారిని నిండా ముంచుతున్నారు. ఎఫ్‌డిలపై అధికవడ్డీ ఆశ చూపడం, చిన్నపాటి పెట్టుబడికి భారీ నజరానాలు ప్రకటించడం, వింత వింత బహుమతులతో మార్కెట్లోకి వస్తుండడంతో చాలా మంది వీటికి ఆశపడుతూ నిండా మునుగుతున్నారు. వైట్ కాలర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు పోలీసు శాఖలో ప్రత్యేకంగా ఓ విభాగం వున్నా బాధితులకు పెద్దగా ఒరిగిందేమి లేదని చెప్పాలి. ఇటీవల కాల ంలో వైట్ కాలర్ నేరగాళ్ల భరితెగింపు మరింత పెరిగింది. ఈ తరహా నేరగాళ్లు పట్టుబడుతున్నా శిక్షలు మాత్రం కఠినంగా పడడం లేదు. వీటిపై పోలీసులు ఇకనైనా తీవ్రంగా దృష్టి సారిస్తే రాబో యే రోజుల్లో అయినా అనేక రకాల నేరాలను నివారించేందుకు అవకాశం వుంటుంది. తద్వారా పోలీసు గణాంకాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గే వీలుంది.

సంక్షేమం కాదు సంక్షోభం మిగిలింది.!

- ఎన్టీఆర్ విద్యోన్నతిపై లబ్ధిదారుల ఆవేదన
- ఇష్టానురాజ్యంగా కేటాయింపులు, కోట్ల నిధులు దుర్వినియోగం

వెలగపూడి సచివాలయం,జనవరి2,ప్రభాతవార్త: సాంఘీక సంక్షేమశాఖ ద్వారా నిర్వహించే ఎన్టీఆర్ విద్యోన్నతి పదకం సంక్షేమానికి బదులుగా సంక్షోభం మిగిల్చిందంటూ లబ్దిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 4,500మంది విద్యార్థులను ప్రతిభా పరీక్ష ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులను ఎంపికచేశారు. వీరికి సివిల్స్ కోచింగ్ ఉచిత శిక్షణతోపాటు నెలకు రూ.12వేలు ఉపకారవేతనంగా అందిస్తామంటూ ప్రకటించి అమలు చేస్తున్నారు. అయితే ఇదే ఆసరాగా ఆయా శాఖల అధికారులు ఎక్కువమంది విద్యార్థులుండడంతో శిక్షణా సంస్థలతో ఒప్పందానికి దిగినట్లు విశ్వసనీయ సమాచారం ఈ కారణంగా విద్యార్థుల ఇష్టాఇష్టాలతో పనిలేకుండా తెలుగుమీడియంలో చదివిన విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో బోధించే సంస్థలకు ఇంగ్లీషు మీడియంలో చదువుకున్న విద్యార్థులకు తెలుగుమీడియంలో శిక్షణ సంస్థలకు సీట్లు కేటాయించడం పలువురు విద్యార్థులకు ఢిల్లీ విద్యాసంస్థలో సీట్లు కేటాయించారు. అయితే అక్కడ రూము అద్దెలు రూ.10వేలకు పైగా ఉండడంతోపాటు ఆహారపు పద్ధతుల్లో చాలా మార్పులుండడంతోపాటు రూములకు అడ్వాన్సులు చెల్లించాల్సి న పరిస్థితి నెలకొంది. దీంతో వారు మాకు హైదరాబాదులో ఉన్న శిక్షణా సంస్థలకు కేటాయించాలని అభ్యర్థలను మొదలయ్యాయి. ఇదే అదనుగా హైదరాబాదులో ఉన్న సరైన అర్హతల్లేని శిక్షణా సంస్థల్లో కేటాయించారు. విద్యార్థులు ఎంపికచేసుకొన్న ఆప్షన్స్‌కు వ్యతిరేకంగా సీట్లు కేటాయించారు. విద్యాసంస్థల నుండి కోట్లాది రూపాయలు లంచాలకు ఆశపడి విద్యార్థులతో చలగాటమాడుతున్నారు. ఈ విషయంపై ఎంపికైన విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు సాంఘీక సంక్షేమ శాఖామంత్రి నక్కా ఆనంద్‌బాబును సచివాలయంలో కలిసి తమ ఆవేదన వ్యక్తంచేశారు. స్పందించిన మంత్రి విద్యార్థులు కోరుకున్న శిక్షణా సంస్థలకు వారిని పంపించాలని ఆదేశించారు. కానీ శిక్షనా సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొన్న ఆయా శాఖల అధికారులు పి.రామారావు, గంధం చంద్రుడు వాటిని మార్పులు చేసే విషయాన్ని పెడచెవిన పెట్టడంతో లబ్ధిదారులు కాళ్ళరిగేలా ఆయా శాఖల కారా ్యలయాల్లో తిరిగి ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మరిముఖ్యంగా సుదూర ప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థినులు ఇక్కడ వారి ఆవేదన చెప్పేందుకు కూడా సాంఘీక సంక్షేమ శాఖ డైరెక్టర్ పి.రామారావు, ఎస్టీ కార్పొరేషన్ కమీషనర్ గంధం చంద్రుడు అందుబాటులో ఉండకపోవడంతో వారు తమ వినతిపత్రాలతో పడిగాపలు కాస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యాలతో ప్రవేశపెట్టిన ఈ పథకం ఈ విధంగా అభాసుపాలు కావడంపై ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా అధికారుల తీరుందని అంతేకాక మార్చుకోవాలని ప్రయత్నంతో విద్యార్థులపై ఇప్పుడు సాంఘీక సంక్షేమశాఖ ద్వారా గతంలో లబ్ధిపొందినట్లు ఉందని బెదిరిస్తున్నారంటూ వాపోతున్నారు. ముందుగా కేటాయించిన శిక్షణా సంస్థల్లో చేరేందుకు ఈ విధంగా వ్యవహరించడం జరుగుతుందని ఈ విషయాలపై ఆయా శాఖల అధికారులపై న్యాయస్థానాలను ఆశ్రయించి తగిన న్యాయం జరిగేవరకు పోరాడతామని అభిప్రాయపడుతున్నారు. పారదర్శక పాలనకు మార్గదర్శకులుగా ఉండాల్సి న ఉన్నతాధికారులు ఈ విధంగా అవినీతికి ఆశపడి తప్పుడు నిర్ణయాలు తీసుకున్న కారణంగా ఏపి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనేది యథార్థం.

జగన్‌పై కత్తిదాడి జరిగితే స్పందించని డీజీపీ ఠాగూర్

- ఈ విషయంపై రాష్ట్రపతి, ప్రధానిని కలుస్తాం
- ఎమ్మెల్సీ వెన్నపూస గోపాలరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వేణుగోపాల్‌రెడ్డి

అనంపురంటౌన్, జనవరి 2 ప్రభాతవార్త: విజయవాడలో ఇందిరాపార్కులో ఆత్మీక సభలో చంద్రబాబును అపరభగీరథుడని ప్లకార్డులు పట్టుకుని పోలీసులు పబ్లిసిటీ చేస్తున్నారని ఇలాంటి పోలీసులు ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, రాష్ట్ర ప్రజలు తలదించుకునేలా ప్రవర్తిస్తున్నారని ఎమ్మెల్సీ వెన్నపూస గోపాలరెడ్డి ధ్వజమెత్తారు. బుదవారం స్థానిక రెండవ రోడ్డులోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. పోలీసులకు టీడీపీ పిచ్చి వుంటే పోలీసు డ్రెస్ తీసేసి పచ్చచొక్కాలను వేసుకోవాలన్నారు. ప్రమోషన్ల కోసం పోలీసులు ఇలా వ్యవహారించడం పద్ధతి కాదన్నారు. ప్రమోషన్ అనేది సీనియారిటీని బట్టి వస్తుందని, సీనియారిటీ లేకుండా ప్రమోషన్లు ఇవ్వడం ఏ ప్రభుత్వానికిసాధ్యం కాదన్నారు. ఆత్మీయ సభలో ఆర్‌పి ఠాగూర్, అనురాధలు వున్నారని వీరి ఆధవర్యంలోనే ఇలా జరిగిందన్నారు. జగన్‌పై కత్తిదాడి జరిగితే ఠాగూర్ ఏ మాత్రం స్పందించలేదన్నారు. జన్మభూమి కమిటీ మెంబర్లు చెప్పిన ప్రకారం ఎండిఓ, ఎమ్మార్వో, పోలీసు స్టేషన్లలో పనులు జరుగుతున్నాయని వైసీపీ వారి గురించి పట్టించుకోవడం లేదని దు య్యబట్టారు. పార్టీలకు అతీతంగా వుండాల్సి న అధికారులు ఒక ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు వడ్డే గోపాలకృష్ణ, రామచంద్రారెడ్డి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, లక్ష్మినారాయణ, నిజామ్, ఆదినా రాయణరెడ్డి, ఎస్‌ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు

- ప్రకాశం జిల్లాలో 30వేల మందికి ఉపాధి కల్పించేందుకు చర్యలు
- మంత్రిశిద్దా రాఘవరావు

దర్శి, జనవరి 2, ప్రభాతవార్త: ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల్ని మోసం చేసిందని, పోలవరం ప్రాజెక్ట్ పనులు వేగవంతంగా జరిగేందుకు రాష్ట్ర స్వంత నిధులను ప్రభుత్వం ఉపయోగిస్తుందని, ప్రకాశం జిల్లాలో 30వేలమందికి ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు జరుగుతున్నాయని, రాష్ట్ర అటవీ,



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రివర్యులు శిద్దా రాఘవరావు

పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రివర్యులు శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. ఈ సభలో గ్రామపంచాయితీలో జరిగిన పనులను పంచాయితి కార్యదర్శి ఆవుల సుధాకర్ నివేదిక చదివి వినిపించడం జరిగింది. పంచాయితి ప్రత్యేక అధికారి హనుమాన్‌బాబు పలువురు లబ్ధిదారులతో ప్రభుత్వ పదకాలను ప్రజలకు వివరింపచేయడం జరిగింది. చంద్రన్నభీమా చెక్కులను, కార్డుదారులకు చంద్రన్నకానుకలను, డ్వాక్రా మహిళలకు బ్యాంక్ రుణాల చెక్కులను పలువురికి ఆదరణ పనిముట్లను మంత్రివర్యులు, కలెక్టర్ అందజేయడం జరిగింది. అదే విధంగా ఆటల పోటీల్లో, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానం కూడా జరిగింది. సభలో మంత్రివర్యులు శిద్దా రాఘవరావు మాట్లాడుతూ రాష్ట్రం రూ.16వేలకోట్ల లోటు బడ్జెట్‌లో ఏర్పడినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సమర్ధవంతంగా నడిపిస్తూ, ఎన్నో సంక్షేమ పదకాలు ప్రజలకు కల్పించడం జరిగిందని వివరించారు. పోలవరం ప్రాజెక్ట్‌ను వేగవంతంగా నిర్మించేందుకు రాష్ట్ర నిధులను ఉపయోగించడం జరుగుతుందని, అలాగే వెలుగొండ ప్రాజెక్ట్ పనులను కూడా త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి రావాల్సి న ఆస్తుల పంపకాలు, విశాఖరైల్వేజోన్, కడప స్టీల్‌ప్లాంట్, విభజన హామీలోని 19 అంశాలను కేంద్రం అమలు చేయలేదని విమరి ్శంచారు. ప్రకాశంజిల్లాలో రూ.20వేలకోట్ల రూపాయలతో 30వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ నెల 9న రామాయపట్నం వద్ద పేపర్‌మిల్లుకు, వాడరేవుకు, ఉద్యానవన యూనివర్శిటికీ, చిరుధాన్యాల పరిశోధనా కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంఖుస్థాపన చేయనున్నారని తెలిపారు. దర్శి నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా రూ.3వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి చేశామని వివరించారు. అభివృద్ధి పనులు చేసిన వారికి ప్రజలు ఎల్లప్పుడూ మద్దతుగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో గెలుపుకు సహకారం అందించాలని అన్నారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ జిల్లా అంతటా జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఒక రోజంతా గ్రామాల్లో ఉండి, ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం జరుగుతందని తెలిపారు. జిల్లాలో 2లక్షల10వేల మందికి రేషన్‌కార్డులు మంజూరు చేశామని, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోయిన వారికి ప్రత్యేకంగా ఈ జన్మభూమి కార్యక్రమంలో రేషన్‌కార్డులు పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించారని తెలిపారు. ఈ నెల 11వ తేదీన రేషన్‌కార్డులు, పింఛన్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని, అలాగే పలు పదకాలను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఉపాధిహామీ పదకం క్రింద రూ.640కోట్లతో 2వేల200 కిలోమీటర్లు సిమెంట్‌రోడ్లు నిర్మించడం జరిగిందని, జిల్లాకు 95వేల ఎన్‌టిఆర్ గృహాలు మంజూరైనాయని తెలిపారు. జిల్లాలో టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో యూనివర్శిటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృదిపదంలో పయనిస్తుందని, దర్శి నియోజకవర్గాన్ని మంత్రి శిద్దా రాఘవరావు ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని ఎంత కాలమైనా ప్రజలు రాఘవరావునే ఎమ్మెల్యే గెలిపించుకోవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎపి ప్రభుత్వంపై కుట్రలు జరుగుతున్నాయ్

- కేంద్రంలో ప్రభుత్వం మారుతుంది
- ఎపికి హోదా వస్తుంది: నటుడు శివాజీ



విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా 10 శాతం అధికారులు వనిచేస్తున్నారని సినీనటుడు శివాజీ ఆరోపిం చారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్తఏడాదిలో ఏపి ప్రభుత్వంపై కొత్తతరహా దాడులకు పాల్పడబోతున్నారని హెచ్చరించారు. చుక్కల భూములు సమస్య రాజకీయ ఎత్తుగడగా మారిందని విమర్శించారు. చుక్కల భూముల వ్యవహారాం లో అధికారులు మంత్రులను సైతం లెక్క చేయకుండా వ్యవహరిస్తునా ్నరన్నారు. చుక్కల భూములను ఈస్టిండియా కంపెనీ రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. చుక్కల భూములు పేరుతో కుట్రలకు తెరలేపారన్నారు. చుక్కల భూముల రైతులను ప్రభుత్వంపైకి ఉసిగొల్పేలా కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. కొందరితో కేసులు కూడా వేయించేలా సిద్దం చేస్తునా ్నరన్నారు. ఏ పార్టీ అధికారంలో వుంటే అధికారులకు ఏం భాధ, వారికి నచ్చకపోతే రాజీనామా చేసి ఇష్టమొచ్చిన పార్టీలో చేరవచ్చు. కొంతరు మాజీ అధికారులు అదే పనిస్తున్నారు కదా! అన్నారు. జగన్‌కు సిఎం కుర్చీ కావాలి. రాష్ట్ర ప్రజలు మాత్రం పట్టవని విమర్శించారు. చుక్కల, చెరువు భూముల పేరిట ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడానికి కుట్రలు చేస్తునా ్నరని ఆరోపించారు. సిఎం హామీ ఇచ్చిన అధికారులు మాత్రం మోకాలడ్డుతున్నారన్నారు. అన్ని ఆధారాలను సిఎంకు అందజేస్తామన్నారు. సంక్రాంతి పండుగలోపు చుక్కల భూముల సమస్య పరిష్కరించకుంటే అధికారుల తీరుపై తాను ఆమరణ నిరసన దీక్ష చేస్తానని హెచ్చరించారు.

కేంద్రం సహకరించకున్నా రాష్ట్రాన్ని చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారు

ఎపి మంత్రి దేవినేని

నందిగామ,జనవరి2,ప్రభాతవార్త: కేంద్రం సహకరించకున్నా రాష్ట్రాన్ని ముఖ్యమం త్రి చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారని ఎపి జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చక.చక జరుగుతుందని, అతి త్వరలోనే గేట్లు ఏర్పాటు చేసి, గ్రావిటీపై నడిపిస్తామన్నారు. నందిగామ మండలం తక్కెళ్ళ పాడు గ్రామంలో బుధవారం సాయంత్రం జన్మభూమి, మన ఊరు కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ లోటు బడెట్ వు న్నా, కేంద్రం అభివృద్ధికి అడ్డుకాలు వేస్తున్నా, రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. కడపులో బిడ్డ పడినప్పటి నుంచి మహాప్రస్తానం వరకు అతనికి అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు వివరించారు. సవాళ్ళను అధిగమించి, దేశంలోనే అత్యంత అభివృద్ధిని సాధించేదిశలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి శ్రమిస్తున్నా రన్నారు. గత ఏడాది రాష్ట్రంలో గణనీయ అభివృద్ధి సాగిందన్నా రు. విజయవంతంగా పట్టిసీమ పథకం ద్వారా గోదావరి జలాలు కృష్ణానదిజలాలతో కలిసి డెల్టాకు చెరుతున్నాయన్నారు. మూడు విడుతలగా డెల్టాలో లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీటి కొరత లేకుండా సాగింద న్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురయినా పోలవరం ప్రాజెక్ట్‌ను ఈ ఏడాది అంతానికిపూర్తిచేస్తామన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వలన నిర్వాసితులయ్యే వారందరికి పునారావాసం కల్పించి తీరుతామన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం వలన ప్రజలందరికి లభం జరుగు తుందని. ఏ ఒక్కరి ప్రయోజనాలకు భంగం వాటిల్ల దన్నారు. కేంద్రం నుంచి పోలవరం నిర్మాణానికి అవ సరమయిన చేయూత నివ్వటానికి కేంద్రమంత్రి నితీన్ గడ్కారి వాగ్దానం చేసారు.



తక్కెళ్ళపాడు గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

ఇప్పటికే కేంద్ర బృందం ప్రాజెక్ట్ నిర్మాణపనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేసింద న్నారు. ప్రభుత్వం ఏటువంటి అరాచకదోరణులను చూస్తూ ఊరుకో దన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలోను అదేరీతిలో ప్రభుత్వం వుందన్నారు. రాజాధాని ప్రాంత అభివృద్ధిలో భాగంగా నందిగామ, మైలవరం, చందర్లపాడు నియోజకవర్గాల రూపురేఖలు మారుతు న్నాయ న్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపనులకు ప్రజల సహకారం అవస రమన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఎదురయ్యే పరిస్థితులు ఇక రోగులకు ఉండవన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయితే పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లోని డ్రైల్యాండ్స్‌కు సాగునీట కొరత ఉండదన్నారు.

రాష్ట్రానికి నరేంద్రమోడీ వస్తుండటంతో చంద్రబాబుకు వణుకు!

- ఆయన జైలు కెళ్లడం ఖాయం
- చంద్రబాబుకు ఇదే చివరి ముఖ్యమంత్రి పదవి
- నెహ్రూ యువకేంద్ర జాతీయ వైస్ చైర్మన్ సోమఘట్ట విష్ణువర్ధన్‌రెడ్డి




మాట్లాడుతున్న నెహ్రూ యువకేంద్ర జాతీయ వైస్ చైర్మన్ సోమఘట్ట విష్ణువర్ధన్‌రెడ్డి

అనంతపురంటౌన్, జనవరి 2 ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు 6వ తేదిన రానుండటంతో చంద్రబాబుకు, టీడీపీ నేతలకు వణుకుపుడుతోందని రాష్ట్రంలో జరిగిన అవినీతిలో చంద్రబాబు జైలు కెళ్లడం ఖాయమని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, నెహ్రూ యువకేంద్ర జాతీయ వైస్ చైర్మన్ సోమఘట్ట విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగం రెడ్డి అంకాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారధి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దకుంట వెంకటేశ్వర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీని విమర్శించందే టీడీపీ నేతలకు నిద్రపట్టదన్నారు. గల్లి నుంచి అమరావతి వరకు ఉన్న నేతలు రోజూ మోదీ జపం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇదే చివరి సీఎం పదవి అని టీడీపీ పార్టీ భూస్థాపితం ఖావడం ఖాయమన్నారు. 17 రాష్ట్రాల్లో బీజేపీ పార్టీ అధికారంలో వుందని 280 మంది పార్లమెంట్ సభ్యులు వున్నారని, బీజేపీ పార్టీ అదిపెద్ద పార్టీ అన్నారు. దేశ ప్రదాని అయిన నరేంద్రమోదీని చర్చకు రావాలని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. స్థాయిని మరిచి చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు. బీజేపీని తిట్టడానికి ప్రజలు కట్టిన పన్నులతో పత్రికా ప్రకటనలిస్తున్నారని ఇలాంటి నీచమైన రాజకీయాలుచంద్రబాబు చేస్తున్నారని దుయ్యబట్టారు. జన్మభూమి-మాఊరు అనే కార్యక్రమం ఐదు విడుతలు పూర్తి అయ్యిందని ప్రజలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించడంలో ప్రభు త్వం విఫలమైందన్నారు. ప్రస్తుత ఎపిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి పదేళ్ల మంత్రిగా చేశారని రాష్ట్ర విభజన సోనియాగాంధీ చేస్తుంటే ఏమీ మాట్లాడలేక పోయారన్నారు. జగన్‌పై కత్తిదాడి జరిగినపుడు ఎయిర్‌పోర్టు మాకు సంబంధించింది కాదని, కేంద్రం పరిధిలో వుందని ప్రకటించారన్నారు. ఇప్పుడు చూస్తూ ఓర్వకల్లు విమానాశ్రమాన్ని జాతికి అంకితం చేస్తామని చెపుతుంటే ఆయనకు మతి భ్రమించిందని తెలుస్తోందన్నారు. తెలంగాణలో మహాకూటమి ఏర్పా టు చేశారని, ఆ ఎన్నికల్లో ఘోర పరాభవం ఎదురైందన్నారు. 2009లో మహాకూటమి ఏర్పాటు చేసి విఫలమ య్యారన్నారు. పోలీసులకు, ప్రజలకు రక్షణ లేదని తాడిపత్రిలో కడప సీఐ అమీద్‌ఖాన్ నిజాయితీగా పనిచేస్తు న్నారని, అలాంటి వ్యక్తిపై దాడి జరుగు తున్నా.. ప్రభుత్వం స్పందిం చలేదన్నారు. దొంగలకు-దోపిడి దారులకు తెలుగు దేశం పార్టీ అండగా నిలుస్తోందన్నారు. పోలవరం ప్రాజెక్టు కేంద్రానికి సంబంధించిందని తానే చేస్తున్నట్లు చంద్రబాబు చెబుతు న్నారన్నారు. కాంట్రాక్టర్లతో కమీషన్లు దండు కోవడం కోసమే పోలవరం ప్రాజెక్టును తన చేతుల్లోకి తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగరాధ్య క్షులు కె.ఎం.శ్రీనివాసులు, అశోక్‌రెడ్డి, బంగారు మల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికా విద్య అభ్యున్నతికి విస్తృత కృషి

- రాష్ట్రస్థాయి సావిత్రీబాయి పూలే అవార్డుకు సంగీతకుమారి

రాప్తాడు, జనవరి 2 ప్రభాతవార్త: బాలికా విద్య అభ్యున్నతికి తనవంతు విస్తృత కృషి చేస్తున్నందుకు మహిళా ఉపా ధ్యాయ అవార్డుకు ఉపాధ్యాయిని సంగీతకు మారి ఎంపికైంది. సావిత్రీ బాయి పూలే జయంతి సంద ర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందిస్తున్నందుకు అంధ్రా యూనివర్సిటీలో మానవ వనరుల, విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివా సరావు చేతుల మీదుగా గురువారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు. అనంత పురం జిల్లా రామగిరి మండలం నసనకోట గ్రామంలో ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సంగీతకుమారి విధులు నిర్వర్తిస్తూ అంగ్ల సబ్జెక్టు టీచర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటికే అందించిన సేవలకు 3 సార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై అవార్డులు అందుకున్నారు. ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన సంగీతకుమారి తాడిపత్రికి చెందిన న్యాయవాది ప్రభుకుమార్‌తో వివాహమైంది. 2002లో ఇంగ్లీషు టీచర్ ఉద్యోగం సాధించిన అమె కర్నూలు జిల్లా సుండిపెంట గురుకుల పాఠశాలలో 2005 వరకు, 2005 – 2013 వరకు శింగనమల కేజీబీవీ, 2014–15 వరకు పేరూరు గురుకుల పాఠశాల, 2015 నుంచి ప్రస్తుతం నసనకోటల పనిచేసు ్తన్నారు. అమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికవడం ఎంతో సగర్వంగా ఉందన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో బాలికా విద్యకు తోడ్పాటున ఒదిస్తున్నాన న్నారు. లింగ వివక్షత, మహిళలపై హింస, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతతకు వ్యతిరేకంగా మహిళా విద్య కోసం పోరాడిన సంఘ సంస్కర్త సావిత్రీ పూలే అన్ని అన్నారు. దేశంలో మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను స్థాపించి ఎంతో మంది విద్యావంతులను చేసిన ఘనత సావిత్రీ పూలేకు దక్కిందన్నారు. దేశంలోనే మహిళా టీచర్‌గా స్త్రీ విద్య కోసం ఎక్కువ కృషిచేశారన్నారు. 1831లో పశ్చిమ మహారాష్ట్రలోని సతారాలో జన్మించిన ఈమె భర్త జో ్యతిబా పూలే వద్దకు విద్య అభ్యసి ంచిందన్నారు. అమె స్ఫూర్తితో తనవంతుగా గురుకుల పాఠశాలల్లో చదువు తున్న బాలికలపై ప్రత్యేకంగా దృష్టిసారించి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటున ఒదిసు ్తన్నానన్నారు.



సంగీతకుమారి, మహాత్మాజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్, నసనకోట, రామగిరి

ఆంధ్ర ప్రజలను వంచించిన ప్రధాని మోడీ: మంత్రి కాలవ

రాయదుర్గం, జనవరి 2, ప్రభాతవార్త: రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అన్యాయం చేసి వంచించారని గ్రామీణ గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఆవరణలో ఒకటి, రెండు వార్డుల బూదూరి రామలక్ష్మి, వగ్గా ఆరూడప్పల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరవ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅథితిగా ప్రాల్గొని ప్రసంగించారు. మంత్రి ముందుగా పట్టణ సమీపంలోని మల్లాపురం లేఔట్‌లో ఎన్టీఆర్ గృహకల్పనలో పేదలకు నిర్మించిన అపార్టుమెంటులోని పక్కా ఇళ్లను కంప్యూటర్‌నందు ఆవిష్కరించి లబ్దిదారులకు కేటాయించారు. అనంతరం మంత్రి సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధికి అన్నివర్గాల పేదల సమస్యల పరిష్కారంకు దోహదపడుతున్న ఆరవ విడుత జన్మభూమి మాఊరు కార్యక్రమంను రాష్ట్ర ప్రజలు పండగలా చేసుకుంటున్నారని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో ప్రజాసమస్యలు 80 నుచి 90 శాతం సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఇది ప్రతి లబ్దిదారుడు గుర్తుంచుకోవాలని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికి మన సిఎంకు ఉన్న అపారమైన అనుభవం, దేశ, విదేశాల్లో ఉన్న పరిచియాలు, పలుకుబడిని ఉపయోగించి అప్పులుతెచ్చి పేదలకు సహాయం చేస్తున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వంకు మనం పన్నులు కడుతున్నప్పటికి ఏపీకి ప్రధాన మంత్రి నిధులు ఇవ్వడంలో స్వార్తబుద్ధిని చూపుతున్నారని కేంద్రంలోని పెద్దలు ఏపీపై కక్షసాదింపు చర్యలకు పాల్పడుతున్నారని మంత్రి ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టం 2013 లోని హామీల అమలు చేయక అడగడుగునా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసోంతందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోగా ఖాతాలకు జమచేసిన డబ్బును కేంద్ర ప్రభుత్వం తిరిగి వెనక్కుతీసుకోవడం చూస్తే ఇది ఎంతవరకు సమంజశమని మంత్రి ప్రశ్నించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో వెనకబడిన జిల్లా అభివృద్ధికి ఇస్తున్న సహాయం ఏపీలోని వెనకబడిన జిల్లాల అనంతపురం, చిత్తూరు, కర్నూలు, కడప, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల అభివృద్ధికి సహాయం చేస్తామని చుసిన చట్టంను కేంద్రంలోని నరేంద్రమోది నాయకత్వంలోని ప్రభుత్వం విస్మరించిందన్నారు. అయిదు సంవత్సరాల్లో రూ. 24350 కోట్ల నిధులు ఇవ్వాలని కోరితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా రూ. 1050 కోట్ల నిధులిచ్చి చేతులు దులుపుకున్నారని మంత్రి అన్నారు. రాజదానికి రూ. 39వేల కోట్లుదాకా ఖర్చవుతుందని కేంద్రంను ఏపీ ప్రభుత్వం కోరితే రూ. 1000కోట్ల నిధులిచ్చి గమ్మనుండిపోయిందిని వెనకబడిన జిల్లాల అభివృద్ధికి రూ. 350 కోట్ల నిధులను ఖాతాకు జమచేసిన కేంద్రం ప్రధాన మంత్రి కార్యాలయం అనుమతులు లేవని తిరిగి వారి ఖాతాకు నిధులను మళ్ళించుకున్నారన్నారు. మనం పన్నుల రూపంలో కట్టే వాటా మాత్రమే ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని ప్రధాన మంత్రి నరేంద్రమోదికి ఇష్టమైన రాష్ట్రాలకు నిధులిస్తారు ఇష్టం లేకపోతే ఇచ్చిన నిధులు తిరిగి వెనక్కు తీసుకుంటారని మంత్రి విమర్శించారు. వెనకబడిన జిల్లాల అభివృద్ధి నిధులను ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణాకు ఎలా విడుదల చేస్తారు ఈ విషయాలు ఏపీ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహకారం అందిచక పోయిన సిఎం చంద్రబాబునాయుడు ప్రజల సమస్యలు పరిష్కరిస్తు సంక్షేమ పథకాలు అమలు పరస్తూ ప్రజాభివృద్ధికి వేల కోట్లు వెచ్చిస్తున్నారని మంత్రి తెలిపారు. రెవెన్యూ లోటును తీర్చడానికి సహకారం ఇస్తామని ఇవ్వలేదు. మనకు అప్పుగా ఇవ్వాల్సిన కేంద్రం ఇవ్వడంలేదు. ఇలాంటివన్నీ లెక్కిస్తే కేంద్రం ప్రభుత్వం ఏపీకి రూ. 90 వేల కోట్ల నిధులు ఇవ్వాల్సి ఉంది. కాని ఇప్పటి దాకా కేంద్రం మనకు ఇచ్చింది రూ.7000ల కోట్ల నిధులు మాత్రమేనని ఒక్క రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ఈ నాలుగేళ్ళలో రూ. 4000ల కోట్ల నిధులు వెచ్చించామని మంత్రి సూచించారు. రాయదుర్గం అభివృద్ధికి శ్రీకారం చుట్టాం బిటిపికి కృష్ణా జలాలు తరలింపుతో గుమ్మగట్ట, రాయదుర్గం మండలాలు సస్యశామలం కావడమే కాకుండా రాయదుర్గం పట్టణం వ్యాపారం రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందని బిటిపికి సాగునీరు తేవడానికి రూ.968 కోట్ల నిధులను మన సిఎం చంద్రబాబునాయుడు మంజూరచేశారని మంత్రి గుర్తుచేశారు. ఇన్ని నిధులు మన నాయకుడు ఇచ్చినందునే రహదార్లు, డ్రైనేజీలు ఏర్పాటుచేసుకుని రాయదుర్గంలో జీవించడం సులువనే నమ్మకం అందరిలో కలగించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.జ్యోతి, వైస్ ఛైర్మెన్ వెంటేశులు, తెదేపా పట్టణ అధ్యక్షుడు పి.రాజు, రాయదుర్గం నియోజకవర్గ ప్రత్యేకాధికారి సెల్వరాజ్, మున్సిపల్ కమిషపర్ షేక్ఇబ్రహీం సాబ్, కౌన్సిలర్లు బళే నాగమణి, పొరాళ్ళు పురుషోత్త, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



బుధవారం రాయదుర్గంలో 6వ విడుత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కాలవ

శ్రీవాసవీ మాత దర్శనీ 2019 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గవర్నర్ నరసింహన్



వాసవి మాత క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్

విజయవాడ, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీ వాసవిమాత దర్శనీ ఆధ్వర్యంలో రూపొందించిన 2019 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఒఎస్ఎల్ నరసింహన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను తన చేతులమీదుగా ఆవిష్కరిస్తున్న పత్రిక ఎడిటర్ వల్లంబొట్ల శ్రీనివాసరావును అభినందించారు. 12 సంవత్సరాలుగా నిరాటకంగా శ్రీవాసవి మాత దర్శిని మాసపత్రికను ప్రచురించడం చాలా ప్రశంసనీయమని గవర్నర్ పేర్కొన్నారు.

ముగిసిన భవానీ మాలల విరమణలు



పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఇఒ కోటేశ్వరమ్మ

ఇంద్రకీలాద్రి, జనవరి 2, ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై గత డిసెంబరు 29 నుండి 5 రోజులుగా కొనసాగుతున్న భవానీల మాల విరమణలు బుధవారం నిర్వహించిన పూర్ణాహుతితో ముగిసాయి. అర్చకులు వేదోక్తంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఇఒ వి.కోటేశ్వరమ్మ దంపతులు, ఛైర్మన్ గౌరంగబాబు, పాలకమండలి పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇఒ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ఆలయ సంప్రదాయాలను అనుసరిస్తూ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించామన్నారు. దుర్గమ్మ దయతో భవానీదీక్షల విరమణ కార్యక్రమం విజయవంతమైందన్నారు. అలాగే భవానీలు ఇంకా ఇంద్రకీలాద్రి పెద్ద సంఖ్యలో తరలివస్తున్నందున మాలవిరమణదారులకోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లు, ఏర్పాట్లను గురువారం కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఉదయం 2 నుండి రాత్రి 11 గంటలవరకు భవానీలకు దర్శనం ఏర్పాటుచేశామన్నారు. ఈ ఐదు రోజుల్లో మొత్తం 5 లక్షలకు పైగా భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి, సిబ్బంది, స్థానాచార్యులు శివప్రసాద్, ప్రధానార్చకుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు కుటుంబంలో ఆనందమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పితాని



బుధవారం జన్మభూమి-మావూరు 6వ విడత కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పితాని

ఏలూరు (ఆచంట), జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: పురిటిగడ్డకు సేవ చేసుకునే అవకాశంగా భావించి ఈ జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ప్రతి ఒక రూ భాగస్వాములు కావాలని రాష్ట్రకార్మిక ఉపాధి కల్పనాశాఖామంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట మండలం పెదమల్లం, కోడేరు, కొడమంచిలి, పెనుమంచిలి గ్రామాల్లో జన్మభూమి-మావూరు 6వ విడత కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత పార్టీలకు అతీతంగా సంక్షేమ పలాలను రాష్ట్రంలో ప్రతీ పేదవాడికి మారుమూల పల్లెల నిరుపేదలకు జన్మభూమి - మావూరు కార్యక్రమం ప్రధాన ఆశయం, లక్ష్యమని ఆయనన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమాన్ని అందించడంలో ప్రభుత్వం ముందున్నదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సంక్షేమం ఏమేరకు అందుతున్నదీకూడా తెలుసుకునేందుకు ప్రతి పల్లెలోనూ జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. సామాజిక పెన్షన్లు, గృహనిర్మాణాలు, ఫీజు రియంబర్స్‌మెంట్, పంటరుణాల మాఫీ తదితర పథకాలను ఆయన వివరించారు. పార్టీ రహితంగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమాన్ని అందుకోవాలనేదే ఉద్దేశ్యమన్నారు. రైతుల సంతోషమే ప్రభుత్వానికి ముఖ్యమని అందుకే ప్రతి రైతు కుటుంబం బావుండాలని వ్యవసాయం లాభసాటిగా నడవాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఎఎంసి ఛైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు, సానబోయిన గోపాలకృష్ణ, బండి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు 'డయల్ యువర్ ఇఒ'

తిరుమల, జనవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ ఎదురైన ఇబ్బందులు, కష్టాలపై తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులు తెలియజేయడానికి 4న శుక్రవారం 'డయల్ యువర్ ఇవో' కార్యక్రమం జరగనుంది. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు భక్తులు ఈ కార్యక్రమానికి 0877-2263261 నంబరుకు ఫోన్‌చేసి తెలియజేయాల్సి ఉంటుంది. అలాగే ఉదయం 10 గంటలకు 2019 ఏప్రిల్ కోటా ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్ల కోటా విడుదల చేస్తారు.

దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి జీరో

- ప్రతిపక్షానికి ఎక్కడా అవకాశం ఇవ్వరాదు

- మనం ముగ్గురు మోడీలతో పోరాడుతున్నాం: సిఎం బాబు

అమరావతి, జనవరి 2, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి జీరోయని ప్రధాని నరేంద్ర మోదీ అమిత్‌షా,కేంద్ర మంత్రులు తెలంగాణలో జోరుగా ప్రచారం చేస్తే కేవలం ఒక్క సీటే దక్కించు కున్నారని రానున్నది ఎన్నికల ఏడాది ప్రతిపక్షానికి ఎక్కడా అవకాశం ఇవ్వరాదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతలకు పిలుపునిచ్చారు. బుధవారం జన్మభూమి మావూరు కార్యక్రమానికి వెళ్ళేముందు ఉండవల్లిలో సీఎం పార్టీనేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దుష్టశక్తులు పార్టీపై రాష్ట్రంపై కక్షకట్టారని రాష్ట్రాని న్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని మోదీ ఏపిని అభివృద్ధికి అడ్డుపడ్డారని మోదీ హుందాతనంగా వ్యవహరించకుండా రాజకీయ కోణంలో ఆలోచిస్తున్నారని ఆయన ఏపి పర్యటనకు వస్తే ప్రజలు నిలదీస్తారని తన పర్యటన రద్దుచేసుకున్నారని రాష్ట్రంలో ముగ్గురు మోదీల పాలనలో కుట్రలు జరుగుతున్నాయని మోదీతోపాటు కేసీఆర్,జగన్లు కీలకపాత్ర వహిస్తున్నారని ఆయన స్పష్టంచేశారు.రాష్ట్రానికి నిధులిస్తే రాష్ట్రం గుజరాత్‌ను మించిపోతుందని అందుకు నిధులు ఇవ్వడంలేదని బాబు స్పష్టంచేశారు. తాను మోదీ ఇద్దరం ముఖ్యమంత్రులుగా పనిచేశామని మోదీ అహ్మదాబాద్‌కు చేసింది ఏమిలేదని తాను హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేశానని ఆయన అన్నారు.అయితే కేంద్రం నిధులు ఇవ్వకుండా అభివృద్ధి ప్రకటనలు ఇస్తున్నారని జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులంతా పదిరోజులపాటు గ్రామాల్లోను, పట్టణాల్లోను మకాం వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నేతలంతా పనిచేయాలని భావితరాల భవిషత్‌పైనే ఎన్నికల ఆధారపడి ఉన్నాయని ఆయన స్పష్టంచేశారు. కేంద్రం ఏపికి ఇవ్వాల్సిన విద్యుత్ నిధులు ఇవ్వడం లేదని పొరుగురాష్ట్రాలైన తెలంగాణ ఏపీలో



కేంద్రప్రభుత్వం అంతచేశాం అభివృద్ధి ఇంతచేశామని ప్రకటనలు ఇస్తున్నారని బాబు ధ్వజమెత్తారు. తెలంగాణలో కూటమి విఫలమైందని జాతీయ స్థాయిలో బిజేపేతర కూటిమి బీటలు పడ్డాయని బిజెపి నాయకులు,అరుణ్‌జైట్లీ వ్యాఖ్యాలు చేయడంపై బాబు మండిపడ్డారు.

ఏమి అభివృద్ధిచేయని తెలంగాణలో కేసీఆర్ 80సీట్లు గెలవగా అభివృద్ధిచేసిన తమ ప్రభుత్వం ఎక్కువ స్థానాలు గెలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఏపిలో తిరిగి అధికారంలోనికి వస్తే కేసీఆర్ తన అసమర్థత బయటపడుతుందని భయపడు తున్నారని కేసుల మాఫీకోసం జగన్‌కు అధికారం కావాలని అందుకే మోదీతోను, కేసీఆర్‌తోను జతకడుతున్నా రని ఆయన ఆరోపించారు.ఇక హైకోర్టు తరలింపుకు గడువివ్వకుండా చెప్పాచేయకుండా తరలించారని బాబు ఆవేదన వ్యక్తంచేశారు.

మత వ్యహారాల్లో బిజెపి జోక్యం చేసుకొంటూ ట్రిపుల్ తలాక్ బిల్లుపై ఒకవిధంగా, శబరిమలైలో ఇంకోవిధంగా బిజెపి మతాలను రెచ్చగొడుతూ బిజేపేతర పాలన రాష్ట్రాల్లో విభ జించి పాలిస్తుందని బాబు ధ్వజమెత్తారు. ఈ తరుణంలో ఏపిలో 25ఎంపీ సీట్లు, 150అసెంబ్లీ సీట్లు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని తమ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోనికి తీసుకెళ్ళాలని ఆ ముగ్గురు వెడీలతప్పుడు ప్రచారాన్నితిప్పికొట్టాలని బాబు పిలుపునిచ్చారు.

రూ.3 కోట్ల బడ్జెట్‌తో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

భక్తులకు సుదర్శనం-సత్వర దర్శనం లక్ష్యంగా ఏర్పాట్లు..'ప్రభాతవార్త'తో ఇఒ ప్రత్యేక ఇంటర్వ్యూ

శ్రీకాళహస్తి, జనవరి 2, ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే 26 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని రూ. 3 కోట్ల బడ్జెట్‌తో నిర్వహించుటకు అంచనాలు రూపొందిస్తున్నట్లు ఆలయ ఇఒ శ్రీ రామరామస్వామి బుధవారం తెలిపారు. గతంలోకన్నా భిన్నంగా ఉత్సవాల్ని నిర్వహించుటకు ప్రణాళికలు సిద్దంచేస్తున్నామని మొదట సిబ్బందితోనూ తరువాత వివిధశాఖల అధికారులతోనూ సమన్వయ సమావేశం జరపనున్నట్లు ఇఒ 'ప్రభాతవార్త'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

'శివభక్తులకు శివరాత్రి పర్వదినాన సుదర్శనం-సత్వర దర్శనం లక్ష్యంగా ఏర్పాట్లు'చేపట్టామని ఆలయఇఒ వివరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుధవారం ప్రభాతవార్త'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఇలా తెలిపారు.

ప్ర.వా: ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల బడ్జెట్ ఎంత?

ఇఒ: దేవాదాయశాఖ గత ఏడాది రూ. 2.4 కోట్లు అనుమతి వచ్చింది. ఈ ఏడాది రూ.3 కోట్లుతో అంచనాలు తయారు చేస్తున్నాము.

ప్ర.వా: మొదటి సంవత్సరం శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. మీ స్పందన ఏమిటి?

ఇఒ: ఇది తనకు శ్రీ జ్ఞానప్రసూనాంబ అమ్మవారు, వాయులింగేశ్వరుడు ఇచ్చిన మహాదవకాశం. ఆ అవకాశం తనకు భోళాశంకరుడు అదించారు. ఇంతకన్నా నాకు సంతృప్తి ఏముంటుంది? ఇది నాపూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నాను.

ప్ర.వా: ఈ ఏడాది ఉత్సవాల్లో ప్రత్యేకతలేమిటి?

ఇఒ: ఒకటేమిటి? ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్నీ కొత్తదనాలే, అన్నీ కనువిందే. భక్తుల భాగస్వామ్యంతో ఆలయంలో అద్భుతమైన అలంకరణలు, బంగారు సొబగులు ఇక ఉత్సవాలకు పది రోజులపాటు స్వామి, అమ్మవార్ల వాహనాలు బంగారుమయం. స్వామి అమ్మవార్లకు ఏడు వారాల నగల అలంకారాలతో కనువిందు.

ప్ర.వా: దర్శనాలకు తీసుకున్న నిర్ణయాలేమిటి?

ఇఒ: ఏ నిర్ణయం తాను స్వతహాగా తీసుకోలేదు. అన్ని ఉన్నతాధికారుల దృష్టికితెచ్చి అనుమతి పొందానని అంతేకాక ఇక్కడ చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి స్థానిక పాలకులు, నాయకులతో ఎప్పటికప్పుడు చర్చించుకుంటూ నిర్ణయాలు తీసుకుంటాము.

ప్ర.వా: దర్శనాలకు సంబందించి నిర్ణయాలేమిటి?

ఇఒ: దర్శనాలకు సంబంధించి గత నిర్ణయాల్ని దృష్టిలో ఉంచుకొని వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం, సత్వర దర్శనంకోసం మహాశివరాత్రి పర్వదినాన 'మహాలఘుదర్శనం' ఏర్పాటుచేసినట్లు రికార్డులున్నాయి. దీనిపై కొన్ని సూచనలు వస్తున్నాయి. ఐతే తప్పక స్వామివిగ్రహం కనబడుతుంది.



శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒ రామరామస్వామి

ప్ర.వా: లింగోద్భవ దర్శనానికి సంబంధించి ప్రతి ఏడాది గందరగోళం కదా?

ఇఒ: అందుకే ఈ ఏడాది ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టమైన చర్యలుతీసుకుంటున్నాము. క్యూలైన్లఏర్పాటులో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాము. 3 క్యూలైన్లలోకూడా భక్తుల్ని అనుమతిస్తాము. కాబట్టి ఎలాంటి ఇబ్బందీ ఉండదు.

ప్ర.వా: భద్రత విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

ఇఒ: ఈ ఏడాది ప్రతి భక్తుడు ఓ నిఘానేత్రంగా ఉంటారు. స్వామి ఉత్సవాలకు భద్రత భక్తులే. వారే సైనికులు. ప్రత్యేక భద్రత ఎందుకు? ఐతే భద్రతకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు స్థానిక అధికారులతో చర్చించి ప్రణాళిక సిద్ధం చేస్తాం.

ప్ర.వా: ఎంతమంది భక్తులు వస్తారనుకుంటున్నారు? వారికి కల్గించే సదుపాయాలేమిటి?

ఇఒ: గత ఏడాది సుమారు లక్షన్నర మంది భక్తులు దర్శనం చేసుకొని ఉంటారని అంచనా ఈ ఏడాది 3 లక్షల మంది భక్తులువచ్చినా ఎలాంటిఇబ్బందీలేకుండా చర్యలుతీసుకున్నాము.

ప్ర.వా: భక్తులకు బస, వసతుల మాటేమిటి?

ఇఒ: భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా బస, సదుపాయాలు కల్పిస్తున్నాము. లోబావిలో టిటిడి నిర్మించిన డార్మెంటరీల్లో బస కల్పిస్తున్నాము. అక్కడ బసచేసే వారికి ఉచిత బస్సులు, అల్పాహారం అందిస్తాము.

ప్ర.వా: అలంకారాల మాటేమిటి?

ఇఒ: ఈ ఏడాది అలంకారాలకు అత్యధిక ప్రధాన్యత ఇవ్వనున్నాము. గతంలోకన్నా భిన్నంగా విద్యుత్ దీపాలంకారాలు ఏర్పాటుచేశాము. ఈ ఏడాది భరద్వాజ తీర్థం, సన్నిధి వీధి, నాలుగు మాడవీధుల్లోకూడా విద్యుత్ దీపాలంకరణ చేపట్టనున్నాము.

ప్ర.వా: ఉత్సవాల్లో ప్రత్యేకత ఏమిటి?

ఇఒ: సమయపాలన. ప్రతిఒక్కరూ రాత్రి ఉత్సవం తిలకించే విధంగా ఏర్పాట్లు, తన మూర్ఖపు భక్తితో ముక్కంటీశుని తన కన్నులను ఇచ్చిన భక్తుడికి అగ్రతాంబూలం ఇచ్చిన వాయులింగేశ్వరుని సేవకు వచ్చే భక్తులకు సుదర్శన భాగ్యం కల్పించుటకు సకలచర్యలు తీసుకోనున్నాము.

ప్ర.వా: క్యూలైన్లలో ఏర్పాట్లు ఏమిటి?

ఇఒ: దూరప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల దర్శనాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాము. శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రతిఒక్కరూ కృషిచేస్తేనే విజయం సాధిస్తాం.

ప్ర.వా: ప్రసాదాల మాటేమిటి?

ఇఒ: దేవాలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలతోపాటు దేవస్థానం విక్రయించే ప్రసాదాలు విరివిగాలభించుటకు ఏర్పాట్లు చేస్తున్నాము. ఏ భక్తుడూ ప్రసాదాలు దొరకలేదనే అసంతృప్తికి గురికాకుండా రెండున్నర లక్షల మంది భక్తులకు సరిపడా లడ్డూ,వడ,పులిహోర ప్రసాదాల తయారీకి నిర్ణయించామన్నారు. క్యూలైన్లలోపసిబిడ్డలకు పాలను సరఫరాచేస్తాము.

ప్ర.వా: పార్కింగ్ మాటేమిటి?

ఇఒ: పార్కింగ్‌కు ఇబ్బంది లేదు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తొలగించిన ఇళ్ల వద్ద సువిశాలమైన స్థలం ఉంది. వాహనాల పార్కింగ్‌కు సువర్ణముఖి నదిలోనూ, జ్ఞానప్రసూనాంబ అతిథి గృహం పక్కన, టూరిస్టు బస్టాండు వద్ద లోబావిలో అవకాశం కల్పించనున్నాము.

ప్ర.వా: భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారా?

ఇఒ: వచ్చే నిరుపేద భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు 13 రోజులపాటు రెండు వేల మందికి భోజన సదుపాయం కల్పిస్తున్నాము. ఇక శివరాత్రి జనజాగరణ రోజు పది వేల మందికి భోజన వసతి కల్పించనున్నాము.

ప్ర.వా: పారిశుధ్యంకోసం ఏంచర్యలు తీసుకున్నారు?

ఇఒ: శివరాత్రి సందర్భంగా ఇక్కడకు వచ్చే భక్తుల సదుపాయంగా పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నాము. గత ఏడాది జిల్లా కలెక్టరే స్వయంగా ఇక్కడ పర్యవేక్షించారు. ఆయన సూచనలు, ఆదేశాలతో చర్యలు తీసుకోనున్నాము. శివరాత్రి సందర్భంగా ప్రజారోగ్యం, పరిశుభ్రత, సుదర్శనంకు ప్రాధాన్యత ఇవ్వనున్నాము. అలాగే మున్సిపల్ అధికారులతో సమన్వయంతో పనులు చేపట్టనున్నాము. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాలు, మరుగుదొడ్లు ఏర్పాటుచేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇక భక్తులువచ్చి స్వామి, అమ్మవార్ల కృపకుపాత్రులు కావాలి.

మార్చి 31నాటికి ప్రాజెక్టులు పూర్తి కావాలి : సిఎం ఆదేశం

- జిల్లాకు మొదటిసారి విచ్చేసిన సిఎంకు ఘనస్వాగతం
- మార్చి 31 లోగా పూర్తి చేయాలని సిఎం ఆదేశం

ప్రభాతవార్త, ప్రతినిధి- పెద్దపల్లి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న సుందిళ్ల బ్యారేజీ, అన్నారం పంప్ హౌజ్ పనులకు సంబంధించిన అన్ని రకాల పనులను పూర్తి స్థాయిలో మార్చి 31 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంబంధిత గుత్తేదార్లను, ఇంజనీర్లను ఆదేశించారు. రెండవసారి ముఖ్యమంత్రిగా ఎన్నికైన అనంతరం జిల్లాకు మొదటి సారిగా వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా కలెక్టర్, అధికారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. సుందిళ్ల బ్యారేజీ ప్రాజెక్టు పురోగతి పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



సుందిళ్ల బ్యారేజీ, అన్నారం పంప్ హౌజ్ పనుల పురోగతిని సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

సుందిళ్ల బ్యారేజీ పరిధిలో 74 గేట్లను అమరిక పూర్తియిందని, 17 కి.మీల మేర ఉన్న ఫ్లడ్ బ్యాంక్ పనులు వేగంగా సాగుతున్నాయని, 89.64 శాతం ఎక్స కవేషన్ పనులు, 76.39 శాతం ఎర్త్ పనులు జరిగాయని, మిగిలినవి జనవరి చివరి నాటికి పూర్తవుతాయని అధికారులు తెలిపారు. అన్నారం పంప్‌హౌజ్ పనులను కూడా సమాంతరంగా వేగంగా చేస్తూ, పిభ్రవరి చివరి దశలో ఉన్నాయని మిగిలిన రెండు మోటార్లు సైతం చెన్నైకి చేరాయని అధికారులు తెలిపారు. ప్రతి రోజు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోసే దిశగా పనులు జరగాలని, తర్వాత పంపుల ట్రయల్ రన్ నిర్వహించాలని, ఈ ఖరీఫ్‌లో రైతులకు ఎట్టి పరిస్థితులలో వ్యవసాయానికి సాగు నీరందాలని, పనుల్లో వేగం పెంచాలని ఆయన అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని, రోజుకు మూడు షిఫ్టుల్లో పనులు జరగాలని సీఎం సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి, ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సబర్వాల్, డిజిపి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు వివేక్, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంతరెడ్డి, దాసరి మనోహర్‌రెడ్డి, శ్రీదర్‌బాబు, రామగుండం పోలీస్ కమీషనర్ సత్యనారాయణ, డిసిపి సుదర్శన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ నరసింహన్‌ను కలిసిన కెటిఆర్



హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ బుధవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌కి పూలమొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌ని కలిసిన వారిలో ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు ఉన్నారు.

ఇక ఆన్‌లైన్‌లో కాలేజీల అఫిలియేషన్: త్వరలో నోటిఫికేషన్

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : రాష్ట్రంలో 2019-20 విద్యా సంవత్సరం నుంచి ప్రైవేటు జూనియర్ కాలేజీల అఫిలియేషన్ (అనుబంధ గుర్తింపు) ఇక ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ వారం రోజుల్లో జారీ చేయాలని ఇటీవల జరిగిన బోర్డు పాలకమండలి సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకు న్నారు. పొరపాట్లకు తావులేకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులను స్వీకరించి ఈ అనుబంధ గుర్తింపు, విచారణ పూర్తి చేయడానికి ఇంటర్‌బోర్డు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈప్రక్రియ చేపట్టి 1600 ప్రైవేటు జూనియర్ కాలేజీలకు గాను విద్యా ప్రమాణాలు కలిగిఉన్న 1300 కాలేజీలకు అఫిలియేషన్‌లు ఇచ్చినట్లు ఇంటర్‌బోర్డు తెలిపింది. ఆన్‌లైన్ అఫిలియేషన్ దరఖాస్తుల స్వీకరణకు 45 రోజుల గడువు విధించే అవకాశాలు ఇంటర్ బోర్డు అధికారులు పరిశీలిస్తున్నారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 20 వరకు జరుగనున్నాయి. ఈ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు ఇంటర్‌బోర్డు ఏర్పాట్లు చేస్తున్నది. 2 లక్షలకు పైడా మంది విద్యార్థులు ఈ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఇంటర్‌బోర్డు నిర్దేశించిన సమయం లోనే ప్రాక్టికల్స్ నిర్వహించాల్సి ఉంటుంది. ప్రాక్టికల్ ప్రశ్న పత్రాన్ని ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు ఇంటర్‌బోర్డు అవకాశం కల్పించింది. పరీక్షలు నిర్వహించిన రోజే మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత అప్‌లోడ్ చేసేందుకు వెబ్‌సైట్ సహకరించదు. పారదర్శకంగా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని కాలేజీ యాజమాన్యాలకు ఇంటర్‌బోర్డు అధికారులు సూచించారు. ట్యూషన్ ఫీజులు చెల్లించకపోవడం వంటి కారణాలతో విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా నిలిపివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్‌బోర్డు కళాశాలల యాజమాన్యాలను హెచ్చరించింది. ఇంటర్‌బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా విద్యార్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

ఎన్ఎండిసి సైంటిస్ట్‌కు డాక్టరేట్

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : ఎన్ఎండిసి సైంటిస్ట్, మినరల్ ప్రాసెసింగ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.వెంకటేశ్వరరావుకు డాక్టరేట్ అవార్డు లభించింది. స్టడీస్ ఆన్ ప్రాసెస్ ఫెసిబిలిటీ అండ్ ప్రొడక్షన్ ఆఫ్ పెల్లెన్ గ్రేడ్ కాన్సర్‌ట్రేట్ ఫ్రం సబ్ గ్రేడ్ ఐరన్ ఓరే కింద తీసీస్ రాసినందుకు జెన్‌టియు కళాశాల నుంచి డాక్టరేట్ లభించింది. రిసెర్చ్ సూపర్‌వైజర్ ప్రొ.ఆర్. మార్కేండేయ ఆధ్వర్యంలో తీసీస్ చేశారు.

పార్టీ మారుతున్నాననే ప్రచారంలో వాస్తవం లేదు:

టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్

హైదరాబాద్, జనవరి 02, ప్రభాతవార్త : తాను టీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నానంటూ వస్తున్న వార్తలు పూర్తి అవాస్తవమని టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ ఖండించారు. ఈ వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల తన స్నేహితుడు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కుమార్తె పెళ్లి వేడుకకు వెళ్లిన అజారుద్దీన్ తన మనసులోని మాటను అదే వివాహానికి హాజరైన సీఎం కేసీఆర్ ముందుంచారనీ, దీనికి ఆయన కూడా సుముఖత వ్యక్తం చేశారన్న ప్రచారం జరిగింది. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం టికెట్‌ను అజారుద్దీన్ ఆశించారనీ, టీఆర్ఎస్ ఈ విషయంలో హామీ ఇచ్చిందనీ, దీంతో త్వరలోనే ఆయన కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో తాను టీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలలో నిజం లేదని ట్విట్టర్ వేదికగా ఖండించారు. కాగా, కాంగ్రెస్ పార్టీ అజారుద్దీన్‌ను మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీకి నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ నుంచి నల్లవెల్లి అశోక్ సస్పెన్షన్

కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న పీసీసీ కార్యదర్శి నల్లవెల్లి అశోక్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనీ, ఆయన సస్పెన్షన్ తక్షణమే అమలులోకి వస్తుం దని తెలిపారు.

తెలంగాణకు ప్రత్యేక హైకోర్టుతో కేసుల సత్వర పరిష్కారం : ఎంపి కొండా

హైదరాబాద్, జనవరి 02, ప్రభాతవార్త : నూతన సంవత్సరంలో తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కావడం హర్షణీయమని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు కావాలని ఆశించిన వ్యక్తులలో తానే మొదటివాడినని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన బుధవారం ఇక్కడ మీడియా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు అంశంపై తాను అనేకమార్లు పార్లమెంటులో ప్రస్తావించాననీ, ముఖ్యంగా జనవరి 2016న ఎన్ఐఐటి బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా టెక్నాలజీ అందరికీ ఉపయోగపడాలనీ, ప్రభుత్వ సంస్థలతో పాటు కేసుల పరిష్కారానికి కూడా తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. పార్లమెంటులో చర్చల సందర్భంగా ఎటువంటి అంశంపైనా మాట్లాడటానికి తనకు కేటాయించిన సమయంలో ప్రత్యేక హైకోర్టు అంశాన్ని ప్రస్తావించడం మరచిపోలేదని స్పష్టం చేశారు. 2016లో ఆగస్టులో రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ సవరణ సందర్భంగా, 2017లో ప్రవేశపెట్టిన అడ్మిరాలిటీ బిల్లు చర్చలో పాల్గొన్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు అవసరాన్ని పార్లమెంటుకు తలపడం జరిగిందన్నారు. ఇతర రాష్ట్రాలలో ఉన్నట్లు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఎందుకు లేదని ప్రశ్నించానని గుర్తు చేశారు. ఒకే హైకోర్టులో రెండు రాష్ట్రాలకు సంబంధించిన కేసులను నిర్వహించమనడం సమంజసం కాదనీ, వెంటనే ఇరు రాష్ట్రాలకు ప్రత్యేక హైకోర్టులను ఏర్పాటు చేయాలనీ, దాని వల్ల అటు ఆంధ్ర ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని పార్లమెంటులో ప్రసంగించిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి విజప్తి చేసినట్లు తెలిపారు. అలాగే, 2018లో హైకోర్టు, సుప్రీం కోర్టు జడ్జీల వేతన సవరణ బిల్లు సందర్భంగా జడ్జీల వేతనాలను సవరించడం సంతోషకరమనీ, అయితే, తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు లేకపోవడం బాధాకరంగా ఉందని పేర్కొన్నారు. మిగతా రాష్ట్రాలు నూతనంగా ఏర్పడినప్పుడు ఆయా రాష్ట్రాలకు ఒకే ఒక్క రోజులో హైకోర్టు ఏర్పాటు చేసినప్పుడు తెలంగాణ ఏర్పడి ఇన్ని సంవత్సరాలైనా ప్రత్యేక హైకోర్టు ఎందుకు ఏర్పాటు చేయడం లేదంటూ కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించడం జరిగిందన్నారు. ఇన్ని సంవత్సరాల తన కృషికి నిదర్శనంగా కొత్త సంవత్సరం మొదటి రోజునే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు కావడం తనకు మరింత సంతోషాన్ని ఇచ్చిందనీ, ఇక మీదట తమ కేసులను త్వరగా పరిష్కరించుకోగలుగుతారని ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిరేపటి తరానికి అందించి కేంద్రీయ విద్యాలయాన్ని ఆదర్శంగా నిలపాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం ఎల్లంకి కళాశాలలో బుధవారం కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రజల్లో నమ్మకం కలిగేలా బోధన అందించే బాధ్యత అధ్యాపకులదేనన్నారు. సిద్దిపేటకు కేంద్రీయ విద్యాలయ కల నెరవేరడం సంతోషంగా వుందన్నారు. సిద్దిపేటలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు 8 సంవత్సరాలుగా ప్రయత్నించామని, అది నెరవేరిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయం వచ్చినట్టే వచ్చి చేజారిందని, మన రాష్ట్రం వచ్చాక ఇది సాధ్యమైందన్నారు. అన్ని వసతులతో ప్రారంభమైన విద్యాలయం సిద్దిపేటలోనే అన్నారు. ప్రస్తుతం విద్యాలయం నిర్వహిస్తున్న భవనం తాత్కాలికమేనని, సిద్దిపేట శివారులో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాల సమీపంలో కేంద్రీయ విద్యాలయ శాశ్వత భవనం నిర్మిస్తామని, ఇందుకు సంబంధించిన భూమి కూడా కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే విద్యాలయ ఉద్దేశమన్నారు. విద్యా హక్కు చట్టం ద్వారా ఈ ప్రాంతంలోని కొందరు నిరుపేద విద్యార్థులకు చదువుకునే అవకాశం దక్కిందన్నారు. విద్యాలయంలో చేరేందుకు భారీగా దరఖాస్తులు వచ్చాయని, పారదర్శకమైన అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిందని వివరించారు. జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్, కేంద్రీయ విద్యాల ప్రిన్సిపల్ ప్రసాద్ తదితరులు మాట్లాడగా, సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సాకి ఆనంద్, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు

టీ పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

హైదరాబాద్, జనవరి 02, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు భారత రాజ్యాంగానికి లోబడి పనిచేస్తున్నాయా ? లేక టీఆర్ఎస్ కోసం పని చేస్తున్నాయా అని టీ పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ ప్రశ్నించారు. ఈ రెండు రాజ్యాంగబద్ధ సంస్థలు రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తున్నాయని ఆరోపించారు. బుధవారం ఆయనిక్కడ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రజత్‌కుమార్, నాగిరెడ్డి టీఆర్ఎస్‌కు పనిచేసే అధికారుల్లాగా కనిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 22 లక్షల మంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయనీ, ఇందుకు ఎన్నికల కమిషనర్ కేవలం క్షమాపణ చెప్పి వదిలేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదే విధంగా మళ్లీ పంచాయతీ రాజ్ ఎన్నికలను కూడా నిర్వహించాలని ఈసీ చూస్తున్నదని విమర్శించారు. ఎలక్షన్ కమిషన్ ఇలాగే పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ చూసూ ఊరుకోదని హెచ్చరించారు. మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ అబ్దుల్లా సొహైల్ మాట్లాడుతూ టీఆర్ఎస్‌లో నాయకత్వపు లక్షణాలు ఉన్న వారు ఎవరూ లేరనీ, కేవలం ఎన్నికలను మేనేజ్ చేసి గెలవడం మాత్రమే వచ్చని వ్యాఖ్యానించారు. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ అజారుద్దీన్ టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వస్తున్న వార్తలలో ఏమాత్రం వాస్తవం లేదని పేర్కొన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టం చేశారు. టీఆర్ఎస్‌లో నాయకత్వ లోపం ఉన్న కారణంగానే ఆ పార్టీనేతలు కాంగ్రెస్ నేతలకు వలవేస్తున్నా రని విమర్శించారు.

రాష్ట్రంలో మొత్తంమీద 5 శాతం నేరాలు తగ్గుదల

- గణాంకాల ప్రకారం నేరాలు తగ్గినా పలు కేటగిరీల్లో పెరిగిన నేరాలు
- అత్యాచారాలు 11 శాతం పెరుగుదల
- అల్లర్ల కేసులు 17 శాతం, కిడ్నాపులు 19 శాతం పెరుగుదల

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త: ఉమ్మడి ఎపి నుంచి వేరుపడి నాలుగున్నరేళ్ల క్రితం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రంలో గడచిన ఏడాది మొత్తం మీద నేరాల సంఖ్య ఐదు శాతం తగ్గడం పోలీసు శాఖకు కొంత ఊరటకలిగించే అంశం అయినా అనేక అంశాలకు సంబంధించి నేరాలు చాలా వరకు పెరగడం గమనార్హం. ఓవైపు విజిబుల్ పోలీసింగ్ రాష్ట్ర వ్యాప్తంగా పెరిగినట్లు కనిపిస్తున్నా నేరగాళ్ల మాత్రం కాలర్ ఎగరవేస్తూ ఎప్పటికప్పుడు కొత్త తరహాలో నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ విసురుతూనే వున్నారు. 2018 ఏడాదికి సంబంధించి పోలీసు శాఖ విడుదల చేసిన నేరాలకు సంబంధించిన గణాంకాల జాబితాలో హత్యలు, బందిపోటు దోపిడీలు, చోరీలు, హత్యలతో కూడిన బందిపోటు దోపిడీలు, నకిలీ కరెన్సీ చలామణి, సాధారణ చోరీలు మినహా పోలీసు పరిభాషలో వున్న మిగతా 10 అంశాలలో నేరాల పెరుగుదల భారీగానే వుండడం గమనార్హం. కిడ్నాపులతో పాటు మహిళలపై జరిగిన నేరాల్లో అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్య లకు ప్రేరేపించిన కేసులు మినహా మిగతా ఎనిమిది అంశాలలో భారీ పెరుగుదల వుంది. ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన కేసుల్లో హత్యలు, అల్లర్లు, పిఓఎ చట్టం కేసులు సహా అన్ని అంశాలలో కేసుల సంఖ్య భారీగా పెరిగింది. రోడ్డు ప్రమాదాల సంఖ్యలో స్వల్పంగా తగ్గినా మృతుల సంఖ్య కొద్దిమేర పెరగడంతో పాటు క్షతగాత్రుల సంఖ్య కూడా పెరిగింది. కాగా నేరాల పెరుగుదలకు అనేక కారణాలున్నట్లు పోలీసు శాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న పోలీసు శాఖ భవిష్యత్తులో వీటిపై దృష్టి సారించి ఫలితాలు సాధించేందుకు ఉన్నతాధికారులు కసరత్తులు చేబట్టారు.

రాష్ట్ర వ్యాప్తంగా 2015 నుంచి 2018 వరకు జరిగిన అన్ని రకాల నేరాల వివరాలు (నవంబర్ నెల వరకు)

క్రమ సంఖ్య	నేరాల వివరాలు	2015	2016	2017	2018	నేరాలపెరుగుదల తగ్గుదల వివరాలు
1)	హత్యలతో కూడిన బందిపోట్లు	85	80	42	41	+5.00
2)	బందిపోటు దోపిడీలు	37	62	69	45	- 18.00
3)	దోపిడీలు	361	635	790	524	-29.00
4)	దొంగతనాలు	5001	4691	4710	3899	-1.00
5)	సాధారణ చోరీలు	14121	12006	11977	10548	-5.00
6)	హత్యలు	1061	952	739	666	-5.00
7)	అల్లర్లు	533	488	559	564	+17.00
8)	కిడ్నాపులు, నిర్బంధించడం	754	793	1046	1206	+20.00
9)	అత్యాచారాలు	1117	1278	1414	1565	+11.00
10)	దాడికి సంబంధించిన కేసులు	14573	15521	15168	15291	+1.00
11)	చీటింగ్	7334	7909	9519	8694	-2.00
12	క్రిమినల్ బీచ్ ఆఫ్ ట్రస్ట్	559	571	598	480	-2.00
13)	నకిలీ కరెన్సీ కేసులు	42	52	39	23	-36.00
14)	ఇతర ఐపిసి కేసులు	54869	59132	68237	58625	-7.00
15)	ప్రేరేపిత ఆత్మహత్యలు		136	145	134	+5.00
16)	మాదకద్రవ్యాల కేసులు		5	3	2	-33.00
మొత్తం నేరాల సంఖ్య		**100447**	**104190**	**116289**	**102307**	**-5.00**

రోడ్డు ప్రమాదాల వివరాలు

		2015	2016	2017	2018	
1)	రోడ్డు ప్రమాదాల సంఖ్య	21252	22411	20878	20,325	-26.00
2)	మృతుల సంఖ్య	7110	7219	5963	5985	+0.37
3)	క్షతగాత్రుల సంఖ్య	22948	24217	21697	21,818	+0.36
4)	రవాణా కేసులు	56,28,137	71,07,173	75,64,561	93,92,343	+24.25
5)	ఫీజు వసూళ్ల వివరాలు	రూ 101 కోట్లు	రూ.124 కోట్లు	రూ.163 కోట్లు		+43.60

సైబర్ నేరాల వివరాలు: సైబర్ నేరాలు 2016లో 513గా నమోదు కాగా 2017లో 1205కు పెరిగి 2018లో 1099కు తగ్గింది. ఇదే సమయంలో స్నాచింగ్ కేసులు 2016లో 958 జరగగా 2017లో 705కు తగ్గాయి. ఈ ఏడాది ఇది 43 శాతానికి తగ్గాయి. బ్యాంకుల్లో దోపిడీల ఘటనలు 2016లో 18 జరగగా 2017లో పదికి తగ్గాయి. ఎటిఎం చోరీలు 2016లో 101 జరగగా 2017లో 69కి తగ్గాయి. వైట్ కా లర్ నేరాలు 2016లో 7987గా వుండగా 2017లో 9418కి పెరిగింది. చీటింగ్ కేసులు 2016లో 7338గా వుండగా 2017లో 8836కు పెరిగింది. నక్సలైట్ల కార్యకలాపాలు 90 శాతం తగ్గినట్లు పోలీసు గణాంకాలు తేల్చాయి.

మంత్రి వర్గం ఆమోదం లేకుండా బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించడం రాజ్యాంగ విరుద్ధం

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం అమోదం లేకుండా ప్రభుత్వం బిసి రిజర్వేషన్‌లను తగ్గిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమని, ఆ ఆర్డినెన్స్‌పై రాష్ట్ర గవర్నర్ గుడ్డిగా సంతకం చేయడమంటే బిసిలను అణగదొక్కడమేనని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా మంత్రి వర్గాల అమోదం లేకుండా ఆర్డినెన్స్‌లు తీసుకురావడం జరిగిందని, ఆ ఆర్డినెన్స్‌లను కోర్టులు కొట్టివేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 13 బిసి సంఘాలు, రెండు బిసి ఉద్యోగ సంఘాలు సమావేశమై బిసి రిజర్వేషన్‌పై చర్చించడం జరిగిందని బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.

పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని 34 నుంచి 22 వరకు తగ్గించి ఆర్డినెన్స్ తీసుకురావడానికి వ్యతిరేకంగా తమ సంఘం ప్రజా ఉద్యమం, న్యాయ పోరాటం చేస్తుందని చెప్పారు. ఇప్పటికే మంగళవారం ఉదయం హైకోర్టులో కేసు వేయడం జరిగిందని, సాయంత్రానికల్లా ప్రభుత్వం అదరా బదారాగ ఎన్నికలపై నోటిఫికేషన్ జారీ చేయవలసిన అంత అవసరం ఏమి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

గురువారం కోర్టులో వాదోపవాదాలు జరగనున్నాయని తెలిపారు. రిజర్వేషన్‌లు తగ్గించడం వల్ల 1400 మంది సర్పంచ్ పదవులు, 15 వేల మంది వార్డు మెంబర్ల పదవులను బిసిలు కోల్పోతారని, మెడ్చల్ జిల్లాలో కేవలం 12 సీట్లు, వరంగల్ జిల్లాలో 18 సీట్లు మాత్రమే దక్కుతాయని, రాష్ట్రంలోని 550 మండలాలోని 42 ఒక్క సీటు కూడా బిసిలకు దక్కె అవకాశం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం బిసి రిజర్వేషన్‌లు తగ్గించడం జరిగిందని, మరొక వైపు బిసి రిజర్వేషన్‌లను జనాభా ప్రాతిపదికన 34 శాతం నుంచి 56 శాతంకు పెంచాలని బిసిలు డిమాండ్ చేస్తుంటే కోర్టులు-ప్రభుత్వాలు రిజర్వేషన్‌లను తగ్గించడం అన్యాయమన్నారు. ఈ రిజర్వేషన్‌ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకుని రాజ్యాంగ సవరణ చేసి బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని పెచడానికి కృషి చేయాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కెసిఆర్ బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని తగ్గించి అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, భూపేష్‌సాగర్, గజేందర్, జైపాల్ ముదిరాజ్, అనంతయ్య, సురేష్, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్సిడీకి రూ.415.36 కోట్లు

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌కోకు విద్యుత్ సబ్సిడీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 415 కోట్ల 35 లక్షల 83 వేల రూపాయలను మంజూరు చేసింది. ఈమేరకు దీనికి విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా బుధవారం దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల చేశారు. 2018 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబర్ నెల వరకూ విద్యుత్ నిమిత్తం వివిధ వర్గాలకు ఇచ్చిన టారిఫ్ సబ్సిడీ కింద ఈ మొత్తాన్ని ట్రాన్స్‌కోకు చెల్లిస్తోంది.

అలాగే పరిశ్రమలకు వేస్ట్ బేస్‌డ్ ప్రాజెక్టులు, ఇతర ఛార్జీల నిమిత్తం ఇందులో 95 కోట్ల 96 లక్షల 90 వేల రూపాయలను రీయింబర్స్‌మెంట్ కింద సమకూర్చుతోంది.

వేసవిలో నిరంతరాయంగా విద్యుత్



24 గంటల విద్యుత్ ఏడాదైన సందర్భంగా కేక్ కట్ చేసిన సిఎండి

హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త రానున్న వేసవి కాలంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేస్తామని టిఎస్ఎస్‌పిడిసి ఎల్ సిఎండి గౌరవరం రఘుమారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా విషయంలో ఏడాది కాలం విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధలో బుధవారం సిఎండి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లా డుతూ 24 గంటల విద్యుత్ సరఫరాతో అన్ని రంగాలకు నిరంతర విద్యుత్‌ను అందించి తెలంగాణ రాష్ట్రం అనేక రికార్డులను సృష్టించిందన్నారు. ఈ విజయానికి గుర్తుగానే కేక్ కట్ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 2018 సెప్టెంబర్ 11వ తేదీన రాష్ట్రంలో 10818 మెగా వాట్ల గరిష్ట డిమాండ్, సంస్థ పరిధిలో అక్టోబర్ 9వ తేదీకి 6961 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ని ఎదుర్కొన్నట్లు ఆయన వివరించారు. అక్టోబర్ 9వ తేదీన 233.44 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేశామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో గత వేసవిలో గరిష్టంగా 2958 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసినట్లు ఆయన వెల్లడించారు. మే 29వ తేదీన ఒక్క రోజున 62.83 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు. అనంతరం సంస్థ సీజీఎం, ఎస్‌ఈలతో సిఎండీ సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో చేపట్టిన వివిధ సాగునీటి పారుదల ప్రాజెక్టుల కారణంగా నీటి లభ్యత పెరగడంతో వ్యవసాయ రంగం నుండి అధిక విద్యుత్ డిమాండ్ కలిగే అవకాశం ఉందని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని అధికారులను రఘుమారెడ్డి ఆదేశించారు. ఆయా కార్యక్రమాలకు ముందు నూతన సంవత్సరం సందర్భంగా సంస్థ డైరక్టర్లు టి శ్రీనివాస్, జె శ్రీనివాసరెడ్డి, జి పర్వతం, ఎస్ స్వామిరెడ్డి, పి నరసింహారావు తదితరులు సిఎండికి శుభాకాంక్షలు తెలిపారు.

కెసిఆర్ ఏది చేసినా చరిత్రే : కెటిఆర్

- గతంలో ముందస్తుకుపోయిన వారికి చేదుఅనుభవాలు ఎదురయ్యాయి
- ప్రజల్లో ఉన్న ఆలోచనలు వారు పసిగట్టలేకపోయారు
- రెండోసారి టిఆర్ఎస్ సాధించిన విజయం దేశంలోనే ఓ రికార్డు
- చంద్రబాబు తిట్లే మాకు దీవెనలు
- సనత్‌నగర్ కార్యకర్తల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్


సనత్‌నగర్ కార్యకర్తల సమావేశంలో విల్లుఎక్కుపెట్టి కార్యకర్తలను ఉత్తేజపరిచిన కెటిఆర్

హైదరాబాద్, జనవరి 2,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనిర్ణయం తీసుకున్నా అది చరిత్రగానే మిగులుతుం దని.. తెలంగాణాను సాధించడంతోపాటు సీఎంగా కేసీఆర్.. రెండోసారి ప్రజల ఆశీర్వాదం పొందారని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన సనత్‌నగర్ నియోజకవర్గ టిఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం నెక్లెస్‌రోడ్‌లోని జలవిహార్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అరుదైన నాయకుడని వ్యాఖ్యా నించారు. కేసీఆర్ రెండో సారి సీఎం కావడం దేశచరిత్రలో రికార్డని, రాష్ట్రానికి సరైన నాయకుడు కేసీఆర్ యేనని ప్రజలు భావించి దీవించారన్నారు. ప్రధాని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ప్రచారం చేసినా ప్రజలు వారిని పెడచెవిన పెట్టారన్నారు.ఎన్నికల తర్వాత మహాకూటమి నేతల బుర్రలు పాదయ్యాయని.. అమరావతి నుండి చంద్రబాబు రోజూ తమపై ఆరోపణలు చేస్తున్నాడన్నారు. చంద్రబాబు తిట్లే తమకు దీవెనలుగా భావించి ముందుకు సాగుతామన్నారు. ప్రజలు టిఆర్ఎస్‌కు 75 సీట్లు కట్టబెట్టి కట్టబెట్టి అఖండ విజయాన్ని అందించారని, టిఆర్ఎస్‌పై ప్రజలకు చెక్కు చెదరని విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 28లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, ఉద్యమస్ఫూర్తితో ఓటర్ నమోదు నిర్వహించాలని, పేదప్రజలు టిఆర్ఎస్‌పై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుందామని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమంలో సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్నారు. డివిజన్ల వారిగా ఇచ్చి వాగ్దానాలను ప్రణాళికా బద్ధంగా అమలు చేస్తామని తెలిపారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి నామినేటెడ్ పదవులు తప్పకుండా ఇస్తామనిహామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో 16 స్థానాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో టీడీపీ ఖాళీ అయ్యిందని, దేశవ్యాప్తంగా బిజెపి విశ్వాసం కోల్పోతుం దన్నారు. టిఆర్ఎస్‌కు 16 మంది ఎంపిలు ఉంటేనే ఢిల్లీలో నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంటుందని తెలిపారు. దేశంలో రైతులందరికీ లాభం జరిగే కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ ఆలోచనే నాంది కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేస్తామని కేటీఆర్ వివరిం చారు. అదేవిధంగా శ్రీనివాస్ యాదవ్‌కు మెజార్టీ తగ్గినందుకు వ్యక్తిగతంగా బాధగా ఉందని 65 నుండి 75 వేల మెజార్టీ వస్తుందని భావించానన్నారు. ఓట్ల గల్లంతే మెజార్టీ తగ్గడానికి కారణమని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా కృషి చేయాలని అన్నారు.

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని ప్రతి ఎమ్మెల్యే గెలుపులో కేటీఆర్ భాగస్వామ్యం ఉందన్నారు. హైదరాబాద్‌లో చంద్రబాబు, బిజెపి అగ్రనేతలు ప్రచారం చేసినా కేటీఆర్ ఒక్కరే సవాల్‌చేసి ఇన్నిసీట్లు గెలిపించారని తెలిపారు. టిసిల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ముందస్తు ఎన్నికలకు వెళ్ళి చరిత్ర సృష్టించిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ ప్రభంజనం సృష్టిస్తుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ బండి రమేష్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పవన్ కుమార్ గౌడ్, తొర్నూరి కృష్ణగౌడ్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్

వార్ రూంలో ముఖ్య నేతల భేటీ
పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన రాహుల్

హైదరాబాద్, జనవరి 02, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోంది. 2019 ఎన్నికల్లో లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే వ్యూహాల రూపకల్పనలో నిమగ్నమైంది. ఇందులో భాగంగా వచ్చే ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశంపై ఢిల్లీలోని కాంగ్రెస్ వార్ రూమ్‌లో ఆ పార్టీ ముఖ్య నేతలు కీలక సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీతో పాటు పార్టీ అగ్ర నేతలు అహ్మద్ పటేల్, ఏకే ఆంటోని, చిదంబరం, పార్టీ కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జిలు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇటీవల దేశంలోని ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలపై లోతుగా చర్చించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరం రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించలేకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. కాగా, పార్టీ అగ్ర నేతలతో ఏఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఆయా రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉంది అనే విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో పార్టీ పటిష్టానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారితో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ సమావేశానికి హాజరైన కార్యదర్శులు మధుయాష్కి, సంపత్‌కుమార్, వీహెచ్, వంశీచంద్‌రెడ్డి తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వ్యూహం ఏ విధంగా విఫలమైందనే అనే అంశాలపై వివరించారు. ఇందులో భాగంగా ముందుగానే పార్టీ అభ్యర్థులను ప్రకటించక పోవడంతో పాటు ఎన్నికల మేనిఫెస్టోను ముందుగా ప్రకటించకపోవడంతో పాటు దానిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లలేక పోయిందని చెప్పారు. కాగా, ఈ సమావేశం చివరలో పాల్గొన్న ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఆయా రాష్ట్రాల కార్యదర్శులు అప్పటి వరకు సేకరించిన సమాచారాన్ని విశ్లేషించారు. సార్వత్రిక ఎన్నికలకు మరి రెండు మూడు నెలల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున అధిక శాతం సీట్లలో విజయం సాధించి హస్తినలో అధికారాన్ని హస్తగతం చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలను వచ్చే నెలలో రూపొందించాలని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో దేశంలోని అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రాలకు ఇన్‌చార్జిలుగా పార్టీ సీనియర్ నేతలను నియమించాలని భావిస్తున్నట్లు చెప్పి నట్లు సమాచారం. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం చేసిన సూచన నల కు అనుగుణంగా ఆయా రాష్ట్రాల కార్యదర్శులు, ఇన్‌చార్జిలు సార్వ త్రిక ఎన్ని కల సందర్భంగా అమలు చేయనున్నారు. త్వరలోనే మరోసారి పార్టీ అగ్ర నేతలతో మరోసారి సమావేశమై లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించే వ్యూ హాలను రూపొందించుకోవాలని రాహుల్ అభిప్రాయపడినట్లు తెలిసింది.

బిసిలతో సహా అన్నివర్గాల ఉన్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడిఉంది:

ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య

నందిగామ,జనవరి2,ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వం బిసిలతో సహా అన్నివర్గాల ఉన్నతికి కట్టుబడి వుందనినందిగామశాససనభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. బుధవారం ఆమె జన్మభూమి కార్యక్రమంలో భాగంగాను,ఇతర సంక్షేమ పథకాల అమలు సందర్భంవగా నిర్వహించిన కార్యక్రమాల్లోనుపాల్గొన్నారుజన్మభూమి-మన ఊరు కార్యక్రమాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన గ్రా మ సభల్లోను ఆమె పాల్గొన్నారు. కొన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. రైతు రథాలను అందచేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే అనువ్యాంగా వృద్దులకు, వితంతు వులకు, వికలాంగులకు సామాజిక భద్రత కల్పించేందుకు వీలుగా ఎన్టీఆర్ భరోసా ద్వారా ప్రభుత్వ వారి పెన్షను మొత్తాలను రెండునుంచి అయిదురేట్లు పెంచిందన్నారు. జీవన భద్రత, ఆహారభద్రత,చం ద్రన్న బీమా, విద్యుత్తు భద్రత,దీపం పథకం, ఆత్మగౌరం, ఆరోగభద్రత. విద్యాభద్రత, మంచినీటి భద్రత తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు గతంలో వారికిస్తున్న పెన్షనుల మొత్తాన్ని శరీరవైకల్య శాతాన్ని అనుసరించి రూ.500 నుంచి రూ.1000, రూ.1500 లకు పెంచిందన్నారు. వృద్దులకు, వికలాంగులకు రూ.200లనుంచి రూ.1000లుగా పెన్షను మొత్తాన్నిపెంచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల వాగ్దానాన్ని ఎదయితే చేసారో అన్ని అమలుపరుస్తున్నారన్నారు. ప్రధానంగా రైతురుణ మాఫీ అమలులో ఆయన ఖచ్చితమయిన ప్రయోజనకరమయిన విధానాన్ని అమలుచేయిస్తున్నారనా న్నరు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం వివిధ స్థాయిలో ప్రగతి లక్ష్యంగా ఏడు మిషన్లను అమలు చేస్తుందన్నారు.అందులో భాగంగానే ప్రైమరీ, ఇండస్ట్రీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసు సెక్టారుల, సోషల్ ఎంపవర్ మెంటు, నాల్జెడ్ అండ్ స్కిల్,అర్జన్ డెవలప్‌మెంటు మిషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా అందరికి న్యాయం జరుగుతుందన్నారు. పెన్షన్లు తాత్కలికంగా నిలిచిన వారికి కారణాలను అన్వేషించి, నూతనంగా అందచేయటానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ఎవ్వరు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.

ప్రాణాలొడ్డయినా బిసి రిజర్వేషన్లు రక్షించుకొంటాం : జాజుల శ్రీనివాస్‌గౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, కులకచర్ల శ్రీనివాస్ తదితర నాయకులు

నాంపల్లి, జనవరి 2 ప్రభాతవార్త : నిన్న ప్రభుత్వ సెలవురోజున దొడ్డిదారిలో పంచాయితీరాజ్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేసిందని, బిసిలకు చరిత్రలో ఇది చీకటిరోజని, బిసిలను రాజకీయంగా ఎదనివ్వకుండా ద్రోహానికి పాల్పడ్డ ముఖ్యమంత్రికి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధిచెబుతామని, మా ప్రాణంపోయినా, ఎన్ని ఇబ్బందుల పాల్జేసి, కేసులుపెట్టి జైలుకుపంపినా బిసి రిజర్వేషన్లను తప్పక రక్షించుకుంటామని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ శపథం చేశారు. నోటిఫికేషన్ వేసినంత మాత్రాన మా పోరాటం ఆగదు, ఎట్టిపరిస్థితుల్లో 34శాతం రిజర్వేషన్లు యథావిధిగా అమలుజరిగే వరకు ఒకవైపు వీధిపోరాటం, ఇంకోవైపు న్యాయపోరాటం చేస్తాం. బిసిలకు రాజకీయంగా అణచివేతకు గురిచేస్తున్నందుకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ భారీమూల్యం చెల్లించుకోక తప్పదని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరాప్రియదర్శినిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బిసిలను నమ్మించి గొంతుకోసింది. బిసిల రిజర్వేషన్లకు జనాభా ప్రాతిపదిక తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు పెంచాలన్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్న రిజర్వేషన్లకే గండికొట్టి బిసిలకు చారిత్రక ద్రోహం చేశాడని, బిసిలకు రాజకీయంగా అన్యాయం చేసిన ముఖ్యమంత్రిగా కెసిఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాడన్నారు. నిన్న రాష్ట్రప్రభుత్వ సెలవు రోజున ప్రభుత్వం ఆగమేఘాలపైన దొంగచాటుగా పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. పంచాయితీరాజ్ రిజర్వేషన్లమీద ప్రభుత్వమే న్యాయపోరాటం చేయాల్సిన బాధ్యత ఉన్న తరుణంలో బాధ్యత నుండి తప్పుకొన్నా బిసి సంఘాలుగా రిజర్వేషన్లు రక్షించుకోవడం కోసం న్యాయపోరాటం కచ్చితంగా చేస్తామని హెచ్చరించారు. వాస్తవంగా బిసి రిజర్వేషన్ల కేసు ఒకవైపు హైకోర్టులో విచారణలో ఉండగానే మరోవైపు నోటిఫికేషన్‌వేసి బిసిలకు దగాచేశాడని దుయ్యబట్టారు. రెండోసారి ఓటేసిన పాపానికి కొత్త సంవత్సరం కానుకగా కెసిఆర్ బిసి రిజర్వేషన్లను తగ్గిస్తూ రిటర్న్ బహుమతిచ్చాడని ఎద్దేవా చేశారు. బిసిల రిజర్వేషన్లు తగ్గించడం వల్ల ఎప్పుడో పోయిన దొరల, పటేళ్ల రాజ్యం ఈ పంచాయితీ ఎన్నికల్లో రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ ఎన్నికల్లో బిసిలకు కేవలం 18శాతమే రిజర్వేషన్ అమలయ్యే అవకాశముందని చెప్పారు. ముఖ్యమంత్రికి బిసిల సంఘాలు, అఃలపక్షాల తరపున అనేకసార్లు 15 నిముషాల సమయమివ్వండి, రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు లేకుండా బిసి రిజర్వేషన్లు రక్షించుకొనే మార్గం సూచిస్తామని చెప్పినా పెడచెవిన పెట్టారని దుయ్యబట్టారు. పైగా మీడియా సమావేశం పెట్టి ఎదురుదాడికే సిద్ధమయ్యాడు తప్ప సూచనలు తీసుకోనేలేదని విమర్శించారు. అధికారుల మాటలువిని రిజర్వేషన్లు కుదిస్తూ ఆర్డినెన్స్ అనే గుదిబండను బిసిల నెత్తిమీద వేసాడన్నారు. ఈ ఆర్డినెన్స్ ఈరోజు బిసిలకు ఉరితాడైదన్నారు. బిసిలు కనీసం వార్డుమెంబర్లయినా కాకుండా చేయడం ఎక్కడి న్యాయమని ధ్వజమెత్తారు. సమాజాన్ని, మీడియాను పక్కదారి పట్టించడం కోసం సుప్రీంకోర్టు రిజర్వేషన్లను 50శాతానికి దాటద్దని చెప్పినట్లు సాకుచూపించి, హైకోర్టు జనవరి 10లోపే ఎన్నికలు నిర్వహించమందని చిలకపలుకులు పలుకుతూ పంచాయితీ ఎన్నికలకు హైకోర్టు సాకు చూపిస్తున్నాడన్నారు. హైకోర్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా జనవరి 21లోపు ఎన్నికలు ముగించడమని చెప్పింది. అయినా ఏపి ప్రభుత్వం ఎందుకు ఎన్నికలు నిర్వహించడంలేదు. దీనిపై ప్రభుత్వం విజ్ఞప్తిచేస్తే 10సార్లు ఎన్నికల గడువును పొడిగించిన సందర్భాలున్నాయన్నారు. గత క్యాబినెట్ సమావేశంలో బిసిల జనాభా లెక్కలు తీయాలని తీర్మానం చేశారని, ఆ లెక్కలే ఉంటే ఈ న్యాయపరమైన చిక్కులే వచ్చేవి కావన్నారు. నువ్వు రిజర్వేషన్లు ఇచ్చినోడివికాదు, తెచ్చినోడివి కాదు, కానీ తగ్గించివోడివై బిసిల పాలిట శాపమైనావని జాజుల దుయ్యబట్టారు. బిసిల రిజర్వేషన్లు సర్పంచ్‌లకే కాదు ఎంపిటిసి జడ్‌పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో కూడా రిజర్వేషన్ల తగ్గింపు ఉంటాదని వివరించారు. బిసిలపట్ల ఇంతటి కుట్ర, అన్యాయం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రీ చేయలేదన్నారు. ప్రస్తుత ప్రత్యామ్నాయంగా టిఆర్ఎస్ పార్టీ తరపున బిసిలకు 50శాతం సర్పంచ్ స్థానాలు కేటాయించాలని, ఇతర రాజకీయ పార్టీలు కూడా ఇలానే కేటాయించాలని డిమాండ్ చేశారు. చివరిగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం తరపున మూడు ప్రతిపాదనలు ప్రభుత్వముందు ఉంచదలిచామని, అవి వెంటనే బిసిల జనాభా లెక్కలు తీయాలని, బిసి రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, రిజర్వేషన్లకు శాశ్వతంగా పరిష్కారం లభించాలంటే రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించడానికి అఃలపక్షాల్లో బిసి సంఘాలను తీసుకొని ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి ఢిల్లీకివెళ్లి కేంద్రంమీద ఒత్తిడితేవడానికి ప్రధానమంత్రితో భేటీకావాలని డిమాండ్ చేస్తున్నామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ నిలబడిందంటే బిసిల ఓట్లు, త్యాగాలపైనే నిలబడిందని గుర్తుచేశారు. టిఆర్ఎస్‌లోని బిసి నాయకులు రిజర్వేషన్ల విషయంలో బిసిల పక్షాననిలవాలని, వారు జాతిపక్షంలో నిలబడుతారో లేక జాతిద్రోహులుగా మారుతారో నిర్ణయించుకోవాలని, తప్పుచేస్తే చరిత్ర క్షమించదని, ఇచ్చే పదవులు, ఎంగిలి మెతుకుల కోసం ప్రలోభపడొద్దు, ప్రభుత్వం ఒత్తిడితెచ్చి రిజర్వేషన్లు రక్షించమని కోరారు. ఇలాగే బిసిలకు అన్యాయం చేస్తూపోతే కచ్చితంగా బిసిలకు ఒక రాజకీయపార్టీ వస్తుంది, అప్పుడు మీ పార్టీల ఆఫీసు అడ్రస్‌లు గల్లంతైపోతాయని తీవ్రస్వరంతో హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి యువజన సంఘం అధ్యక్షుడు వర్కాల శివగౌడ్, వరికుప్పల మధు, యు.రంజిత్‌కుమార్, గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


అటవీ శాఖ ప్రధాన కార్యాలయంలో కొత్త సంవత్సరం వేడుకలు



హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : దేశంలో మిగితా రాష్ట్రాలలో పోలిస్తే పర్యావరణం, అడవుల రక్షణకు తెలం గాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభు త్వం పెట్టిన బాధ్యతను అధికారులు సిబ్బంది ఖచ్చితం గా నెరవేర్చాలని అటవీశాఖ ప్రధాన సంరక్షణ అధికారి పి.కె.ఝా అన్నారు. బుధ వారం అరణ్య భవన్‌లో కొత్త సంవత్సర వేడుకల్లో ఉన్నతాధి కారులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. హరితహారంలో సహా అర్బన్ ఫారెస్టు పార్కులు, ప్రాజెక్టులు ప్రత్యామ్యాయ భూముల్లో మొక్కల పెంపకం వన్యప్రాణుల సంరక్షణ నిబద్ధతో చేపట్టాలని, ఈ యేడాది కొత్తగా రెండు వేల మంది కొత్త సిబ్బంది అటవీశాఖలో చేరుతున్న ప్రక్రియ తుదిత దశలో ఉందని ఇది శాఖ మరింత బలోపేతానికి దోహద పడుతుందన్నారు.

ధన ప్రవాహంతోనే టిఆర్ఎస్ గెలిచింది

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ భట్టి



హైదరాబాద్, జనవరి 02, ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో విచ్చలవిడిగా డబ్బును ఖర్చు చేసిన కారణంగానే టీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని టీ పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ముందుగానే పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో పాటు ప్రణాళికాబద్దంగా వ్యవహరించిందని పేర్కొన్నారు. బుధవారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ఆరు నెలల ముందుగానే కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో గ్రామ స్థాయి నేతల నుంచి ఉన్నత స్థాయి వరకు ముఖ్య నేతలను తమ పార్టీ నేతల ద్వారా సంప్రదించారనీ, అన్ని రకాలుగా ప్రయత్నించి వారందరినీ టీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ముందుగానే ఓటర్ల జాబితాను సేకరించి వారందరికీ డబ్బులు అందేలా చూశారని పేర్కొన్నారు. దీంతో పాటు డ్వాక్రా సంఘాలను తమ పార్టీకి ఓటు వేసేలా పై అధికారులతో ఒత్తిడి చేయించడం కూడా టీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి దోహదం చేసిందని అభిప్రా యపడ్డారు. తమ పార్టీ పక్షాన పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ముందుగా ప్రకటించలేక పోవడం, మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోవడం, పార్టీ నేతలు విఫలమయ్యారని చెప్పారు. ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రమే ప్రజా కూటమి స్పష్టమైన ఆధిక్యం కనబరచిందనీ, రాష్ట్రంలోని మిగతా నియోజక వర్గాలలో ఇది అంతగా విజయవంతం కాకపోవడానికి పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడమే కారణమని భట్టి పేర్కొన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా


సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆవిష్కరించిన వంద అడుగుల జాతీయ జెండా

సికింద్రాబాద్, (మెట్టుగూడ) జనవరి 2 ప్రభాతవార్త : సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వంద అడుగుల ఎత్తైన భారత జాతీయ త్రివర్ణ పతాకాన్ని బుధవారం రైల్వే అధికారులు ఆవిష్కరించారు. దీంతో వంద అడుగుల ఎత్తైన జాతీయ జెండాను ఆవిష్కరించిన మొట్ట మొదటి రైల్వే స్టేషన్‌గాను ఈ స్టేషన్ ఖ్యాతి సాధించింది. సికింద్రాబాద్ డివిజన్ చొరవతో స్టేషన్ ముఖద్వారం వద్ద ఎగురవేయబడిన మువ్వెన్నెల జెండా రైల్వే ప్రయాణీకుల్లో జాతీయతా స్ఫూర్తిని, దేశం పట్ల సగర్వభావనా దీప్తిని తిరిగి రగిలింపజేసేందుకు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ సి.ఐ.ఎస్. ప్రసాద్, జిఆర్‌పి. ఎస్‌పి. అశోక్‌కుమార్, సీనియర్ క్యాటిన్ మేనేజర్ ఆర్. అశోక్‌వారి, సీనియర్ టెక్నీషియన్, వర్మ్గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు సిరిసిల్లకు కెటిఆర్

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త : టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు సిరిసిల్లలోని ఏపి పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సిరిసిల్ల నియోజక వర్గ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త_ల సమావేశానికి హాజరు కానున్నారు. నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, సిరిసిల్ల మండలాలు, సిరిసిల్ల టౌన్ కార్యకర్తలు, నాయకు లతో వేర్వేరుగా కేటిఆర్ సమయం కేటాయించారు.

కెటిఆర్‌ను కలిసిన సినీనటుడు ప్రకాశ్‌రాజ్

- న్యూఇయర్ శుభాకాంక్షలు తెలి పిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త: టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను ప్రముఖ సినీనటుడు ప్రకాశ్‌రాజ్ సహా, పలువురు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణభవన్‌లో బుధవారం వారందరూ కేటిఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు కేటిఆర్‌కు అందజేశారు. ప్రధానంగా పార్టీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ), అరికేపూడి గాంధీ, గువ్వల బాలరాజు, వివేకా నంద, రవీంద్రనాయక్, ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, శంభీపూర్ రాజు, పార్టీ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సహా పార్టీ వివిధ స్థాయి నాయకులు, వివిధ రంగాల చెందిన వారు కేటిఆర్‌ను కలిసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ చెప్పారు.

ఫెడరల్ ఫ్రంట్ లాజిక్ కెసిఆర్‌కు అర్థం కాలేదు: జయశాంతి

హైదరాబాద్, జనవరి 02, ప్రభాత వార్త: కేసీఆర్‌కు హిందీ, ఇంగ్లీషు భాషల్లో అనర్గళంగా మాట్లాడే సామర్థ్యం ఉన్నప్పటికీ ఆయన చెప్పిన విషయం ప్రధానికి ఎందుకు అర్థం కాలేదన్నది ఇప్పుడు అందరి మెదళ్లను తొలు స్తున్న ప్రశ్న అని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ విజయ శాంతి ఎద్దేవా చేశారు. ఫెడరల్ ఫ్రంట్ ఫార్ముల కేసీఆర్ ప్రత్యర్థులకు అర్థం కాలేదంటే లాజిక్ ఉంది కానీ, ప్రధాని మోడీకి కూడా అర్థం కాలేదంటే అందులో ఏదో లోపం ఉందని పేర్కొన్నారు. ప్రధాని మాటలు విన్న తరువాత కేసీఆర్, బీజేపీ అర్థమయ్యే రీతిలో వాళ్ల సిద్ధాంతాలకు తగ్గ ఫ్రంట్ ఏర్పాటు చేస్తే తప్ప దానిని ఫెడరల్ ఫ్రంట్ గా గుర్తించే పరిస్థితి కనిపించడం లేదని అభిప్రాయ పడ్డారు.

రోజులు గడువక ముందే రోడ్డు పాలవుతున్న కుటుంబాలు

నాడు నిండు గర్భిణీ, నేడు ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు

యడ్లపాడు (గుంటూరుజిల్లా), జనవరి 2 (గుంటూరు జిల్లా, ప్రభాతవార్త) : రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు తగువిధంగా ప్రయాణ భద్రత వారికి కావల్సిన విశ్రాంతి భవనాలు, వాహనాలకు సరిపడా పార్కింగ్ వంటి సదుపాయాలు జాతీయ రహదారిపై ఉండాల్సినవి. మరి ఇవి ఎక్కడైనా మచ్చుకకైనా కనిపిస్తున్నాయా అంటే అది ఎక్కడా లేవనే చెప్పవచ్చు. సుదీర్ఘ ప్రయాణంలో భారీ వాహన దారులు వారి కాలకృత్యాలకు, తినుబండారాల నిమిత్తం వాహనాన్ని జాతీయ రహదారిపై ప్రక్కకుతీసి అపుకొని తమ పనులు నిర్వహించుకోవల్సి వస్తుంది. ఇంతలోనే ఏదోక ప్రమాదం జరగటం పరిపాటిగా మారింది. జాతీయ రహదారి నాలుగు లైన్ల విస్తరణ నుండి అరులైన్ల విస్తరణ జరిగి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా నేటికి ఏఒక్క సెంటరువద్ద సరిఅయిన పారి ్కంగ్ స్థలాలు కేటాయించటంగాని, విశ్రాంతి భవనాలు సేదతీరటానికి నిర్మించకపోవటంపై వాహనదారులు అగ్రహం వ్యక్తపరుస్తున్నారు. ఏడాది కేడాది టోల్ గేట్ల సంఖ్యను పెంపుదలచేస్తూ వారికిష్టమొచ్చిన విధంగా పన్నులు వసూలు చేస్తున్నారేగాని వాహనదారుల ఇబ్బందులు పట్టించుకోనే నాధుడే లేకపోవటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మరివారి ఇబ్బందులు ఎందుకు విస్మరిస్తున్నారో ప్రభుత్వాలు, పాలకులు చెప్పవల్సిన అవసరం ఎతైనా ఉందని అంటున్నారు. ఇకనైనా జాతీయ రహదారులలో విశ్రాంతి భవనాలు, పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అంటున్నారు. వరుస ప్రమాదాలను చూసైనా కళ్ళుతెరవాలని, ప్రమాదాలలో మృతి చెందుతున్నది అమాయక ప్రజలేనని అంటున్నారు.

..నాడు అనందోత్సవాలతో బంధువులను సమక్షంలో ముత్తయిదువుల దీవెనలతో తను ఒక శిశువుకు జన్మనివ్వబోతున్నానన్న అనందంతో అత్తవారింట సెలవు తీసుకొని అనందోత్సవాలతో అమ్మవారితో కలసి పుట్టింటికి వెళుతున్న నిండు గర్భిణి, వారి బంధువులతో వెళుతూ మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదానికి గురై అరుగురు మృతి చెందిన విషాదవార్త మరియు నాదెండ్ల మండల పరిధిలోని సాతులూరు గ్రామం వద్ద క్రిస్మస్ పర్వదినాన మేరిమాత తిరుణాలకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని లారీ ఢీకొని యువకులు ముగ్గురు మృతి చెందిన వార్త కనుమరుగు కాకముందే వివాహ వేడుకలు ముగించుకొని తిరుగు ప్రయాణంలో నేడు వంకాయలపాడు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అగిఉన్న లారీని ఢీకొని నలుగురు మృతి చెందిన వార్త పలువురిని కంటకన్నీరు కారుస్తున్న వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

మండల పరిధిలోని తిమ్మాపురం జాతీయ రహదారిపై 2018వ సంవత్సరం డిసెంబర్ 25వ తేది సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. అరుగురు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వేజర్ల జయశ్రీ(19), అమె తల్లి అనసూర్య(40), అక్కడిక్కడే మృతి చెందగా, మిగిలిన వారు సుంకర రమాదేవి(37), అమె కుమార్తె రమ్య(18), కుమారుడు శ్రీకాంత్(21), అతని మిత్రుడు ఫ్రాన్సిస్ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందటం జరిగింది. కారు పూర్తిగా ధ్వంసం కాగా, ట్రాక్టర్ దెబ్బతిన్నది. నియోజకవర్గ పరిధి చిలకలూరిపేట మండలంలోని యడవల్లి గ్రామంలో అత్తింట జయశ్రీకు సీమంతం జరగడంతో కార్యక్రమాన్ని పూర్తిచేసుకొని కారులో వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పొలం పనులు ముగించుకొని తమ ట్రాక్టర్‌లో శ్యావల్యాపురం తిరుగు ప్రయాణం స్వంతగ్రామం కొల్లూరు మండలం వెళుతున్న జోషి హనుమంతరావు, తలపల రమేష్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. తిరుణాళ్ళకు వెళ్లి అడుతూపాడుతూ హాయిగా తిరిగి మేరిమాతను దర్శించుకొని తమ సమస్యలను వెళ్ళబుచ్చుకొని వారికి కావల్సిన బొమ్మలు, వస్తువులు కొనుగోలు చేసుకొని తిరుగు ప్రయాణంలో పొగమంచుకు రోడ్డు సరిగా కనిపించకపోయినా చిన ్నగా వస్తున్న తరుణంలో లారీ ఢీకొని తిరిగి రాని లోకాలకు వెళ్ళిన సంఘటన నాదెండ్ల మండల చందవరం సమీపంలో 2018వ సంవత్సరం డిసెంబర్ 26వ తేది చోటుచేసుకుంది.



పంత్...నీ స్లెడ్జింగ్‌ను స్వాగతిస్తున్నా

- ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్

క్రీడావిభాగం : భారత్-ఆస్ట్రేలియాల బోర్డర్ గావాస్కర్ టెస్ట్ సిరీస్ ఆసాంతం టీమిండియా యువ వికెట్ కీపర్ రిషబ్ పంత్ హాట్ టాపిక్ అవుతున్నాడు. మైదానంలో ఆసీస్ కెప్టెన్ టిమ్‌పైన్‌తో వ్యవహరించిన తీరు.. అనంతరం వారి కుటుంబంతో గడపడం, పైన్ సతీమణి బెస్ట్ బేబీసిట్టర్ అంటూ.. పంత్‌ను కొనియాడటం సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే చివరి టెస్ట్ ఆడేందుకు సిడ్నీకి వచ్చిన ఇరు జట్ల ఆటగాళ్లకు ఆసీస్ ప్రధాని స్కాట్ మారిసన్ తన నివాసంలో విందు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రిషబ్‌పంత్ ఆసీస్ ప్రధానికి తారసపడగా.. అక్కడున్న టీమిండియా మేనేజర్ సునీల్ సుబ్రహ్మణ్యం పరిచయం చేయబోయారు. మారిసన్ వెంటనే అయ్యో ఇతను నాకెందుకు తెలియదు. పంత్.. నీవు స్లెడ్జ్ చేశావ్ కదా! నీ స్లెడ్జింగ్‌ను నేను స్వాగతిస్తున్నాను. మేం ఇలాంటి రసవత్తర పోరునే ఇష్టపడతాం అని చెప్పుకొచ్చారు. దీంతో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇక మూడో టెస్ట్‌లో పైన్-పంత్‌ల మధ్య స్లెడ్జింగ్ తారాస్థాయికి చేరిన విషయం తెలిసిందే. పంత్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పైన్.. జట్టులోకి ధోని వచ్చాడు. ఇక నువ్వు ఇక్కడే మా బిగ్‌బాష్‌లీగ్ ఆడుకో.. హోబర్ట్‌హరికేన్స్ తరపున బా ్యటింగ్ చెయ్. అలా ఆసీస్‌లో సెలవుల్ని ఆస్వాదించు. అన్నట్లు నేను నా భార్య సినిమాకెళ్లి చాలా రోజులైంది. నువ్వు మా ఇంట్లో బేబీ సిట్టర్‌గా ఉంటే మేమిద్దరం సినిమాని ఎంజాయ్ చేస్తాం. అంటూ స్లెడ్జింగ్ చేశాడు. దీనికి రిషబ్ కూడా దీటుగానే బదులిచ్చాడు. పైన్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మయాంక్‌తో ఈ రోజు మనం ఓ ప్రత్యేక అతిథిని చూస్తున్నాం. పెద్దగా బాధ్యతలేని పని. అదే తాత్కాలిక కెప్టెన్. ఎప్పుడైనా ఇలాంటి తాత్కాలిక కెప్టెన్‌ను చూశామా? దాని గురించి విన్నామా? అతన్ని ఔట్ చేసేందుకు శ్రమించాల్సిన పనిలేదు బాయ్స్ (బౌలర్లనుద్దేశించి) మాట్లాడితే చాలు. అతిగా మాట్లాడటమే ఇష్టం. అంతే అని నోటితోనే బదులిచ్చాడు. ఇదంతా వివాదం కాకపోవడంతో ఈ మ్యాచ్ ఆరోగ్యకరంగానే ముగిసింది. ఇక ఈ నాలుగు టెస్ట్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న కోహ్లీసేన.. గురువారం ప్రారంభమయ్యే చివరి టెస్ట్‌ను సైతం నెగ్గి చరిత్ర సృష్టించాలని భావిస్తోంది.

గావస్కర్‌కు అందని సిఏ ఆహ్వానం

- ట్రోఫీ ప్రదానానికి గైర్హాజరు కానున్న దిగ్గజం

క్రీడావిభాగం : భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న టెస్టుసిరీస్ పేరెమో బోర్డర్-గావస్కర్ టీర్నీ చిత్రంగా ట్రోఫీ ప్రదానోత్సవానికి మాత్రం భారత దిగ్గజం సునీల్‌గావస్కర్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా (సిఏ) అధికారిక ఆహ్వానం పంపలేదు. దీంతో సన్నీ అక్కడికి వెళ్లడం లేదు. బోర్డర్‌తో కలిసి ట్రోఫీని అందించడం లేదు. 1996 నుంచి జరుగుతున్న ఈ సిరీస్ విజేతకు ఈ సారి మాత్రం అలెన్ బోర్డర్ ఒక్కడే ట్రోఫీని ప్రదానం చేయనున్నారు. సిఏ సిఈవో జేమ్స్ సదర్లాండ్ గత మే నెలలో గావస్కర్‌కు ముందస్తు సమాచారం ఇచ్చారు. ఆ మరుసటి నెలలోనే సదర్లాండ్ తన 17 ఏళ్ల సుదీర్ఘ పదవీ కాలానికి బైబై చెప్పారు. ముందస్తు సమాచారమైతే ఉంది కానీ అనంతరం సిఏ నుంచి అధికారిక ఆహ్వానమేదీ సన్నీకి అందలేదు. ఒక వేళ సిఏ హడావుడిగా ఇప్పుడు ఆహ్వానం పంపినా గావస్కర్ వెళ్లే అవకాశం లేదు. ఎందుకంటే సన్నీ సోనీ నెట్‌వర్క్‌తో ఒప్పందం చేసుకున్నారు. ముంబైనుంచి వ్యాఖ్యానం చేస్తున్నారు. కనీసం సిరీస్‌కు ముందైనా చెబితే సోనీ సంస్థ ఏదైనా ప్రత్యామ్నాయం చేసుకునేదని ఇప్పుడు మాత్రం ఏ అవకాశం లేదని సన్నీ చెప్పారు. దీంతో భారత దిగ్గజం గైర్హాజరు కానున్నారు. మరోవైపు సిఏ కమ్యూనికేషన్స్ హెడ్ టిమ్ విటకెర్ మాట్లాడుతూ.. జూన్‌లో ఒకసారి, ఆగస్టులో మరోసారి గావస్కర్‌కు ఆహ్వానాలు పంపామని చెప్పారు. అయితే ఈ ఆహ్వానాల స్క్రీన్‌షాట్స్ చూపగలరా అంటే మాత్రం మీడియాకు మా అధికారిక ఆహ్వానాలు వెల్లడించం అని బదులిచ్చారు. సిఏ ఇలా చేయడం ఇదేం మొదటిసారి కాదు. 2015లో చివరి నిమిషంలో ఆహ్వానించింది. అక్కడే ఉండటంతో సన్నీ సరేనన్నారు. 2007-08 లోనూ ఇలాగే చేసింది. 2000లో ఆస్ట్రేలియా శతాబ్ది జట్టును ఎంపిక చేసేందుకు సిఏ గావస్కర్‌ను ఆ ప్యానెల్‌లో సెలెక్టర్‌గా నియమించింది. వేడుకకి మాత్రం పిలవలేదు.



తల్లిగా సానియా లాలన...



క్రీడావిభాగం : ఏస్‌లు, సర్వీస్‌లే కాదు తనకు శిశులాలనా తెలుసంటోంది. హైదరాబాదీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా. తన ముద్దుగారే కుమారుడు ఇజ్‌హాన్‌ను మురిపెంగా చూసుకుంటున్న ఈ ఫోటోను కొత్త సంవత్సరం సందర్భంగా ట్విట్టర్‌లో షేర్ చేసింది. పక్కనే ఎంచక్కా కునుకు తీస్తున్న భర్త షోయబ్ మాలిక్‌లాగే తన కూ నిద్రపోవాలని ఉన్నా.. మాతృత్వపు మధురిమల్లో మునిగి తేలుతున్నానని చెప్పింది.

సిడ్నీ టెస్ట్ : భారత్ జట్టు ఇదే

సిడ్నీ : ఆస్ట్రేలియాతో నేటి నుంచి సిడ్నీలో జరగనున్న నాలుగో టెస్టుకు 13మంది సభ్యులతో భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. ఆశ్చర్యకరంగా ఇషాంత్ శర్మను జట్టు నుంచి తప్పించింది. అతడికి ఫిట్‌నెస్ లేదని ప్రకటించింది. గాయపడ్డా, అనారోగ్యంతో బాధ పడుతున్నాడా అనేది వెల్లడించలేదు. అడిలైడ్‌లో జరిగిన మొదటి టెస్టులో పార్శ్వపు నొప్పి(సైడ్ స్ట్రెయిన్)తో జట్టుకు దూరమైన అశ్విన్‌కు అవకాశం దక్కింది. రెండు, మూడు టెస్టులు ఆడలేకపోయిన అతడికి చివరి టెస్ట్‌లో ఛాన్స్ ఇచ్చారు. అశ్విన్ తుది జట్టులో ఉంటాడా, లేదా అనేది మ్యాచ్ ప్రారంభానికి ముందు నిర్ణయిస్తామని బిసిసిఐ తెలిపింది.

బిసిసి ప్రకటించిన జట్టు : విరాట్ కోహ్లీ (కెప్టెన్), అజింక్య రహానే (వైస్ కెప్టెన్), చతేశ్వర్ పుజారా, కెఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, హనుమ విహారి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, రవీంద్రన్ అశ్విన్, మహ్మద్ షమి, జస్ప్రిత్ బుమ్రా, ఉమేశ్ యాదవ్.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.